VISALAANDHRA Phone No. 5301 ఉదయం ★★ Regd No. H. 203

విశాలాంధ్ర

సంపుటి 20 సంచిక 78 | విజయవాడ 25-6-1970 గురువారం | 6 పేజీలు 12 పై.

7L3252

విశాలాంధ్ర
చందా వివరాలు
దినపత్రిక 12 పైసలు, ఆదివారం సంచిక 15 పైసలు

	ఏజంటుద్వారా		పోస్టుద్వారా
సంవత్సరానికి	రు. 44-00	....	రు. 58-00
6 నెలలకు	22-00	....	29-00
3 నెలలకు	11-25	....	14-50
నెలకు	3-75	....	5-00

ప్రయాణికుని పశ్చాత్తాపం

మద్రాసు, జూన్ 24

"ముందు ప్రయాణం చేయటం ఆ తరువాత ప్రయాణ ఖర్చు చెల్లించటం" అన్న వ్యాపార నిబంధన రైల్వేలకు ఏమంత ఇష్టం ఉండదుగాని ఈ విధానాన్ని ప్రయాణికుడు ఒకరు అనుసరించినట్లు తెలియవచ్చింది

దక్షిణ రైల్వేలో మూడు సంవత్సరాల కిందటతో ఒక ప్రయాణీకుడు ఆ కిందట టిక్కెట్ లేకుండా ప్రయాణం చేశాడు. అది జరిగి ఏన్నర్థం అయింది, ఇప్పుడు పశ్చాత్తాపపడిన ఆ ప్రయాణీకుడినుండి రైల్వేలకు 25 రూపాయల డబ్బు ముట్టింది.

స్థానిక సంస్థల నియోజక వర్గాలనుండి, శాసనమండలికి ఎన్నికలు:

4 తెలంగాణా జిల్లాల్లో కాంగ్రెసుకు, ప్రజాసమితికి చెరి 3 స్థానాలు

వేర్పాటువాది శ్రీ కె. రామచంద్రారెడ్డి ఓటమి; నెల్లూరు, గుంటూరుజిల్లాల్లో పాలకపార్టీ అభ్యర్థులు ముగ్గురు గెలుపు

శాసనమండలికి శ్రీ నాగయ్య ఎన్నిక

(విశాలాంధ్ర విలేకరి)

గుంటూరు, జూన్ 24

గుంటూరుజిల్లా స్థానిక సంస్థల నియోజకవర్గం నుండి నిన్న జరిగిన ఎన్నికలో జిల్లాకమ్యూనిస్టు నాయకులు శ్రీ కనపర్తి నాగయ్య, కాంగ్రెస్ అభ్యర్థి శ్రీ నూతి వెంకటేశ్వర్లు శాసన మండలికి ఎన్నికైనారు.

కాంగ్రెస్ అభ్యర్థి మొదటి లెక్కింపులోనూ, శ్రీ నాగయ్య రెండవలెక్కింపులోనూ గెలుపొందారు.

సిండికేట్ అభ్యర్థి శ్రీ కొండా వెంకట సుబ్బారెడ్డి, మరో ఇండిపెండెంట్ శ్రీ వద్దెంపూడి హనుమంతరావులు డిపాజిట్ కోల్పోయారు.

ఈ నియోజక వర్గం నుండి ఎన్నుకోవలసిన రెండు స్థానాలకు మొత్తం ఐదుగురు పోటీచేశారు. పైనపేర్కొన్న నలుగురు గాక స్వతంత్రపార్టీ అభ్యర్థిగా శ్రీ బి. వి. శివయ్య పోటీ చేశారు.

నియోజక వర్గంలోని మొత్తం ఓట్లు 1442, పోలైనవి. 1308, చెల్లిన ఓట్లు 1258, చెల్లని ఓట్లు 50.

శ్రీ నూతి వెంకటేశ్వర్లుకు 520 శ్రీ కనపర్తి నాగయ్యకు 305, బి వి. శివయ్యకు 271 కొండా సుబ్బారెడ్డికి 146. వి హనుమంతరావుకు 16 ఓట్లు వచ్చాయి.

మతతత్వాన్ని రెచ్చగొడుతున్న మార్క్సిస్టుపార్టీ

తిరువనంతపురం, జూన్ 2

'ముస్లింలీగ్ వ్యతిరేక పోరాటం' పేరుతో ప్రమాదకరమైన మతతత్వాన్ని కేరళలో మార్క్సిస్టు పార్టీ నాయకత్వం రెచ్చగొడుతున్నదని భారత కమ్యూనిస్టు కేంద్ర కార్యదర్శివర్గ సభ్యుడు శ్రీ యన్. కె. కృష్ణన్ విమర్శించారు.

విప్లవం, వర్గ పోరాటం అని గొప్పగా కబుర్లు చెప్పుతున్న మార్క్సిస్టుపార్టీ, ముస్లిం కార్మికులకు వ్యతిరేకంగా హిందూ కార్మికులను, రైతులను రెచ్చగొడుతున్నదని పత్రికా గోష్టిలో మాట్లాడుతూ శ్రీ కృష్ణన్ అన్నారు. కేరళలో యీ విచ్ఛిన్నకర శక్తులను ఎదుర్కొనవలసిందిగా ప్రజలను ఆయన విజ్ఞప్తి చేశారు.

హైదరాబాద్‌లో బోగస్ ఆస్పత్రి

మరికొన్ని వివరాలు

బొంబాయి, జూన్ 24

హైదరాబాద్‌లోని చార్మినార్ వద్ద రాజన్ మెడికల్‌హాల్ షాపుగలిగిన శ్రీ నందలాల్ కిషన్‌లాల్ డియాని అనే కెమిస్టును బొంబాయి సి బి ఐ వారు ఇటీవల అరెస్టు చేశారు

హైదరాబాదులో బోగస్ ఆస్పత్రి పేరుతో ఇద్దరు వ్యక్తులు 3 లక్షల 80 వేలరూపాయల విలువైన మందులను స్వాహాచేసిన విషయం ఆ సందర్భంగా ఒక వ్యక్తి అరెస్టయిన సంగతి పాఠకులకు తెలిసిందే

ఆ సందర్భంగానే ఈ కెమిస్టును అరెస్టు చేశారు.

కస్తూర్బా స్మారక ఆస్పత్రి అనే బోగస్ ఆస్పత్రి కోసం మందులు పెయింట్స్ సర్జికల్ పరికరాలు శ్రీ దేవకుమార్ ఠాకూర్ సింగ్ ఉరఫ్ డాక్టరు కె కుప్పుస్వామి అనే బోగస్ డాక్టర్‌కు అందచేయుటంలో సహకరించినందుకు ఈ కెమిస్టును అరెస్టు చేశారు

ఈ విషయాన్ని సి బి ఐ అధికారులు ఇక్కడ వివరించారు.

సి బి ఐ అధికారులు ఒక లక్ష రూపాయల విలువైన మందులను, పెయింటును, సర్జికల్ పరికరాలను గోడౌన్‌నుండి స్వాధీన పర్చుకున్నారు. ఈ గోడౌను హైదరాబాద్‌కు 10 మైళ్ళ దూరంలోవున్న ఒక దవాఖానా కంపెనీది.

బొంబాయి, కలకత్తా ఢిల్లీ, హైదరాబాద్ మద్రాసులకు పంపేందుకుగాను దవాఖానా శ్రీ డియానీ ఈ మందులను పరికరాలను ఆ గోడౌనుకు పంపారు.

బొంబాయిలోని మరో దవాఖానా కంపెనీ గోడౌను నుండి సి బి ఐ లు 50 వేల

(మిగతా 2వ పేజీలో)

నూతన అక్షరక్రమం రూపకల్పన

కలకత్తా, జూన్ 24

ఏ భాషలోనైనా త్వరగాను, సులభంగాను రాసేందుకువీలుగావుండే అక్షరక్రమాన్ని కనుగొన్నానని రిటైరైన ఆర్మీ అక్కౌంట్సు అధికారి ఒకరు నేడిక్కడ తెలియచేశారు.

ఈ అక్షరక్రమంలో 29 అక్షరాలు మాత్రమే వుంటాయి.

రోమన్‌లో వున్న అక్షరాల్లో పదిహేడింటిని ఒకే శబ్దంతో పలకవచ్చును. మూడు అక్షరాలను రెండు శబ్దాలతో పలకవలసివుంటుంది. కొత్తగా కనుగొన్న అక్షర క్రమంలోని అన్ని అక్షరాలను ఒకే శబ్దంతో పలకవచ్చును.

ఈ కొత్త అక్షరక్రమంలో 7 అచ్చులు, మిగిలిన 22 హల్లులు.

ఈ అక్షరక్రమాన్ని రూపొందించిన శ్రీ వినయకుమార్ హోరే మాట్లాడుతూ కొద్ది రోజులలోనే అక్షరజ్ఞానం సంపాదించే వీలుగా ఈ అక్షరాలను రూపొందించటం జరిగిందని, పాత పద్ధతుల ప్రకారం సంవత్సరాలకొద్దీ అక్షరజ్ఞానం కొరకు కష్టపడవలసిన అవసరం లేదని అన్నారు.

ఈ కొత్త అక్షర క్రమంలోని అక్షరాలను కేంద్ర ప్రభుత్వానికి యునెస్కోకు పంపినారు

శ్రీ హోరే రూపొందించిన నూతన అక్షరక్రమం చాలా ఆకర్షకరంగా వున్నదని యునెస్కోలోని స్కూలు విద్యా విభాగ డైరెక్టర్ జె ని క్లెర్నస్ అన్నారు. ఈ విషయంలో అవసరమయిన పరిశీలన జరపకుండా శ్రీ హోరే అక్షరక్రమం అర్హతలగురించి సాంకేతిక అభిప్రాయాన్ని యునెస్కోవే వెలిబుచ్చలేదని తనలేఖలో క్లెర్నస్ పేర్కొన్నారు.

(విశాలాంధ్ర విలేకరి)

హైదరాబాద్, జూన్ 24

హైదరాబాద్, మెదక్, ఖమ్మం, మహబూబ్‌నగర్ జిల్లాల స్థానిక సంస్థల నియోజకవర్గాలనుండి శాసనమండలి ఎన్నుకోవలసిన ఆరు స్థానాలలో మూడుస్థానాలను కాంగ్రెస్, మిగతా మూడు స్థానాలను తెలంగాణా ప్రజాసమితి గెలుచుకున్నది. ఇంతవరకు ప్రకటించిన 10 ఫలితాలలో ఆరు కాంగ్రెస్‌కు, కమ్యూనిస్టుపార్టీకి ఒక స్థానం లభించాయి.

స్థానిక సంస్థలనుండి మొత్తం 12 మంది శాసనమండలికి ఎన్నిక కావలసి వుంది. నేడు ఫలితాలు ప్రకటించిన నాలుగు జిల్లాలు గాక, కృష్ణాజిల్లా ఫలితం రేపు ప్రకటించబడుతుంది. నెల్లూరునుండి ఇరువురు కాంగ్రెసు సభ్యులు ఇదివరకే ఏకగ్రీవంగా ఎన్నికైనారు. వారు శ్రీ టి. రామచంద్రారెడ్డి, శ్రీ రామగోపాలరెడ్డి.

నెల్లూరుతోసహా ఇంతవరకు కాంగ్రెస్‌కు ఆరు, ప్రజాసమితికి 3 కమ్యూనిస్టుపార్టీకి 1 స్థానం లభించాయి. కృష్ణానుండి ఇంకొకరు ఎన్నిక కావలసి వుంది

కాంగ్రెస్ నెల్లూరునుండి రెండు, హైదరాబాద్‌లో ఒకటి, మహబూబ్‌నగర్, ఖమ్మం, గుంటూరులో ఒక్కొక్కటివొస్తున్న స్థానాలను గెలుచుకున్నది

ప్రజాసమితి హైదరాబాద్, మహబూబ్‌నగర్, మెదక్ జిల్లాలో ఒక్కొక్క స్థానాన్ని గెలుచుకొన్నది

కమ్యూనిస్టుపార్టీ గుంటూరులో ఒక్క స్థానంలో గెలుపొందింది.

స్వతంత్రపార్టీ, సిండికేట్ సభ్యులు ఒక్కచోటనూ ఎక్కడా గెలవలేదు

ప్రస్తుత శాసనమండలిలోని తెలంగాణా యునైటెడ్‌ఫ్రంట్ నాయకుడు, ప్రత్యేక తెలంగాణావాది అయిన శ్రీ కె రామచంద్రారెడ్డి (మహబూబ్‌నగర్) ఓడిపోవటము ఒక విశేషం

హైదరాబాద్

హైదరాబాద్ స్థానిక సంస్థల నియోజక వర్గంనుండి రాష్ట్ర శాసనమండలికి జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి శ్రీ కె ప్రభాకర రెడ్డి, తెలంగాణా ప్రజాసమితి అభ్యర్థి శ్రీ యస్. వెంకట్రామిరెడ్డి ఎన్నికయ్యారు

శ్రీ ప్రభాకరరెడ్డి మొదట లెక్కింపులో ఎన్నిక కాగా ప్రస్తుతం శాసనమండలి సభ్యులైన శ్రీ వెంకట్రామిరెడ్డి రెండవ లెక్కింపులో గెలుపొందారు

ఎన్నికలు నిన్న జరిగాయి.

శాసనమండలి ఉపాధ్యక్షులు శ్రీ ఎర్రం సత్యనారాయణ శ్రీ వెంకట్రామిరెడ్డిల పదవీ కాలం ముగిసినందువలన ఈ ఎన్నికలు జరిగాయి

మొదటి లెక్కింపులో ఎన్నిక అవటానికి కనీసం 134 ఓట్లు కావాలి.

ఓట్ల వివరాలు

మొత్తం ఓట్లు	600
పోలయిన ఓట్లు	580
చెల్లని ఓట్లు	31
ప్రభాకరరెడ్డి (కాంగ్రెసు)	291
వెంకట్రామిరెడ్డి (ప్రజా సమితి)	154
మోహనరెడ్డి (ప్రజాసమితి)	96
కిషన్‌రావు (ఇండిపెండెంట్)	[illegible]

బ్రహ్మానందరెడ్డి వ్యాఖ్య

"ఇది చాలా మంచిది" అని ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి ఎన్నిక ఫలితాలపై వ్యాఖ్యానిస్తూ అన్నారు.

మహబూబ్‌నగర్

మహబూబ్‌నగర్ జిల్లానుండి శ్రీ రామదేవ్‌రెడ్డి (కాంగ్రెస్) పి నరసిరెడ్డి (ప్రజా సమితి) ఎన్నికైనారు ఇక్కడ రెండు స్థానాలకు ప్రజాసమితి పోటీ చేసి ఒకస్థానంలో ఓడిపోయింది. కాంగ్రెసు ఒక స్థానానికే పోటీచేసి ఆస్థానాన్ని గెలుచుకున్నది

మెదక్

మెదక్‌లో స్థానికసంస్థల నియోజక వర్గం నుండి తెలంగాణా ప్రజాసమితి అభ్యర్థి శ్రీ ఎస్. లక్ష్మారెడ్డి తనసమీప కాంగ్రెసు ప్రత్యర్థిపై 125 ఓట్ల మెజారిటీతో గెలిచారు.

ఖమ్మం

ఖమ్మం జిల్లా స్థానిక సంస్థల నియోజక వర్గం నుండి కాంగ్రెస్ అభ్యర్థి శ్రీ టి. వెంకటప్పయ్య ముగ్గురు ప్రత్యర్థులను ఓడించి గెలుపొందారు. ఈయన మాజీ మంత్రి శ్రీ జలగం వెంగళరావు వర్గానికి చెందిన వ్యక్తి. ప్రత్యర్థులలో సీటీ నాయకుల మాజీ మంత్రి శ్రీ సిద్ధారెడ్డి వర్గం అభ్యర్థి ఒకరు, సిండికేట్ అభ్యర్థి కూడా వున్నారు. ఇక్కడ ప్రజాసమితి పోటీ చేయలేదు.

ఈ నియోజకవర్గంలో నిన్న పోలింగ్ జరిగింది.

ఈ జిల్లాలో మంత్రు లిరువురి మధ్య విభేదాలవలన కాంగ్రెస్ తన అభ్యర్థిని అధికారికంగా పోటీ చేయించలేదు.

వెంకటప్పయ్యకు 223 ఓట్లురాగా శ్రీ సిద్ధారెడ్డి వర్గం అభ్యర్థి శ్రీ జి లక్ష్మీనారాయణకు 171 ఓట్లు లభించాయి

భద్రాచలానికి చెందిన సిండికేటు అభ్యర్థి శ్రీ ఎం.ఆర్ కె చౌదరికి 9 ఓట్లు, మరో అభ్యర్థి శ్రీ కె అప్పారావుకు ఒక ఓటు మాత్రం దక్కాయి

65 మంది మార్క్సిస్టు ఓటర్లు పోలింగ్‌లో పాల్గొనలేదు

శ్రీ చావన్ ఢిల్లీ ఆగమనం

న్యూఢిల్లీ, జూన్ 24

మధ్యప్రదేశ్‌లో రెండురోజులు పర్యటించిన అనంతరం కేంద్ర హోంమంత్రి శ్రీ వై బి చావన్ నేడిక్కడికి వచ్చారు.

మత పరిస్థితులను గురించి పరిశీలించే నిమిత్తం ఆయన అక్కడికి వెళ్ళారు.

తన భోపాల్ పర్యటన అనేక విధాలా ప్రయోజనకరంగా వున్నదని శ్రీ చావన్ తెలియజేశారు. మత పరిస్థితిని గురించి రాష్ట్ర ప్రభుత్వం సక్రమమైన అంచనా వేసిందని ఆయన అన్నారు.

మతతత్వానికి వ్యతిరేకంగా సమైక్యంగా పోరాడాలని అన్నారు మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ యస్. సి శుక్లా ఈ సమస్యను తీవ్రంగా పరిగణిస్తున్నందుకు ఆయన సంతోషాన్ని వ్యక్తపరిచారు

శ్రీ చావన్ వెంట హోం శాఖ కార్యదర్శి శ్రీ యల్. పి మిశ్రా, ఇతర అధికారులు వున్నారు.

జూన్ 26, 27 తేదీలలో పాట్నా, జూలై 1, 2 తేదీలలో బొంబాయి జూలై 8, 9 తేదీలలో లక్నో జూలై 13, 14 తేదీలలో ఆంధ్రప్రదేశ్‌లో శ్రీ చావన్ పర్యటిస్తారు.

అస్సాంలో 5 వేల నిర్వాసితులు

బ్రహ్మపుత్ర వరదల ఫలితం

షిల్లాంగ్, జూన్ 24

నిన్న బ్రహ్మపుత్రానది రెండు ప్రాంతాల్లో కట్టలు తెంచుకుని ప్రవహించి. పలుచోట్ల విస్తృత ప్రాంతాలను ఆవరించి, పరిసరాలను ముంచి వేసింది

అస్సాం, నౌగాంగ్‌జిల్లా, దిబ్రూగఢ్ ప్రాంతమంతా జలమయమైపోయినందువల్ల 5 వేలమంది ప్రజలు నిర్వాసితులయ్యారు.

దిబ్రూగఢ్‌లోకొన్నిప్రాంతాల్లో కమ్యూనికేషన్లు పూర్తిగా దెబ్బతిన్నాయి ప్రవహిస్తున్న వరదనీరు, రోడ్లపై కొన్ని చోట్ల రెండు, మూడు అడుగుల వరకూ వచ్చింది

జిల్లా అధికార్లు స్థానిక నాయకులు ఆ ప్రాంతాలు దర్శించారు. ప్రజలకు సహాయ చర్యలు ఏర్పాటు చేశారు

నెఫోర్ నుండి ధూబ్రి వరకూ వున్న మొత్తం 500 మైళ్ళ బ్రహ్మపుత్ర లోయలో, బ్రహ్మపుత్ర, దాని ఉపనదులు ప్రమాదకరంగా పొంగుతూనే వున్నాయి. విస్తృత భూములు జలమయమై పంటలను ముంచి వేస్తున్నాయి. ఫలితంగా అపార నష్టం వస్తుంది.

గత మూడు రోజులుగా అనేక ప్రాంతాల్లో కమ్యూనికేషన్లకు అంతరాయం కలిగింది

ఎగువ అస్సాం దిబ్రూగఢ్, నేమాతి వద్ద బ్రహ్మపుత్రానది ప్రమాద స్థాయికి పైనే ప్రవహిస్తుంది

టర్కీ రాయబారిగా డూబ్‌చెక్ తొలగింపు

వియన్నా, జూన్ 24

టర్కీలోని చెకొస్లొవేకియా రాయబారి అలెగ్జాండర్ డూబ్‌చెక్‌ను రాయబారి పదవి నుండి అన్ని బాధ్యతల నుండి తొలగించారని ప్రేగ్ రేడియో ప్రకటించింది

1969 ఏప్రిల్ చెకొస్లొవేకియా కమ్యూనిస్టుపార్టీ ప్రధాన కార్యదర్శి పదవి నుండి తొలగింపబడిన డూబ్‌చెక్ పార్లమెంటు అధ్యక్షుడుగా నియమితులైనారు. ఆ పదవిని కోల్పోయిన తరువాత టర్కీలో రాయబారిగా నియమించబడ్డారు.

డూబ్‌చెక్ గత మాసంలో అంకారా నుండి స్వదేశం వెళ్ళారు.

మతోన్మాద శక్తుల ప్రమాదం: కమ్యూనిస్టు నాయకులు శ్రీ ఇషాక్ హెచ్చరిక

హైదరాబాద్, జూన్ 24

దేశంలో మతోన్మాద ఫాసిస్టు శక్తుల ఆధిపత్యం ముస్లింలకే గాక, లౌకిక ప్రజాతంత్ర భావాలుగల హిందువులకు ప్రమాదాన్ని తెచ్చి పెడుతున్నదని కమ్యూనిస్టు పార్లమెంటు సభ్యులు శ్రీ ఇషాక్ సాంభాలీ నేడిక్కడ చెప్పారు.

కాంగ్రెస్ చీలిక ఫలితంగా, తాము అధికారాన్ని చేజిక్కించుకొనే అవకాశం లభించిందని ఈ ఫాసిస్టు శక్తులు భావించాయి ప్రస్తుత పరిస్థితి వినియోగించుకోవడంలో విఫలమైతే భవిష్యత్‌లో ఎన్నటికీ అధికారంలోకి రాలేమని ఈ శక్తులు భావిస్తున్నాయి అని శ్రీ సాంభాలీ విలేకరులతో మాట్లాడుతూ చెప్పారు.

అంతర్జాతీయ పరిస్థితి శాంతికాముక, ప్రగతిశీల శక్తులకు అనుకూలంగా వున్నప్పటికీ ఈ అభివృద్ధి నిరోధక శక్తులు అంతర్గతంగా బలపడితే ఈ శక్తులు మన ప్రజాతంత్ర వ్యవస్థకే తీవ్రమైన నష్టం కలుగజేస్తాయి ద్వేషాన్ని వ్యాపింపజేయటం హింసాత్మక చర్యలకు పురికొల్పటం వీటి అనుసరించు విధానంలో [illegible] గిరి హత్యాకాండ, బొంబాయిలో క్యాంప్ కృష్ణదేశాయ్ హత్య ఈ శక్తుల కుట్రలో భాగమేనని ఆయన స్పష్టీకరించారు.

జమాతే ఇస్లామి, జనసంఘ్‌ల మధ్య సామ్యతకలగల అంశాలనేకం వున్నవి ఇవి రెండు సెక్యులరిజాన్ని ప్రతిఘటిస్తాయి. లౌకిక తత్వాన్ని వ్యతిరేకిస్తాయి వియత్నాంలో మారణహోమం జరుపుతున్న అమెరికన్ సామ్రాజ్యవాదులకు వ్యతిరేకంగా నోరు మెదపవు ఈ రెండుసంస్థలు ఇజ్రాయిల్‌ను కొనియాడి అరబ్బు అభ్యుదయ నాజర్‌ను ఖండిస్తాయి అని ఆయన ఎత్తిచూపారు.

మతకలహాలను అణచివేసేందుకు [illegible] హక్కులు విడివడాన్ని శ్రీ సాంభాలీ వ్యతిరేకించారు.

అటువంటిచర్యలు వైషమ్యాన్ని మరింత తీవ్రం చేయటంతోపాటు అనవసరంగా అమాయకులను శిక్షించటానికి దారి తీస్తుందని చెప్పారు.

స్వతంత్ర కాశ్మీరు కావాలన్న షేక్ అబ్దుల్లా వినాదం దేశంలోని లౌకికశక్తులను బలహీనపరుస్తుందన్నారు

మౌలానా ఇషాక్ సాంభాలీ జమాయత్-ఉల్-ఉలేమాలో ప్రముఖ నాయకుడు భారతదేశంలో ముస్లింలు తమంతటతాముగా ఒక రాజకీయసంస్థగా ఏర్పడరని, ప్రజాతంత్ర,ప్రగతిశీల లౌకిక పార్టీలలో చేరతారని అన్నారు.

పార్లమెంటు అంతరాళ సంఘ సభ్యులుగా శ్రీ సత్యనారాయణసింగ్ (మార్క్సిస్టు ఎంపి)తో పాటు శ్రీ సాంభాలీ నిన్న ఇక్కడికి వచ్చారు.

కాంగ్రెసు, కమ్యూనిస్టు మార్క్సిస్టు సంయుక్త సోషలిస్టు, ప్రజాతంత్ర, ప్రగతిశీల పార్టీలు, ముస్లింలు చేరదగిన వారన్నారు.

వీటిలో కల్లా ముస్లింలు చేరదగినది కమ్యూనిస్టుపార్టీ ఉత్తమమైన రాజకీయపార్టీ అని ముస్లింలు ఎదుర్కొంటున్న సమస్యలను నెరిగి అందరికీ సంతృప్తి కలిగించే రీతిగా ఆ సమస్యలను పరిష్కరించ గలిగింది ఒక్క కమ్యూనిస్టు పార్టీయేనన్నారు కాబట్టి కమ్యూనిస్టుపార్టీలో చేర వలసిందిగా ముస్లింలకు ఇందులకు తాను విజ్ఞప్తి చేస్తున్నానన్నారు

ఆర్. యస్. యస్. జనసంఘ్ శివసేన జమాతే-ఇస్లామీలను నిషేధించటానికి తాను అనుకూలమని చెప్పారు హిందూ మహాసభ ముస్లింలీగ్, మజ్లిస్ ముషావరాత్ లనికి అప్రజాస్వామికమైనదని అన్నారు.

ముస్లిం వ్యక్తిగత చట్టంలో మార్పుతేవ చేయవలసిన పనేమి హిందూ ముస్లిం, క్రిస్టియన్ మతేయత మతమైనప్పటికీ వాటి మతసంబంధమైన వ్యవహారాలలో ప్రజాతంత్ర ప్రభుత్వ మేమీ జోక్యం చేసుకోరాదన్నారు.

ముస్లింల మెజారిటీ మతభావాలను గౌరవించి గోవధకు వ్యతిరేకంగా బహిరంగా ముందుకు రావాలని శ్రీ సాంభాలీ చెప్పారు. అయితే గోవధ పేరుతో జరుగుతున్న ఆందోళనతో తాము ఏకీభవించ జాలనన్నారు.

ఘజియాబాద్‌లో ప్రాంతీయ కేంద్రం

న్యూఢిల్లీ, జూన్ 24

ఉత్తర ప్రాంతంలో పనిచేయుడానికిగాను ఘజియాబాద్‌లో ప్రాంతీయ టెలీ కమ్యూనికేషన్ ట్రైనింగ్ కేంద్రాన్ని నెలకొల్పాలని తంతి-తపాలాశాఖ తలపెట్టింది

ఇందుకొరకు భూమి సేకరించే విషయం యింకా నిర్ణయించబడలేదు

హైద్రాబాద్‌వద్ద మిస్సైల్ ఉత్పత్తి కర్మాగారం

ప్రభుత్వరంగంలో నెలకొల్పే సూచన

న్యూఢిల్లీ, జూన్ 24

మిస్సైలీలను తయారు చేసే కర్మాగారాన్ని హైద్రాబాద్‌లో ఏర్పాటు చేయవచ్చునని తెలుస్తున్నది.

మిస్సైలీల కర్మాగారాన్ని ప్రభుత్వ రంగంలో ఏర్పాటు చేయటం జరుగుతుందని రక్షణ పరికరాల ఉత్పత్తిశాఖ స్టేట్‌మంత్రి శ్రీ యల్. యన్. మిశ్రా నేడిక్కడ తెలియచేశారు. ఈ కర్మాగారం బహుశా హైద్రాబాద్‌లో ఏర్పాటు చేయబడుతుందని భావిస్తున్నారు.

రక్షణ పరికరాల ఫ్యాక్టరీలకు ఉన్నత స్థాయి సంస్థ

రక్షణ పరికరాల ఉత్పత్తి శాఖ రూపొందించిన పథకానికి కేంద్రప్రభుత్వం ఆమోదం లభిస్తే. దేశంలో వున్న 29 రక్షణ పరికరాల ఫ్యాక్టరీల ప్రతిపాదనపై విస్తృతాధికారాలతో ఉన్నత స్థాయి సంస్థను ఏర్పాటు చేస్తారు.

రక్షణ ఉత్పత్తిశాఖ పథకం కేంద్ర మంత్రివర్గం ముందున్నది ఈ నెల ఆఖరులో గాని, వచ్చే నెల ప్రారంభంలో గాని ఆమోదం పొందగలదని శ్రీ యల్. ఎన్. మిశ్రా తెలియచేశారు.

పథకం ప్రకారం రక్షణ పరికరాల ఉత్పత్తి బోర్డును ఏర్పాటు చేస్తారు. ఈ బోర్డులో మూడు సైనిక దళాల ప్రతినిధులు, ఆర్థిక మంత్రిత్వ శాఖ ప్రతినిధి. సాంకేతిక అభివృద్ధిశాఖ డైరెక్టరేట్ జనరల్ వుంటారు.

అవసరమయిన పరిపాలన. ఆర్థిక సంబంధమైన అధికారాలు కలిగివుండే విస్తృత బాధ్యతలు చేసే సంస్థగా బోర్డు వుండబోతుందని శ్రీ మిశ్రా తెలియచేశారు. కొన్ని విభాగాలు చేసేందుకు ప్రస్తుతం వివిధశాఖలకు వున్న అధికారాలను ఈ బోర్డుకు వప్పగిస్తారు.

ఎటువంటి జాప్యం లేకుండా బోర్డును ఏర్పాటు చేయాలని నిర్ణయించడం జరిగిందని మిశ్రా తెలియచేశారు.

బోర్డుకు తప్పనిసరైన అధికారాలు వుండిన ఎడల రోజులకు ఒకసారి సమావేశమయ్యే బోర్డు ఏడాదికాలంలోనే దాదాపు 90 కోట్ల

(మిగతా 2 వ పేజీలో)

శాసన సభ అధ్యక్షుల మహాసభ

హైదరాబాద్, జూన్ 24

దేశంలోని రాష్ట్ర శాసన సభల అధ్యక్షుల మహాసభ జూలై 15 వ తేదీన శ్రీనగర్‌లో జరుగబోతున్నది

మహాసభకు లోక్‌సభ స్పీకరు శ్రీ జి ఎస్. ధిల్లాన్ అధ్యక్షత వహిస్తారు. ఆంధ్ర ప్రదేశ్ శాసనసభ స్పీకరు శ్రీ బి వి సుబ్బారెడ్డి, శాసనమండలి చైర్మన్ శ్రీ పి రంగారెడ్డి మహాసభకు హాజరవుతారు.

మద్యపానీయాల కర్మాగారం

హైదరాబాద్, జూన్ 23

హైదరాబాద్‌లో మద్య పానీయాలను ఉత్పత్తి చేసే ఫ్యాక్టరీని త్వరలో నెలకొల్పనున్నారు.

ఆంధ్రప్రదేశ్ పారిశ్రామికాభివృద్ధి కార్పొరేషన్ ప్రతినిధి ఈ విషయాన్ని విలేకరులకు నేడు తెలియచేశారు

ఈ ఫ్యాక్టరీని ఏర్పాటుచేయటానికి ఢిల్లీ సంస్థ ఒకటి అఖిల ఆర్థిక సహాయాన్ని మంజూరు చేయటం జరిగిందని అన్నారు.

ఆంధ్ర-తెలంగాణాలకు విడివిడిగా బడ్జెట్ వివరాలు

హైదరాబాద్, జూన్ 24

ఆంధ్ర - తెలంగాణా ప్రాంతాలకు విడివిడిగా బడ్జెట్ వివరాలను పొందుపరుస్తారు. ఆంధ్రప్రదేశ్ ఏర్పడిన అనంతరం ఈవిధంగా జరగటం ఇదే ప్రథమం. రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి శ్రీ విజయభాస్కరరెడ్డి శాసనసభ వర్షాకాల సమావేశంలో 1970 71 ఆయవ్యయ పత్రాన్ని ప్రవేశపెట్టినప్పుడు ఈ రెండు ప్రాంతాల బడ్జెట్ వివరాలను విడి విడిగా చూపించటం జరుగుతుంది

1970 మార్చి 7 న రాష్ట్రపతి జారీచేసిన 1970 ఆంధ్రప్రదేశ్ ప్రాంతీయ కమిటీ (సవరణ) ఉత్తరువు మేరకు పై విధంగా చేయటం జరుగుతున్నది

తెలంగాణా ప్రాంతం, తక్కిన రాష్ట్రానికి సంబంధించిన ఆదాయ వ్యయాలను విడి విడిగా చూపించాలని ఈ ఉత్తరువులో వుంది.

రాష్ట్రంలో 1 లక్షమంది విద్యాధిక నిరుద్యోగులు

మొత్తం 14 లక్షలమందికి నిరుద్యోగం

హైదరాబాద్ జూన్ 24

ఉన్నత విద్య నభ్యసించిన నిరుద్యోగులు [illegible]401 మంది రాష్ట్రంలోని ఎంప్లాయిమెంట్ ఎక్స్ఛేంజ్ కార్యాలయాలలో పేర్లను నమోదుచేయించుకుని ఉద్యోగాలకై నిరీక్షిస్తున్నారు

ఈఏడుమరో లక్షమంది వరకు విద్యాధిక నిరుద్యోగులు తమపేర్లను నమోదు చేయించుకున్నారు.

వీరిలో 2444 మంది ఇంజనీర్లు 1100 మంది ఎం ఏలు 900 మంది ఎం ఎస్ సీలు 700 మంది అగ్రికల్చరల్ బి ఎస్. సీలు 320 మంది డాక్టర్లు వున్నారు.

93 వేల మంది ఈ సంవత్సరారంభంలో ఎంప్లాయిమెంటు ఎక్స్ఛేంజ్ కార్యాలయాలలో పేర్లు నమోదుచేయించుకున్నారు వారంతా మెట్రిక్ నుండి గ్రాడ్యుయేట్ విద్యవరకు చదువుకున్నవారు ఉన్నారు. ఈ నెలాఖరుకు వారి సంఖ్య 1 లక్షకు పెరుగుతుందని భావిస్తున్నారు

వారంతా గత సంవత్సరంలో విద్యాసంస్థలలో విద్యపూర్తి చేసుకుని బయటపడిన వారు.

మొత్తం రాష్ట్రంలో 14 లక్షల మంది నిరుద్యోగులు ఉంటారని అంచనా వేశారు వారిలో విద్యాధికులు, తమ పేర్లను నమోదు చేసుకొనని వారు. ఎలాంటి ప్రత్యేక నైపుణ్యంలేనివారు అందరూ వున్నారు.

ఈ వారాంతంలో ప్రధాని అధ్యక్షత జరిగే రాష్ట్రాల ప్రధాన కార్యదర్శుల సమావేశంలో విద్యాధిక నిరుద్యోగుల సమస్య చర్చింప బడుతుంది

నాల్గవ ప్రణాళిక కేటాయింపులు దాదాపు మూడవ ప్రణాళిక కేటాయింపుల లాగే వున్నందున ఈ ప్రణాళికా కాలంలో కొత్తగా ఎటువంటి [illegible] లేనందున ఈ నిరుద్యోగులు ఉద్యోగావకాశాలు లభించే అవకాశమేమీ కల్పించటం లేదు

ద్యాంగుల దాళి [illegible] అనంతరం ప్రణాళిక [illegible] ప్రాంతాలలో [illegible] మొత్తం 40 [illegible] ఉద్యోగ శిక్షణాశాఖ డైరెక్టరు శ్రీ బి డి. సురేష్ నేడు యు ఎన్ ఐ కి చెప్పారు

ఈ సంవత్సరం కార్పొరేషన్ "అరిగ్గ్" [illegible] నిరుద్యోగ యువకులను ఆదుకునేందుకు పరిశ్రమల అభివృద్ధి కార్పొరేషన్ ముందుకు వచ్చిందని ఆయన అన్నారు.

ఈ పథకం క్రింద ఈ నెలలో 2 వేల మంది [illegible] యువకులకు అవకాశం ఏర్పాటుకుందన్నారు

అయితే ఇప్పుడు నిరుద్యోగులుగా వున్న మిగిలినవారి సంగతేమిటో అంతు పట్టటం లేదు.

మధోక్ అరెస్టు

న్యూఢిల్లీ, జూన్ 24

జనసంఘ్ నాయకుడు శ్రీ బలరాజ్ మధోక్‌ను నేడిక్కడ అరెస్టుచేశారు. గత సెప్టెంబరులో [illegible]

పరీక్షా విధానంలో కొత్త పథకం

సెకండరీ విద్యా బోర్డుల సిఫారసు

న్యూఢిల్లీ, జూన్ 23

దేశంలోని వివిధ రాష్ట్రాల సెకండరీ ఎడ్యుకేషన్ బోర్డుల అధ్యక్షులు, కార్యదర్శులు నేడిచ్చట సమావేశమై, విద్యార్థుల పరీక్షా పత్రాల విలువ కట్టడానికి ఒక కొత్త పథకాన్ని సిఫారసు చేశారు.

ఈ కొత్త పథకం విద్యాస్థాయిని పెంపొందించడానికి ఉద్దేశించబడింది

ఈ పథకం మేరకు ప్రతి బోధనాంశంలోనూ విద్యార్థులు 40 శాతం మార్కులు తెచ్చుకోవలసి వుంది.

ప్రస్తుతం విద్యార్థులు కృతార్థులు కావడానికి 35 శాతం మార్కులు మాత్రమే సంపాయించుకోవలసి ఉంది.

అయితే ఇపుడు సిఫారసు చేసిన కొత్త పథకం ప్రకారం, అన్ని అంశాలలో 40 శాతం మార్కులు తెచ్చుకుని, ఒక్క అంశంలో మాత్రం 35 శాతం మార్కులు తెచ్చుకున్న విద్యార్థులు పరీక్షల్లో కృతార్థులు కావడానికి అవకాశం వుంది.

ఏ అంశంలోనైనా 'డిస్టింక్షన్' పొందటానికి 75 మార్కులు, ప్రథమశ్రేణి పొందడానికి 60 మార్కులు, ద్వితీయశ్రేణి పొందడానికి 50 మార్కులు అవసరమవుతాయి.

అగ్రిగేట్ మార్కులు సంపాయించుకోకుండా, ఒకటి, రెండు అంశాలలో తప్పిన విద్యార్థులు సప్లిమెంటరీ పరీక్షలకు హాజరై ప్యాసు కావచ్చు.

ప్యాసుఅయిన విద్యార్థులు ఫస్ట్ క్లాస్, సెకండ్ క్లాస్, లేక డిస్టింక్షన్ తెచ్చుకునేందుకు మళ్ళీ పరీక్షలకు హాజరు కావచ్చు

22 సెకండరీ విద్యాబోర్డుల అధ్యక్షులు, కార్యదర్శులు హాజరైన ఈ సమావేశానికి కేంద్ర సెకండరీ విద్యాబోర్డు అధ్యక్షులు శ్రీ వి. డి. శుక్లా అధ్యక్షత వహించారు.

ఈ కొత్త పథకాన్ని కూలంకషంగా చర్చించి, అవసరమైతే సూచనలివ్వవలసిందిగా రాష్ట్ర విద్యాబోర్డులను సమావేశం కోరింది. ఈ పథకం విషయమై విశ్వవిద్యాలయాల అధికారులతోకూడా సంప్రదింపులు జరుపుతారు

విద్యా బోర్డులు యిచ్చే సూచనపై వచ్చే సమావేశంలో మళ్ళీ చర్చలు జరిపి ఆ పథకానికి తుదిరూపం యిచ్చి అమలుజరుపుతారు.

విద్యా పరిశోధన, శిక్షణకు సంబంధించిన జాతీయ విద్యా సమితి తన కేంద్ర పరీక్షాశాఖను పునరుద్ధరించవలసిందిగా సమావేశం కోరింది. గతంలో కేంద్ర పరీక్షాశాఖ ప్రయోజనకరమైన కార్యక్రమాలు నిర్వర్తించిందని సమావేశం తెలియజేసింది.

యాహ్యాఖాన్ నేపాల్ పర్యటన

ఖాట్మండు, జూన్ 24

పాకిస్తాన్ అధ్యక్షులు యాహ్యాఖాన్ సెప్టెంబరులో నేపాల్‌లో అధికార పర్యటన చేస్తారు.

రాజమహేంద్ర ఆహ్వానంపై ఆయన ఆ పర్యటన జరుపుతారని స్థానిక దినపత్రిక "న్యూహెరాల్డ్" తెలిపింది.

కొంతకాలం కితం రాజమహేంద్ర పాకిస్తాన్‌లో పర్యటించినపుడు యాహ్యాఖాన్‌ను ఆహ్వానించారని తెలుస్తున్నది

సమితి జీపు దుర్వినియోగం

శాసనమండలి ఎన్నికల్లో

నందిగామ, జూన్ 23

నేడు స్థానిక సంస్థల నియోజకవర్గం నుండి రాష్ట్ర శాసనమండలికి జరిగిన ఎన్నికల్లో నందిగామ పంచాయతీ సమితి జీపు ఎ. పి. వి. 6368 ను పంచాయతీ సర్పంచ్‌లను చేరవేసేందుకు ఉపయోగించబడింది.

ఈ జీపులో సమితి వెటర్నరీ డాక్టరు, సమితి వైస్ ప్రెసిడెంటు మాగల్లు దాములూరు, కొండూరు, జొన్నలగడ్డ తదితర గ్రామాలకు వెళ్ళి, మంత్రి శ్రీ కాకాని వెంకటరత్నం ముఠా వ్యక్తిని గెలిపించాలని సర్పంచ్‌లపై తమ పలుకుబడిని ప్రయోగించారు.

ఈ విషయం బి. డి. ఒ. దృష్టికి తీసుకరాగా ఆ జీపును తహసీల్దారుకు 22 వ తేదీ ఉదయమే అప్పగించానని అన్నారు. తహసీల్దారు ఆ జీపుసంగతి నాకు తెలియదని అన్నారు. (వి. వి.)

మందుల ధర జాబితా ఆఖరు గడువు

న్యూఢిల్లీ, జూన్ 23

మందుల ధరల జాబితాను అందజేయడానికి, సవరించబడిన ధరలతో అమ్మకం సాగించడానికి ఆగస్టు 15 ఆఖరు గడువు దినంగా ప్రభుత్వం ప్రకటించ వచ్చునని తెలుస్తున్నది.

జూలై 1న రైతు ఉద్యమం

కేరళ కమ్యూనిస్టుపార్టీ నిర్ణయం

తిరువనంతపురం, జూన్ 23

భారత కమ్యూనిస్టుపార్టీ ఆధ్వర్యాన జూలై 1 వ తేదీన నిర్వహించే అఖిల భారత రైతు ఉద్యమం దినాన్ని కేరళలో కూడా పాటిస్తారు.

అఖిల భారత రైతు ఉద్యమం దినం పాటింపు విషయమై కార్యక్రమాన్ని రూపొందించేందుకు, కేరళ కర్షక సంఘం, సంయుక్త కార్యాచరణ సమితి, కమ్యూనిస్టు పార్టీ, కర్షకతొళిలాళి ఫెడరేషన్ ల సమావేశమయ్యాయి.

శ్రీ గోపాలకృష్ణమీనన్ కన్వీనర్‌గా, శ్రీ గోవిందన్‌నాయర్ (కమ్యూనిస్టు సమితి కార్యదర్శి) శ్రీ కుమారన్, శ్రీ వి. వి. రాఘవన్, దాసు, ఏ. కె. రాఘవన్ హాజీఅబ్దుల్లా సభ్యులుగా కార్యాచరణకమిటీ ఏర్పాటయింది

విజయవాడకు గృహనిర్మాణ పథకం

(విశాలాంధ్ర విలేకరి)

విజయవాడ, జూన్ 23

గృహనిర్మాణపథకాలవిషయంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తీవ్రంగా ఆలోచించుతున్నాయని, ఈ పథకాలు కేవలం హైదరాబాదు లాంటి నగరాలకే పరిమితం గాకుండా విజయవాడ లాంటి పట్టణాలకుకూడా వర్తింపజేయటం జరుగుతుందని నేటి సాయంత్రం డా. రాజేంద్రప్రసాద్ కాలనీకి శంకుస్థాపన చేస్తూ వ్యవసాయశాఖ మంత్రి శ్రీ కాకాని వెంకటరత్నం వెల్లడించారు

విజయవాడ - ఏలూరురోడ్డు ప్రక్కన గుణదలవద్ద 3 వేల గజాల స్థలంలో 16 పెద్ద, చిన్న తరహా గృహాల నిర్మాణం ఈ కాలనీలో జరుగుతుంది. ఇంకా 6 వేల గజాల స్థలాన్ని సేకరించుటకు ఏర్పాట్లు జరిగినట్లు ఈ కాలనీ నిర్వాహకులైన శ్రీ ఆర్. ఎస్. మూర్తి తెలియచేశారు.

ఈ గృహ నిర్మాణంకొరకు కాలనీ ప్లాట్లు తీసుకొన్న యజమానులకు లైఫ్ ఇన్సూరెన్సు కార్పొరేషన్‌వారు ఋణాలను మంజూరు చేస్తారు.

ఈసందర్భంలో జరిగిన సభకు కంకిపాడు శాసన సభ్యులు శ్రీ అక్కినేని భాస్కరరావు అధ్యక్షత వహించారు.

గ్రామాల్లో హరిజనులకు గృహవసతి కల్పించుటకు ప్రభుత్వం యిటీవల కాలంలో చాలాకార్యక్రమాలను చేపట్టి నిర్వహించుతూ వున్నదని తమ ప్రసంగంలో శ్రీ కాకాని వెల్లడించారు.

ఇంజనీరింగ్ పరిశ్రమ

పునర్నిర్మాణ బ్యాంకు

కలకత్తా, జూన్ 24

ఇంజనీరింగు పరిశ్రమకు పునరావాసం, ఆర్థిక పునర్వ్యవస్థీకరణ కల్పించేందుకు, "పునర్నిర్మాణ బ్యాంకు"ను ఏర్పాటు చేయాలని, భారత ఇంజనీరింగ్ అసోసియేషన్ నేడు కేంద్రాన్ని కోరింది.

ధరల పెరుగుదలవల్ల, ఇటీవలి తిరోగమ సంవత్సరాల మూలధనంలో తగ్గుదల వచ్చిందని కేంద్రానికి అసోసియేషన్ సమర్పించిన మెమొరాండం తెలిపింది ఇట్టి కష్టపరిస్థితిలో ఆర్థిక సహకారం అందించవలసిన అవసరాన్ని మెమొరాండం నొక్కి చెప్పింది.

పశ్చిమాసియా సమస్య

అమెరికా కొత్త ప్రతిపాదనలు

న్యూఢిల్లీ, జూన్ 24

పశ్చిమాసియా సంక్షోభంతో సంబంధమున్న దేశాలకు అమెరికా కొత్తగా శాంతి ప్రతిపాదనలు చేసినట్లు నిన్న బి. బి. సి తెలియచేసింది.

కాల్పులవిరమణనుసాధించి కొత్తగా చర్చలను ప్రారంభించేందుకు 1967 భద్రతాసమితి తీర్మానాన్ని ఆమోదించవలసిందిగా అరబ్ రాజ్యాలకు, ఇజ్రాయిల్‌కు అమెరికా విజ్ఞప్తి చేసినట్లు, అమ్మాన్ నుండి అందుతున్న వార్తలు తెలియచేస్తున్నాయి

శాంతి ప్రతిపాదనలలోని ప్రాథమిక అంశాలపై అమెరికా, సోవియట్ యూనియన్ల మధ్య మొదటిసారిగా అంగీకారం కుదిరినట్లు తెలుస్తున్నది.

ఆసియాలో శాంతి పటిష్టతకై సోవియట్-పాక్ చర్చలు

—కొసిగిన్ స్పష్టీకరణ

మాస్కో, జూన్ 23

సోవియట్ యూనియన్, పాకిస్తాన్ మధ్య జరిగిన చర్చలు ఉభయ దేశాల సఖ్యతా సంబంధాలను పటిష్ఠం చేయడమేకాక, ఆసియాఖండ శాంతి భద్రతలకుకూడా ఎంతో దోహదమిస్తాయని సోవియట్ ప్రధాని కొసిగిన్ నేడిచ్చట ఉద్ఘాటించారు.

సోవియట్ అతిథుల గౌరవపురస్కరంగా పాక్ అధ్యక్షుడు యాహ్యాఖాన్ నేడిచ్చట ఏర్పాటుచేసిన విందులో ప్రసంగిస్తూ కొసిగిన్ పై విధంగా అన్నారు.

ఇతరదేశాల ప్రయోజనాలకు వ్యతిరేకంగా యాహ్యాఖాన్ సోవియట్‌లో పర్యటిస్తున్నాడన్న వార్తలను కొసిగిన్ తిరస్కరించారు.

తాష్కెంట్ ప్రకటన ప్రాతిపదికపై భారత్-పాక్ సంబంధాలు అభివృద్ధి చెందగలవన్న ఆశాభావాన్నికూడా ఆయన వ్యక్తం చేశారు.

భారత్, పాకిస్తాన్ దేశాలు శాంతియుతంగా జీవిస్తాయని, రెండు దేశాల మధ్యనున్న వివాదగ్రస్త సమస్యలను శాంతియుతంగా పరిష్కరించుకుంటాయని తాను విశ్వసిస్తున్నానని సోవియట్ ప్రధాని అభిలషించారు.

ఆసియా ఖండం, మిగతా ప్రాంతాల్లోనూ ఉద్రిక్త వాతావరణాన్ని నిర్మూలించడానికి సోవియట్ పిలుపిస్తున్నదని కొసిగిన అన్నారు.

ఆసియాలో శాంతిని పటిష్టవంతం చేసుకోవడం, అంతర్జాతీయ భద్రతను కాపాడటం అనే లక్ష్యాలకు భంగం కలుగకుండా పాకిస్తాన్‌తో తన సంబంధాలను సోవియట్ మెరుగుపరచుకొంటుందని కొసిగిన్ అన్నారు.

తన ప్రసంగంలో ఎక్కువ భాగం భారత-పాక్ సంబంధాలను గురించి ప్రస్తావించారు.

రెండు దేశాల మిత్రునిగా భారత-పాక్‌లు శాంతియుతంగా, మంచి ఇరుగుపొరుగుదేశాలుగా జీవించాలని సోవియట్ యూనియన్ వాంఛిస్తున్నదని కొసిగిన్ అన్నారు

వివాదాలను పరస్పర ఆమోదయోగ్యంగా పరిష్కరించుకొనేందుకు భారత - పాకిస్తాన్‌లు తమ ప్రయత్నాలను కొనసాగిస్తాయనే విశ్వాసంతో సోవియట్ వున్నది. రెండు పక్షాలకు అది ఉపయోగకరం, అని ఆయన అన్నారు.

సోవియట్ - పాక్ సంబంధాలలో యాహ్యాఖాన్ పర్యటన ముఖ్యమైన అభివృద్ధి అని కొసిగిన్ అభివర్ణించారు. స్నేహసంబంధాలు మరింత అభివృద్ధి చెందేందుకు అవకాశం వున్నదని నిన్న జరిగిన చర్చలు నిరూపించాయని అన్నారు. అధ్యక్షుడు పొద్గార్నీ, ఉప ప్రధాన మంత్రి మజురోవ్ లు కూడా విందులో పాల్గొన్నారు.

యాహ్యాఖాన్ ప్రసంగం

పాక్ అధ్యక్షుడు యాహ్యాఖాన్ ప్రసంగిస్తూ, పశ్చిమాసియా, వియత్నాం సమస్యలను ప్రస్తావించారు. అమెరికా విషయాన్ని ప్రస్తావించకుండా ఆయన దాటవేశారు

తాష్కెంట్ సమావేశం ఏర్పాటు చేయటంలో విజయవంతమైన సోవియట్ ప్రధాన మంత్రికి అభినందనలు తెలియచేస్తూ భారత - పాక్ వివాదాలన్నీ శాంతియుతంగా పరిష్కరించాలనే పాక్ ఆశయం ఫలప్రదం కాకపోవటం విచారకరమైన విషయమని అన్నారు.

ఇతర భావాలుగల దేశాలమధ్య పరస్పర సహజీవనంతో, సహకారాన్ని అభివృద్ధి చేసుకునేందుకు జరిగే ప్రయత్నాలన్నింటి పట్ల పాకిస్తాన్ హర్షం వెలిబుచ్చుతుందని యాహ్యాఖాన్ అన్నారు

పాకిస్తానుతో స్నేహ సంబంధాలు - సమానత్వం, యితరదేశాల ఆంతరంగిక వ్యవహారాలలో జోక్యం కలిగించుకోకపోవటం తదితర సిద్ధాంతాలపై ఆధారపడి వున్నదని సోవియట్ అధ్యక్షుడు పొద్గార్నీ మాట్లాడుతూ అన్నారు.

1971-75 వాణిజ్య ఒప్పందం మరింతగా రెండు దేశాల సంబంధాలు విస్తృతం అవటానికి అవకాశం కల్పించగలదనే ఆశాభావాన్ని ఆయన వెలిబుచ్చారు.

20 మంది ఇజ్రాయిల్ సైనికులు హతం

కైరో జూన్ 23

సూయజ్ కాలువ ప్రాంతంలో ఈ రోజు ఉదయం ఇజ్రాయిల్ సైనికులు ఈజిప్టు స్థావరాలపై దాడిచేసిన సందర్భంలో, 20 మంది ఇజ్రాయిల్ సైనికులు హతం కావడంగానీ, గాయపడటంగానీ జరిగిందని ఒక సైనిక ప్రతినిధి నేడు తెలియజేశారు.

ఆ సందర్భంలో నలుగురు ఈజిప్టు సైనికులు కూడా గాయపడ్డారు.

రు. 23 లక్షల రిస్టువాచీల స్వాధీనం

బొంబాయి జూన్ 24

నిన్న బొంబాయి ఉత్తరశివార్లలో, మలాడ్ దీవి ఒడ్డున, రు 23,44,650 విలువగల రిస్టువాచీలు, అమెరికా తయారీ పెన్నులు, చీరలు మొదలయిన దొంగ సరుకులు స్వాధీనంచేసుకున్నారు.

డ్యూటీలోవున్న ఒక కానిస్టేబుల్, దీవిలో కొన్ని సంచులు, పడివుండటం చూశాడు. వెంటనే అతను మలాడ్ పోలీసు స్టేషనుకు ఈ విషయం తెలిపాడు

పోలీసు ఇన్‌స్పెక్టర్లు హుటాహుటిగా అక్కడికొచ్చి సరుకును స్వాధీనం చేసుకున్నారు.

అక్కడ వారికి 22 కాన్వాసు సంచులు దొరికాయి. వాటిలో 16 314 రిస్టువాచీలు ఉన్నాయి. వాటి వెల 23 14,650 ఇంకా వాటిలో నైలాన్ చీరలు, అమెరికాలో తయారయిన పెన్‌లు, టేప్‌రికార్డరొకటి దొరికాయి.

ఇంకా ఎవరూ అరెస్టు కాలేదు. నేర పరిశోధన కొనసాగుతూంది

గూడ్సుబండి ప్రమాదం

హైదరాబాద్, జూన్ 23

హుబ్లీ డివిజన్ హొత్కాడగ్ మీటర్‌గేజ్‌లో ఈ రోజు మధ్యాహ్నం ఒకగూడ్సు బండిలోని కొన్ని వాగన్లు పట్టాలుతప్పడంవల్ల ఆ మార్గంలో రైళ్ళ రాకపోకలు నిలిచిపోయాయి ఈ ప్రమాదంలో ఎవరికీ గాయాలు తగలలేదు.

మిస్సైల్ కర్మాగారం

(1 వ పేజీ తరువాయి)

సమస్యలను వెంటనే పరిష్కరించవచ్చునని శ్రీ మిశ్రా అన్నారు. తనకున్న మంత్రిత్వశాఖలతో సంప్రదించి, అనుమతి పొందేందుకు వీలుగా సమావేశం ఎజెండానుబోర్డుసభ్యులకు ముందుగా తెలియచేస్తారు.

సంవత్సరానికి రు. 100 కోట్ల విలువచేసే రక్షణ పరికరాల ఉత్పత్తి ఫ్యాక్టరీలకు సమర్థవంతమైన మేనేజిమెంట్‌గా బోర్డు రూపొందగలదనే విశ్వాసం తనకు వున్నదని శ్రీ మిశ్రా అన్నారు

ఫ్యాక్టరీలయందు సమస్యలను పరిష్కరించేందుకు రీజనల్ మేనేజర్లను నియమించే పథకాన్ని అప్పుడే ఆచరణలో పెట్టారు ఉత్పత్తి పెంపు, సమర్థవంతంగా ఫ్యాక్టరీలలో పని నిర్వహణ బాధ్యతలు రీజనల్ మేనేజర్లకు అప్పగించారు రీజనల్ డైరెక్టరు అక్కడికక్కడే నిర్ణయాలు చేసేందుకు అధికారం ఉన్నది. కాన్పూర్, పూనా, కలకత్తా జబల్పూరులలో ప్రస్తుతం రీజనల్ డైరెక్టర్లు వున్నారు.

రక్షణ పరికరాలను తీర్చటంలో దేశాన్ని స్వయం సమృద్ధి చేసేందుకు రాకెట్ ప్రొపెల్లర్లు, రాకెట్లను తయారుచేసే పథకానికి ఆమోదం లభించిందని శ్రీ మిశ్రా అన్నారు.

మిస్సైల్సు తయారుచేసేందుకు ప్రభుత్వ రంగ పరిశ్రమను ఏర్పాటు చేస్తారు. యీ పరిశ్రమను బహుశా హైదరాబాద్‌లో ఏర్పాటు చేస్తారని తెలుస్తున్నది

1973-74 నాటికి అభివృద్ధి చేయబడిన మిగ్-21 విమానాల ఉత్పత్తిని మిగ్ విమానాలను తయారుచేసే ఫ్యాక్టరీ ప్రారంభిస్తాయి,

యిందుకు సంబంధించి సోవియట్ యూనియన్‌తో ఒప్పందాన్ని కుదుర్చుకోవటం జరిగిందని శ్రీ మిశ్రా అన్నారు, అభివృద్ధి పరచబడిన విమానాలకు అనుకున్నప్రదేశంలో దాడిచేసే శక్తివుంటుంది అంతేకాకయిక్కడ యుద్ధసామగ్రిని తీసుకుని పోగలవు

యుద్ధనావల నిర్మాణంలో స్వయంప్రతిపత్తి సాధించటానికి యుద్ధనావలకొరకు ఆర్డర్లు యివ్వటం జరిగింది శ్రీ మిశ్రా అన్నారు, రెండు యుద్ధనావలు ప్రస్తుతం తయారవుతున్నాయి. మూడవ దానిని తయారు చేస్తున్నారు 1972 నుండి ప్రతిసంవత్సరం ఒక యుద్ధనౌక భారతీయ నౌకాదళానికి సమకూరుతుంది.

ప్రభుత్వరంగంలోని రక్షణ పరికరాల ఉత్పత్తి ఫ్యాక్టరీలు ఎలా పని చేస్తున్నాయని ప్రశ్నించగా ఈ పరిశ్రమల లాభాలు పెరుగుతున్నవని అన్నారు

1968-69 లో రు 9 66 కోట్లు లాభం వచ్చింది. గత సంవత్సరంలో రు. 8.66 కోట్లు లాభం వచ్చింది. ఉత్పత్తి కూడా రు. 89 69 కోట్ల నుండి రు. 133 70 కోట్ల విలువకు పెరిగింది

రాష్ట్రపతి సిబ్బంది తెచ్చిన వస్తువులు

శ్రీ గిరి విజ్ఞప్తి

న్యూఢిల్లీ జూన్ 24

ఇటీవల రాష్ట్రపతి విదేశీ పర్యటన సందర్భంగా ఆయనతోపాటు వెళ్ళిన సిబ్బంది తీసుకొని వచ్చిన సరకుల విషయంలో వివరాలతో కూడిన నివేదిక ఇవ్వవలసిందిగా శ్రీ వి. వి. గిరి కస్టమ్స్ కలెక్టరుకు విజ్ఞప్తి చేశారు.

రాష్ట్రపతి భవన్ సిబ్బంది. చాల భోగ్య వస్తువులతోసహా అత్యధికమయిన లగేజీ తీసుకవచ్చారని పత్రికలలో వార్తలువచ్చాయి. ఈ దృష్ట్యా రాష్ట్రపతి పై నివేదికను కోరారు.

రాష్ట్రపతిసిబ్బందినికాక, పాత్రికేయులను విమానదళ సిబ్బందిని కూడా కస్టమ్స్ అధికారులు పరిశీలించారు

వర్ధమానదేశాలకు విదేశీ సాయం

అవసరమని ఆహార మహాసభలో శ్రీ జగ్‌జీవన్‌రాం విజ్ఞప్తి

హేగ్, జూన్ 23

1970లోనూ తరువాతి సంవత్సరాలలోనూ వర్ధమానదేశాలకు విదేశీ సహాయం పరిమాణం పెరిగేటట్లు చూడాలని ఇక్కడ ద్వితీయ ప్రపంచ ఆహార మహాసభలో కేంద్ర ఆహార, వ్యవసాయమంత్రి శ్రీ జగ్‌జీవన్‌రామ్ ప్రసంగిస్తూ అన్నారు.

వర్ధమాన దేశాల గౌరవ, మర్యాదలను దెబ్బతీయని విధంగా పక్షపాతరహితమైన పంథాలో విదేశీ సాయం లభించాలి ప్రస్తుతం సంపన్నవంతమైన దేశాలలో అనేక దేశాలు, గతంలో యిప్పుడు వర్ధమాన దేశాలుగా పిలువబడుతున్న దేశాలనుంచి సంపదను దోచుకుని సంపన్నవంతమయ్యాయని ఆయన చెప్పారు

వర్ధమాన దేశాల ఆర్థిక వ్యవస్థ వ్యవసాయాధారితమైనవి. అదృష్టవశాత్తు 1960 తరువాత అధిక దిగుబడినిచ్చే కొత్తరకం విత్తనాలు, కొత్త సాంకేతిక నైపుణ్యం ప్రవేశించడం వలన వ్యవసాయంలో విప్లవం వస్తుందనే ఆశ జనించింది అని ఆయన తెలిపారు.

వర్ధమాన దేశాలలో గతంలో మాదిరిగా వ్యవసాయం జీవన మార్గంగా మాత్రమే ఎక్కువకాలం ఉండజాలదు. పరిశ్రమలకు వ్యవసాయం పెట్టుబడిగా రూపొందుతున్నది వాస్తవంలో సస్య విప్లవం వలన వ్యవసాయం, పరిశ్రమలు ఒకదానిపై ఒకటి ఆధారపడే స్థితి వచ్చింది అని ఆయన చెప్పారు.

సంపన్న దేశాలు గతంలో దోపిడీచేసి సంపాదించిన దానిలో కొంత భాగాన్ని అయినా వర్ధమాన దేశాలకు పరిహారంగా చెల్లించాలని ఆయన అన్నారు.

పేదరికం ఫలితంగా ఉత్పన్నమైన అశాంతితో ప్రపంచం అగ్నిపర్వతంలాగా ఉన్నది. త్వరితమైన ఆర్థికాభివృద్ధికి అనువైన మార్గాలను చేపట్టకపోయిన పక్షంలో, అగ్నిపర్వతం బ్రద్దలై వినాశకర పరిణామాలు సంభవిస్తాయి అని జగ్‌జీవన్‌రాం అన్నారు

పాతబస్తీలో ట్రాఫిక్ నిబంధనలు

విజయవాడ, జూన్ 24

పట్టణంలోని పాతబస్తీ ప్రాంతంలో ఈనెల 25వ తేదీ ఉదయం నుండి ట్రాఫిక్ నిబంధనలు అమలుజేస్తూ జిల్లాకలెక్టరు ఒక ప్రకటన ద్వారా తెలియజేశారు.

కాళేశ్వరరావు మార్కెట్ సమీపంలో వున్న వాప్పురోడ్డు నుండి పడమరగా కార్పొరేషన్ బ్రిడ్జివరకు వన్‌వే ట్రాఫిక్ అమలు జరుపుతారు.

వేగంగా నడిచే వాహనాలను బోసు విగ్రహం ముందుగా వార్పు రోడ్డుకు మళ్ళించడము. పాతబస్తీలోకి వెళ్ళవలసిన మోటారు వాహనాలు కెనాల్‌రోడ్డు మీదుగా ట్రాఫిక్ గొడుగుమీదుగా, రాజేంద్రప్రసాద్ రోడ్డుకు మళ్ళిస్తారు.

ఇతర వాహనాలను పడమర దిశగా ట్రాఫిక్ గొడుగునుండి వినాయకుని గుడి మీదుగా మళ్ళించడం జరుగుతుందని ఆ ప్రకటనలో తెలియజేశారు. (వి. వి)

మోసానికి గురైన ఆస్ట్రేలియా టూరిస్టు

బొంబాయి, జూన్ 24

భారతదేశంలో పర్యటనకోసంవస్తున్న విదేశస్థులను మోసంచేసివారి ప్రయాణీకుల చెక్కులను (ట్రావెలర్స్ చెక్) అపహరించటానికి విదేశాలకు చెందినవారే నాయకత్వం వహించడం ఒక విశేషం.

ఆస్ట్రేలియా జాతీయుడైన రోజర్ గ్రాహం బాగ్‌ను ఇలాటి మోసాలకు నాయకత్వం వహిస్తున్నాడనే ఆరోపణపై బొంబాయిలో నిన్న అరెస్టు చేశారు.

ఐ. పి. సి. 420 సెక్షన్ క్రింద ఆయనపై కేసు పెట్టి ఎస్ప్లనేడ్ కోర్టులో నేడు హాజరుపరిచారు. ఆయన్ని 10 వేల రూపాయల బెయిలుపై విడుదల చేయటంగాని లేదా జులై 8 వరకు పోలీసు కస్టడీలో రిమాండ్ చేయటంగాని జరగాలని మేజిస్ట్రేట్ ఉత్తర్వు చేశారు.

ఇద్దరు భారతీయులతో కలిసి ఈబాగ్ అనే వ్యక్తి ఆస్ట్రేలియాకు చెందిన మరో పర్యాటకుడు మైఖేల్ ఛార్లెస్ హేడ్‌సన్ అనే వ్యక్తిని మోసంచేసి 3050 రూ॥ల విలువైన ట్రావెలర్స్ చెక్‌ను కొట్టేశాడని అతడిపై నేరమారోపించబడింది.

ఆ ట్రావెలర్స్ చెక్ సక్రమంగా ఉందో లేదో పరిచూసి దాన్ని డబ్బు రూపంలో మార్చి యిస్తామని హెడ్సన్‌ను నమ్మించి చెక్కు తీసుకుని దగ్గరలో ఉన్న ఎల్. ఐ. సి. భవనంలోకి వెళ్ళి ఎత్తా లేకుండా మాయమైపోయారట. కొంతసేపు వారికోసం చూసి హెడ్‌సన్ పోలీసులకు ఫిర్యాదు చేశారు.

పోలీసులు దర్యాప్తు చేయగా ఈ నిందితుడు ఢిల్లీలోకూడా ఇదే విధమైన మోసపు కేసు సందర్భంగా అరెస్టుఅయి ప్రస్తుతం బెయిల్‌లో ఉన్నాడని తేలింది.

ఈ నిందితుడిని హెడ్సన్ గుర్తించాడు ఒక స్థానిక హోటల్ వెయిటర్ ఒకరు, చెక్కు అమ్మకందారు ఒకరుకూడా ఈ వ్యక్తిని గుర్తించారు.

బొంబాయిలోని కొన్ని పోలీసు స్టేషన్లలో కూడా ఇలాటి కేసులు మరికొన్ని రికార్డయినాయని పోలీసులు చెప్పారు.

ఈ నిందితుడు, ఇతని సహచరులు బ్లాక్‌మార్కెటింగ్, ట్రావెలర్స్ చెక్కులను అమ్మటం మొదలైన పనులు చేస్తున్నారని పోలీసులు విశ్వసిస్తున్నారు

అయితే హెడ్సన్ నుండి నిందితుడు అపహరించాడని చెపుతున్న ట్రావెలర్స్ చెక్ ఇంకా దొరకలేదు నిందితుడి సహచరులని చెపుతున్న ఇద్దరు భారతీయులు కూడా ఇంకా పట్టుబడలేదు

నేనూ టూరిస్టునే

తానుకూడా ఆస్ట్రేలియాకుచెందిన టూరిస్టునే అనీ తనపై పగబట్టిన కొందరు హిప్పీలు ఈ నాటకం ఆడుతున్నారనీ. తనను బెయిల్‌పై విడుదల చేయాల్సిందని అరెస్టయిన నిందితుడు బాగ్ కోర్టుకు దరఖాస్తు పెట్టాడు తాను ఉత్తర బొంబాయిలో శేన్ హోటల్‌లో ఉంటున్నాననీ. ఇటీవల కొందరు హిప్పీలు కత్తిపెట్టి బెదిరించి తనను దోపిడీ చేయగా తాను బొంబాయిలోని ఆజాద్ మైదాన పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశాననీ ఆ సందర్భంగా ఆ హిప్పీలలో ఒకరికి 7 సంవత్సరాల కఠిన శిక్షకూడా విధించబడిందనీ, ఈ హిప్పీకి సంబంధించిన వారే తనపై పగ తీర్చుకొనేందుకు ఈ విధంగా చేసి ఉండవచ్చుననీ తనపైవచ్చిన ఫిర్యాదు అబద్ధమని బాగ్ తన దరఖాస్తులో పేర్కొన్నారు.

బోగస్ ఆస్పత్రి

(1 వ పేజీ తరువాయి)

రూపాయల విలువైన సరకులను స్వాధీన పరుచుకున్నారు

బొంబాయి మార్కెట్‌లో అమ్మకంకోసం శ్రీ బియానీ యీ మందులను బొంబాయి పంపారు.

ఈ బోగస్ డాక్టరు హైదరాబాదులో చిన్న కార్యాలయాన్ని ఏర్పాటు చేసుకొని కస్తూర్బా స్మారక ఆస్పత్రి వినియోగానికి మందులు శస్త్రచికిత్సాపరికరాలు కావాలని బొంబాయి కలకత్తా, ఢిల్లీ, మద్రాసులకుచెందిన సంస్థల నుండి టెండర్లను కోరాడు.

బొంబాయికిచెందిన ఒకసంస్థ టెండర్‌ను పెట్టి ఆర్డర్‌నుపొంది 20 వేల రూపాయల విలువైన సరకులను సరఫరా చేసింది.

ఈ సరకులు ఆస్పత్రి వినియోగంకోసం ఇచ్చినవి కాబట్టి ఈ సంస్థ అడ్వాన్సును అడగలేదు.

డబ్బుకోసం చూసిచూసి రాకపోవడంతో అనుమానపడి ఆ సంస్థ ఈ విషయమై విచారణ జరిపి అసలు కస్తూరిబా స్మారక ఆస్పత్రి అంటూ హైదరాబాద్‌లో లేదని తెలుసుకొని బొంబాయి సిఐడిలకు ఫిర్యాదు చేసింది

ఈ బోగస్ డాక్టర్ మంత్రసానులు, నర్సులు, వార్డుబోయిల ఉద్యోగాల కోసం దరఖాస్తుదారుల నుండి 3 వేల రూపాయలు వసూలు చేసిన విషయం కూడా పాఠకులకు తెలుసు ఈ కేసుకు సంబంధించిన అసలు వ్యక్తి ఇంకా పరారీలోనే ఉన్నాడు.

కాందిశీకులకు పునరావాసం

కలకత్తా, జూన్ 23

తూర్పు పాకిస్తాన్ నుండి వచ్చిన 800 కాందిశీకుల కుటుంబాలకు ఆంధ్రప్రదేశ్‌లోని చేనేత, కుటీర పరిశ్రమలలో వృత్తి కల్పించటం జరుగుతుంది. మరో 800 కుటుంబాలకు మైసూరు రాష్ట్రంలో దశలవారిగా పునరావాసం కల్పిస్తారు.

పశ్చిమబెంగాల్ పునరావాసశాఖకమిషనర్ శ్రీ బి. మండల్ పత్రికా విలేకరులకు ఈ విషయాన్ని తెలియచేస్తూ 350 కుటుంబాలను మధ్యప్రదేశ్‌లోని ఇటార్సీకి రేపు పంపడం జరుగుతుందన్నారు.

ఇది ఇలా వుండగా కేంద్ర శాఖ మంత్రి శ్రీ నందా కాందిశీకుల సమస్యపై రాష్ట్రగవర్నరుతో చర్చలు జరిపారు.

జనవరినుండి ఈ నాటివరకు తూర్పు పాక్‌నుండి వచ్చిన 95 వేల మంది కాందిశీకులలో, 50 వేల మందికి వివిధ రాష్ట్రాలలో పునరావాసం కల్పించటం జరిగింది.

శివసేనపై చావన్ విమర్శ

భోపాల్, జూన్ 23

అర్ధసైనిక, అభివృద్ధి నిరోధక, ప్రాంతీయ సంస్థగా శివసేనను కేంద్ర హోంమంత్రి శ్రీ వై. బి చావన్ నేడిక్కడ అభివర్ణించారు. శివసేన కార్యకలాపాలను ఆయనవిమర్శించారు.

శ్రీ చావన్ శివసేన ప్రధాన పోషకులని, ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ నక్సలైట్లపట్ల మెతకదనం వహిస్తున్నారని వ్రాయబడివున్న ఒక పత్రాన్ని, ఒక పత్రికా విలేకరి శ్రీ చావన్‌కు చూపించగా ఈ కరపత్రం పచ్చి అబద్ధంతో కూడుకున్నదని మాత్రమే తాను చెప్పగలనని ఆయన అన్నారు.

జూన్ 16న దౌత్య సంబంధాల ఏర్పాటు

బెర్లిన్, జూన్ 24

సింహళంతో జూన్ 16న రాయబారి స్థాయిలో దౌత్య సంబంధాలను ఏర్పరచుకోబోతున్నట్లు తూర్పు జర్మనీ గత రాత్రి ధృవీకరించింది.

సామర్లకోట మునిసిపాలిటీ

ఆస్తిపన్ను విధింపుపై 81వ సెక్షనుక్రింద ప్రకటన

1965 సంవత్సరపు ఆంధ్రప్రదేశ్ మున్సిపాలిటీల చట్టపు 85, 87 సెక్షనుల క్రింద సామర్లకోట మున్సిపల్ ఏరియాలోని భవనములపైన లేదా వాటికిచెందిన, చేర్చబడిన భూములపైనా లేదా రెండిటిపైనా వాటి ఆస్థి విలువలు లేదా అద్దె విలువలు ననుసరించియు మరియు భవనములకు చెందని చేర్చబడని వ్యవసాయమునకు ఉపయోగించబడని కాళీ స్థలములపై వాటి ఆస్థి విలువల ననుసరించియు 1-10-1970 వ తేదీనుండి క్రింది విధముగా ఆస్తి పన్ను విధించవలయునని సదరు చట్టపు 81 వ సెక్షను క్రింద సామర్లకోట మున్సిపల్ కౌన్సిల్‌వారు ప్రతిపాదించుచు 15-6-1970 వ తేదీ 46 వ తీర్మానములో నిర్ణయించిరి. సదరు ప్రతిపాదనలపై ఆక్షేపణ ఉన్నయెడల నెలరోజులలోగా దాఖలు చేసుకొనవచ్చునని యిందుమూలముగా ప్రకటించడమైనది. సదరు ఆస్తిపన్ను విధింపును అంత్యముగ ఖరారు చేయుటకు పూర్వము గడువులోపల దాఖలు కాబడిన ఆక్షేపణలు ఏవైనా ఉన్నయెడల కౌన్సిలువారు పరిగణింతురు.

పన్నుల వివరము	ప్రస్తుతమున్న టి సాంవత్సరికద్దె విలువపై రెండర్ధ సంవత్సరముల మొత్తము పన్ను	స్వంతదారు అనుభవములోనున్న లేదా వాడుకలోనున్న ఆస్తిపై క్యాపిటలు విలువ ననుసరించి 1-10-1970 వ తేదీనుండి విధింపబడు అర్ధ సంవత్సరము పన్ను శాతములు								అద్దెకు ఇవ్వబడు ఆస్థిపై సాంవత్సరిక అద్దె విలువ ననుసరించి 1-10-70 తేదీనుండి వేయబడు అర్ధ సం॥పు పన్ను శాతములు						భవనములకు చెందని, చేర్చబడని వ్యవసాయమునకు ఉపయోగించబడని కాళీ స్థలముల క్యాపిటలు విలువపై పన్ను శాతము.	
		ఆస్తి విలువ 1 నుండి 1500 వరకు	ఆస్తి విలువ 1501 నుండి 3000 వరకు	ఆస్తి విలువ 3001 నుండి 5000 వరకు	ఆస్తి విలువ 5001 నుండి 10,000 వరకు	ఆస్తి విలువ 10,001 నుండి 15,000 వరకు	ఆస్తి విలువ 15,001 నుండి 20,000 వరకు	ఆస్తి విలువ 20,001 నుండి 25 000 వరకు	ఆస్తి విలువ 25,000 రూపాయల పైబడి	అద్దె విలువ 1 నుండి 300 వరకు	అద్దె విలువ 301 నుండి 600 వరకు	అద్దె విలువ 601 నుండి 900 వరకు	అద్దె విలువ 901 నుండి 1200 వరకు	అద్దె విలువ 1201 నుండి 1500 వరకు	అద్దె విలువ 1501 పైబడి	ప్రస్తుతము 2 అర్ధ సం॥ల మొత్తము పన్ను శాతము	1.10.70 వ తేదీనుండి విధింపబడు అర్ధ సం॥పు పన్ను శాతము
సాధారణ పనులకు	9	0.09	0.11	0.13	0.15	0.17	0.19	0.21	0.23	3.70	3.90	4.10	4.30	4.50	4.70	0.248	0.16
లైటింగు	4	0.03	0.04	0.05	0.06	0.07	0.08	0.09	0.10	1.10	1.20	1.30	1.40	1.50	1.60	0.124	0.05
వాటర్ & డ్రైనేజి	2	0.05	0.06	0.07	0.08	0.09	0.10	0.11	0.12	2.10	2.20	2.30	2.40	2.50	2.60	0.124	0.09
స్కావెంజింగు	2	0.03	0.04	0.05	0.06	0.07	0.08	0.09	0.10	1.10	1.20	1.30	1.40	1.50	1.60	0.124	0.05
మొత్తము	17	0.20	0.25	0.30	0.35	0.40	0.45	0.50	0.55	8.00	8.50	9.00	9.50	10.00	10.50	0.620	0.35

నీటి సరఫరా డ్రైనేజి పన్నులో 4/5 వంతులు నీటి సరఫరా పనుల నిమిత్తము తక్కినది డ్రైనేజి పన్నుల నిమిత్తము కేటాయించబడినది ప్రస్తుతమున్న రీతిగనే ఆస్తి పన్నుపై అదనముగ 20 శాతము విద్యాపన్ను 1960 సం॥పు గ్రంథాలయముల చట్టముక్రింద ప్రతి రూపాయకు పన్నుపై 0.04 పైసలు చొ॥ లైబ్రరీ సెస్సు మరియు 1958 సం॥పు అర్బన్ సర్‌ఛార్జి చట్టముక్రింద సర్‌ఛార్జి విధింపబడును, ఇతర ఆస్తులులేని మరియు ఆదాయపు పన్నులు లేదా వృత్తిపన్నులు లేనట్టి వ్యక్తుల ఆస్తి విలువ రు. 400 గాని సాంవత్సరిక అద్దె విలువ రు. 36/- గాని మించనియెడల ఆస్తిపన్ను మినహాయించబడును.

కార్యదర్శి,
సామర్లకోట మున్సిపాలిటీ.

పంచాయతీలకు సర్పంచ్‌ల ఎన్నిక

త్యాళ్ళూరు సమితిలో

గుంటూరు, జూన్ 23

గుంటూరు జిల్లా త్యాళ్ళూరు సమితిలోని 63 పంచాయతీలలో 42 పంచాయతీల సర్పంచ్‌ల పేర్లు ప్రకటించబడ్డాయి. 18 మంది పాత సర్పంచ్‌లు తిరిగి ఎన్నికయ్యారు.

త్యాళ్ళూరు, గోరంట్ల పంచాయతీలకు సర్పంచ్‌ల ఎన్నిక జరుగలేదు. ఓర్వకల్లు పంచాయతీకి గడువు పూర్తి కానందున ఎన్నిక జరుగలేదు. దిడుగు, జాపూడి, అప్పమ్మపేట, చింతపల్లి, చెన్నుకొమ్ము పాలెం, కోనూరు పంచాయతీలకు 'స్టే' ఇవ్వబడింది.

ఏకగ్రీవంగా ఎన్నికయిన సర్పంచ్‌లు: మల్లెల నారాయణ (కాశిపాడు). అమ్మిశెట్టి వెంకటస్వామి (దమ్మవరం). చుండు వెంకటేశ్వర్లు (లింగాపురం). గణపాకోటి రెడ్డి (మునగోడు). గంటా రామయ్య (ముస్సాపురం). దొడ్డాల ఆనందరావు (లింగంగుంట్ల). మేకల కృష్ణమూర్తి (కొత్తపల్లి). గంగసాని చినగురవారెడ్డి (తల్లగరిగ). రంగిశెట్టి రామచంద్రరావు (తాడువాయి). తేలుకుట్ల నారాయణ (బెల్లూరు). అత్తిమళ్ళ వెంకట సుబ్బయ్య (కంభంపాడు). బోపూరి వెంకటేశ్వర్లు (గుజ్జర్లపూడి).

పోటీలో ఎన్నికయిన సర్పంచ్‌లు: నూతలపాటి హనుమంతరావు (అత్తలూరు). బాసిరెడ్డి రామలింగయ్య (అందుకూరు). మానుకొండ నరసింహారావు (అబ్బూరు) ముసులూరి సుబ్బయ్య (బాలేమర్రు). ఇనుకుల పాటి నాగేశ్వరరావు (బలుసుపాడు). బొమ్ము హరిశ్చంద్రరావు (బయ్యవరం). చేమకూరి వెంకటేశ్వర్లు (భీమవరం). ఎనుముల వెంకటేశ్వర్లు (చిగురుపాడు). మాగులూరి వెంకటేశ్వర్లు (హుస్సేనగరం). పరిపూడి వెంకటసుబ్బయ్య (జలాలపురం) చిన్నం వెంకటరావు (కస్తం) కోటపాటి రామమోహనరావు (గంధశిరి) దాదింత్తిని నారాయణ (కొండూరు). కొమ్మవరపు పెద గంగయ్య (అంబడిపూడి) కంకణాల శితారామయ్య (లాడపాడు). భవిరిశెట్టి నరసింహారావు (మల్లాది) పెనుమత్స రామదాసు (మందెపూడి), యామవొంగు రామయ్య (మాదివాడు) కన్నా తింయ్య (మిట్టపాలెం) కల్లం బసిరెడ్డి (నెమలికల్లు). మన్నవ గోవిందయ్య (పాటిబండ్ల), పాటిబండ్ల నరసింహారావు (పెదపాలెం). నూతక్కి వెంకటేశ్వర్లు (వడిసం). కొల్లిపల్లి వెంకటేశ్వరరెడ్డి (పాకాలపాడు). చెన్నుమల్లు చినపెద్దాద్రి (రేంటపాళ్ళ). కోట నరసింహయ్య (కట్టమూరి). ఎరువ శౌరిరెడ్డి (తాళ్ళచెరువు). భీమిరెడ్డి వెంకటరెడ్డి (పొటుకూరు) కొ..కుల సుబ్బయ్య (పల్లూరు), న్యరావామయ్య (విస్సర్ల).

చిన్నంపేట పంచాయతీలో పిండికేట్ ముఠా పరాజయం

విస్సన్నపేట సమితికి చెందిన చిన్నంపేట పంచాయతీలో పిండికేట్ కూటమిని ఓడించి అభివృద్ధికాముల విజయం సాధించారు.

కమ్యూనిస్టుపార్టీ సహకారంతో సమితి అధ్యక్షుడుగా వచ్చి, అభివృద్ధి నిరోధకుల కూటమిలో చేరిన శ్రీ కలగర భాస్కరరావును 1 వ వార్డులో శ్రీ అత్తులూరి గోపాలరావు చిత్తుగా ఓడించారు.

పంచాయతీ సర్పంచ్‌గా ఎన్నికయిన శ్రీ అత్తులూరి నరసింహారావు కొట్టూరు సత్యనారాయణను (8 వ వారు) ఓడించారు. ఉపసర్పంచ్‌గా శ్రీ చిట్లూరి శేషయ్య ఎన్నికయ్యారు.

పోడూరు సమితిలో

పోడూరు జూన్ 24

పశ్చిమగోదావరి జిల్లా పోడూరు సమితిలో జిల్లిపాడు సర్పంచ్‌గా శ్రీ భూపతిరాజు సత్యం ఏకగ్రీవంగా ఎన్నికైనారు. శ్రీ కొమ్ము చిక్కాల పంచాయతీ ఉపసర్పంచ్‌గా గుంటూరి కొండ్రాజు ఎన్నికైనారు.

చినమల్లం పంచాయతీ సర్పంచ్‌గా కమ్యూనిస్టు పార్టీ బలపర్చిన అభ్యర్థి శ్రీ చిలుకూరి దుర్గాప్రసాద్‌రావు ఏకగ్రీవంగా ఎన్నికైనారు. ఉపసర్పంచ్‌గా శ్రీ పాలా వీరం శెట్టి ఎన్నికైనారు.

అలాగే ఇదే సమితిలో కొమ్ము చిక్కాల పంచాయతీ సర్పంచ్‌గా శ్రీ నాగరాజు రామకృష్ణరాజు ఎన్నికైనారు.

అమలాపురం సమితిలో

తూర్పు గోదావరి జిల్లా అమలాపురం సమితిలోని 65 పంచాయతీలకు గాను హైకోర్టులో స్టే వున్న కారణంగా నగర ప్రాంతం పంచాయతీ ఎన్నికలు జరుగలేదు మిగిలిన పంచాయతీలకు క్రిందివారు సర్పంచ్‌లుగా ఎన్నికైనారు.

శ్రీ దానం వీర్రాజు (అల్లవరం) తోటకూర రామరాజు (అనాత్వరం) రాయమూర్తి గంగరాజు (వి. వేములపల్లి) కట్టా వెంకటేశ్వరరావు (ఎ. వేమవరప్పాడు) కాశీన వెంకటరత్నం (బందార్లంక) గరిమెళ్ళ సూర్యనారాయణమూర్తి (భట్లపల్లి) శీరంగు ఈశ్వరేశ్వరరావు (భీమనపల్లి) దెమ్మేటి సాహెబునాయుడు (బొడసకుర్రు) దంగేటి సత్యనారాయణమూర్తి (బల్లవల్లి) రుద్రా మూలాస్వామి (చినగాడవల్లి) మామిళ్ళపల్లి రామారావు (చింతాడగరువు) గొంకోటి శ్రీరామమూర్తి (దెయ్యాల గున్నేపల్లి) మోరం వెంకటరత్నం (ఇందుపల్లి) అల్లాడి స్వామినాయుడు (గంగలకుర్రు-అగ్రహారం) రుద్రరాజు వెంకట సత్యసూర్యనారాయణ రాజు (గోడిలంక) ఉండ్రు ఆదినారాయణమూర్తి (గొంపల్లి) ఆకుల రామారావు (గోవవరం) మోకా సత్యనారాయణమూర్తి (బూడాల) హైడికాంతల రామారావు (గున్నేపల్లి అగ్రహారం) నూటమూర్తి నాగన్న (ఇమ్మిడివరప్పాడు) ఏలేశ్వరపు సోమేశ్వరరావు (ఇందుపల్లి) దంతులూరి వెంకట వరాహలక్ష్మి నరసింహరాజు (ఇరుసుమండ) వాకపల్లి సత్యనారాయణ (జనుపల్లి) కామన బలరామమూర్తి (కామనగరువు) కముజు సూర్యచంద్రరావు (కముజువారి లంక) నడింపల్లి వెంకటపతిరాజు (కొడుకుపాడు) సుందరనాడి రామచంద్రరావు (కూనవరం) వేటుకూరి వెంకటసత్య సూర్యనారాయణ రాజు (మాగాం) కాండ్రేగుల నారాయణమూర్తి (గలిమూరు) దంతివారి విశ్వనాథరాజు (మొసలిపల్లి) నిమ్మకాయల సూర్యనారాయణమూర్తి (ముఖిపల్లి) అంగెల సత్యనారాయణమూర్తి (నడిపూరి) విన్న వెంకటరావు (నల్లమల్లి) పితాని వెంకటరత్నం (నందంపూడి) గుర్లింక గవతయ్య (నంగవరం) నడింపల్లి సత్యనారాయణరాజు (యస్. కొత్తపల్లి) దంగేటి వెంకటరావు (పాలగుమ్మి) గుద్దల తాతయ్య నాయుడు (పెదగొడపల్లి) గంట రామగోపాలం (పేరూరు) నడింపల్లి రామరాజు (రెల్లిగడ్డ) రంకిరెడ్డి చలపతిరావు (రాళ్ళపాలెం) పొలిమూరి బాలకృష్ణ (సాకుర్రు) మామపల్లి నాగభూషణం (సమనస) కొల్లి నరసింహమూర్తి (సామంతకుర్రు) చిక్కం కోటేశ్వరుడు (వన్నపల్లి) చవటపల్లి సత్యనారాయణమూర్తి (వరిపల్లి) ఎరిపోళ్ళ వెంకటస్వామినాయుడు (యస్. యానాం) గోసంగి ఎళ్ళయ్య (తాటికోన) మహమ్మద్ అబుల్ హుస్సేన్ (తొండవల్లి) పేరా బత్తుల సుబ్బరాజు (తొండవరం) కట్టా చంద్రరావు (తూ. పు లంక) చిక్కం సత్యనారాయణమూర్తి (ఇప్పల గుప్తం) కొప్పిశెట్టి నాగభూషణం (నక్కలంక) నందుల వెంకటరెడ్డి (విలసవిల్లి) తాతారావు (ఎంట్రికోన).

నెల్లిమర్ల సమితిలో

నెల్లిమర్ల, జూన్ 24

విశాఖపట్నం జిల్లా నెల్లిమర్ల సమితిలో మొత్తం 64 పంచాయతీలలో 49 పంచాయతీ సర్పంచ్ ఎన్నికలు ఏకగ్రీవంగా జరిగాయి.

నరుపూరు పంచాయతీకి ఎవరూ నామినేషన్లు దాఖలు చేయనందున సర్పంచ్ ఎన్నిక జరుగలేదు. సాలిపి సోమరాజు పేట పంచాయతీ సర్పంచ్‌గా శ్రీమతి మన్నె సుందరమ్మ ఏకగ్రీవంగా ఎన్నికైనది. ఈ సమితిలో సర్పంచ్‌గా ఎన్నికైన మొదటి మహిళ ఈమె. కోరం లేక రెండు పంచాయతీల సర్పంచుల ఎన్నికలు జరుగలేదు.

రెండు పంచాయతీలకు మాత్రమే సర్పంచ్ పదవికి పోటీలు జరిగినవి.

ఆయా గ్రామపంచాయతీలకు సర్పంచ్‌లుగా క్రిందివారు ఎన్నికైనారు.

శ్రీ కొండపల్లి గురుమూర్తి (కోటగండ్రేడు) శ్రీ సువ్వాడ సత్యనారాయణ (వల్లూరు) సరిక అప్పలనాయుడు (అలగోడు) వెద్ది సూరీడు (కలమరాజుపేట) కాలాటి పెదిశెట్టి (కొండగండ్రేడు) వ్యాలపు అప్పన్న (తాతావారి కిట్టలి) (రెడ్డి అప్పల స్వామి (గుజ్జంగి వలస) గొట్టిముక్కల వెంకట నారాయణరాజు (దెబ్బంగి) సుషిడి కాము నాయుడు (పెరుమర్తి) కుసుమునెల్లి వెంకునాయుడు (జమ్ము) బాలిపంద్రునాయుడు (ముదెసు) విజీపురం అప్పలనాయుడు (గూడెం) బొత్సాడ సత్యనారాయణ (సీతారాంపురం) గోపాడ అప్పలస్వామి (మొయిద) జమ్ము తవిటినాయుడు (చింతలపేట) కొంకలూరి వరాహరాజు (కెల్ల) నడింపలస నారాయణ (తాటిపూడి) నల్లి అప్పల సూర్యనారాయణ (జర్జాపుపేట) పొట్నూరు సూర్యనారాయణ (పాండ్రంగి) తోట సింహాచలం (మధుపేట) కామిమెరక సూర్యనారాయణ (గరికవలస) ఎడ్ల వెంకునాయుడు (కలవచర్ల) రాగోలు అప్పలరెడ్డి (సకినవెట్టిలి) జమ్ము తాటినాయుడు (గుషాని) బోడసింగి సత్యనారాయణ (గుర్ల) మజ్జి సూరినాయుడు (రాగోలు) గుడివాడ అప్పలసూరి (తమ్మాపురం) చందక రాములు (ఆనందపురం) బుర్లే రాము నాయుడు (సీతారాముని పేట) అందాల సత్యం (పొమ్మి) పూసర్ల వెంకట నారాయణరావు (సాటవాడ) గెదెంగు రునాయుడు (ఆత్మరాముని అగ్రహారం) గోవింద రామానుజాచార్యస్వామి (రామతీర్థం) మూపాల రాముసాయుడు (డామరసింగి) సాలూరి మహాలక్ష్మి నాయుడు (తంగుదుబిల్లి) నెట్ట స్వామినాయుడు (బిల్లవలస) చింతపల్లి గురునాయుడు (కేరటం) పాకాలపతి నారాయణగజపతిరాజు (బొందపల్లి) కొట్టూరు అప్పమ్మ (పేరసం) సూర్యనారాయణ (పెకిరెడ్డి), యస్.వి.వి. రామరాజు (కొండవంగర) బెల్లాన అప్పలనాయుడు (షెరవపేట) పొలపు సత్యం (చలివాడ) పొట్నూరి సూరినాయుడు (నాగళ్ళవలస) పెన సూర్యనారాయణరాజు (చోడవరం) సువ్వాని రామానాయుడు (నెల్లిమర్ల) రామారావు (రామాపల్లి) సుందరమ్మ (సాలిపి సోమరాజుపేట) సత్యం (గరిక అగ్రహారం) కృష్ణనాయుడు (వెల్లాపురం) సూర్యనారాయణరాజు (కొల్లం)

జొన్నపాడులో

కృష్ణాజిల్లా గుడివాడ పంచాయతీ సమితిలో జొన్నపాడు పంచాయతీకి సర్పంచ్‌గా శ్రీమతిరెడ్డి వన్నెళారెడ్డి. ఉపసర్పంచ్‌గా శ్రీమంజాల రెడ్డియ్య ఎన్నికైనారు.

పోడూరు సమితి ఎన్నికల్లో మంత్రి శ్రీ పెరుమాళ్ళు జోక్యం

పోడూరు, జూన్ 24

పశ్చిమ గోదావరిజిల్లా పోడూరు సమితి అధ్యక్షుడిగా తాను ఆశీర్వదించిన వారే అధ్యక్షులుకావాలనేపట్టుదలతోమంత్రిశ్రీ పెరుమాళ్ళు జూన్ 8వ తేదీ నుండి 18వ తేదీ వరకు పాలకొల్లులో మకాంవేసి, పంచాయతీసర్పంచులను బెదిరించుతూ. వెర్రెత్తిన గ్రాంట్లు తాను చెప్పిన వారికే ఇస్తానని చెప్పుచున్నట్లు తెలుస్తున్నది.

పూర్వం పూలపల్లి సమితి అధ్యక్షులైన శ్రీ తిరుపతిరాజు సుగర్ కేన్ రోడ్ల నిర్మాణంకోసు తదితర గ్రాంట్లుకంట్రాక్టులతో పాటు పూలపల్లి సిండికేట్ గ్రూపుకె అత్యధిక భాగం కేటాయించి వాళ్ళ అనుయాయులే సర్వం స్వాహా చేసేటట్లు చూచారని అందుచే పూలపల్లి సిండికేట్ అభ్యర్థి అయిన శ్రీ అల్లూరి తిరుపతిరాజు కాకుండా ఎవరైనా ఏకగ్రీవంగా ఎన్నిక అవకాశం ఉన్నదని మెజారిటీ సర్పంచ్‌లు ఎంత చెప్పినా వినకుండా ఆయనే సమితి అధ్యక్షుడు కావాలని పట్టుదలతో పాలక సమావేశాలకు పోవడమే గ్రామ సర్పంచ్‌లమీద అన్ని విధాల వత్తిడి తెస్తూ ఉన్నట్టు అందరికి తెలిసిన విషయమే

శ్రీ తిరుపతిరాజు సమితి అధ్యక్షులైతే పూలపల్లి సిండికేటుకు అదుపు ఆజ్ఞల ఉందనీ సమితి నిధులను అన్నీ దుర్వినియోగం చేస్తారని పూర్వం అనుభవం దృష్ట్యా 33 గ్గురు గ్రామ సర్పంచ్‌లు సమావేశమై లంకలకోడేరు సర్పంచ్ శ్రీ అల్లూరి సత్యనారాయణరాజు సమితి అధ్యక్షుడుగా ఎన్నుకోవాలని నిర్ణయించారు.

యిలా నిర్ణయం చేయుటలో అన్నిపార్టీలు యీ నిర్ణయం చేయుటలో ప్రధానోద్దేశం సమితి పూలపల్లి సిండికేటు కబంధహస్తాలలో పడనివ్వకూడదని, మంత్రి శ్రీ దాసరి పెరుమాళ్ళుగారికి యిసేవరకు పూలపల్లి సిండికేటుతో వైరుధ్యం ఉండేది. అమాంతంగా ఈ సమితి ఎన్నికలలో ఐక్యమై పోవడం అనేక అపోహలను దారితీస్తున్నది.

పూలపల్లి సిండికేటును ఓడించాలని పట్టుదలచూపి సంతకంచేసిన వరుసవున్న పెద్దమనిషి రెండు రోజులలో పూలపల్లి సిండికేటు గ్రూపు సమావేశంలో శ్రీ తిరుపతి రాజుగారినే గెలిపించాలని ప్రమాణాలు చేశాడని రూఢిగా తెలుస్తున్నది. దీని లోగుట్టు ఏమిటా అని ప్రజలు పలు విధాల ఊహిస్తున్నారు.

మతతత్వం

(4 వ పేజీ తరువాయి)

పద్ధతిలోనే, జనసంఘ్, ఆర్. యస్. యస్. లు మతసంబంధమైన పోరాటాలను కొనసాగిస్తున్నాయి. కమ్యూనిస్టుల రక్తం చవి చూడాలనడం కూడా ఆ పుస్తకంలో భాగమే

"మతతత్వానికి వ్యతిరేకంగా పోరాడాలి"

మతతత్వంపై ఎ. ఐ. సి. సి. యీ క్రింది తీర్మానం చేసింది:

"మనం పైనవాళ్ళనుఎదుర్కోవాల్సిందే. ఆ నవాళ్ళను సంకుచిత పార్టీ దృక్పథంతో చూడరాదు. దుష్టశక్తులు అన్నీ కూటమిగా ఏర్పడినప్పుడు మన సమాజంలోని మంచి, ఓప్పుగల నాగరికశక్తులన్నీ ఏకమై ఆ ప్రమాదాన్ని ఎదుర్కోవాలి" అత్యంత ప్రధానమైన ఈ కర్తవ్య నిర్వహణకు దేశంలోని అన్ని లౌకికశక్తులు తమ సహకారం అందజేయవలసిందిగా" ఆ తీర్మానంలో విజ్ఞప్తి చేశారు.

మతతత్వ శక్తులకు వ్యతిరేకంగా జరిపే యీ పోరాటాన్ని నూతన స్థాయికి తీసుకుపోవాలి ప్రభుత్వాధికారం కాంగ్రెసు చేతిలో వున్నప్పటికీ, అవసరమైన నాయకత్వం యిచ్చినట్లయితే, వేలాది కాంగ్రెసు కార్యకర్తలు మతతత్వ వ్యతిరేక పోరాటంలోకి దిగడానికి వెనుకాడరు. కాని పాలకపార్టీలో, అనేకమంది మతతత్వ శక్తులు కూడా వున్న విషయాన్ని దృష్టిలో వుంచుకోవాలి.

పాలక కాంగ్రెసులో యిప్పటికే వున్న రాజకీయ శకులను, మతతత్వానికి, మితవాద అభివృద్ధి నిరోధక శక్తులకు వ్యతిరేకంగా క్రియాశీలమైన కార్యాచరణలో సమీకరించినట్లయితే వాస్తవంగానే అది మహత్తరమైన సంఘటన కాగలదు. ఆ పోరాటాన్ని మతతత్వానికి వ్యతిరేకంగా, విశాలమైన క్రియాశీలమైన జాతీయ, వెల్లువగా రూపొందించేందుకు. కాంగ్రెసు వెలుపల వున్న అతివాద, ప్రజాస్వామిక శక్తులు ఆ పోరాటంలో చేరతాయి.

జనసంఘ్, ఆర్. యస్. యస్. తదితర మతతత్వ సంస్థలకు వ్యతిరేకంగా నిర్ణాయకమైన పోరాటంలోకి వచ్చేందుకు వీలుగా ఆ లౌకిక శక్తుల సంయుక్త సంఘటనను నిర్మించడం నేటి ప్రధాన కర్తవ్యం. ఈ మార్గంనే పాలక కాంగ్రెసును ఎ. ఐ. సి. సి. తీర్మానం, ఆదేశిస్తోం

తన నాయకత్వం క్రింద వున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు నిర్దిష్టమైన చర్యలు తీసుకోవలసిందిగా కనీసం అవసరమైన ఆదేశాలను ఏ. ఐ. సి. సి ఇవ్వాలని ఆశిస్తున్నారు. కాని మతతత్వానికి వ్యతిరేక పోరాటంలో ప్రభుత్వం పూర్తిగా తప్పటడుగు వేసింది. మతతత్వానికి వ్యతిరేకంగా యుద్ధంచేస్తున్నట్లు ప్రభుత్వం ప్రకటించాలి ఆ ప్రమాదాన్ని యుద్ధ పద్ధతిలోనే ఎదుర్కోవాలి. ఈ సమస్యపై నిర్దిష్టమైన చర్యలు తీసుకోవాలి.

జనసంఘ్ ఆర్. ఎస్. ఎస్. తదితర మత తత్వ పార్టీలు శక్తులుచేసే సవాలును ఎదుర్కోవడమే పాలకపార్టీకి నేటి అగ్నిపరీక్ష. ఈ సందర్భంలో సిద్ధాంతం, రాజకీయ పోరాటం అత్యంత ప్రధానమైనదే కాని ప్రభుత్వం, ప్రభుత్వ యంత్రాంగం తప్పనిసరిగా కొనసాగించవలసిన కర్తవ్యాలని అవి ప్రత్యామ్నాయంకావు.

చింతలపాలెం పంచాయతీ ఎన్నికల్లో అక్రమ పద్ధతులు

కాంగ్రెస్ శాసనసభ్యుడు శ్రీ నిమ్మల రాములు ముఠాచే ఓటర్లపై దాడి

విజయపురి, జూన్ 24

నల్లగొండజిల్లా నెల్లికల్లు - చింతలపాలెం పంచాయతీ ఎన్నికలు జూన్ 13 వ తేదీన జరిగాయి. కాని ఈ ఎన్నికలలో స్థానిక కాంగ్రెసు, శాసన సభ్యుడు శ్రీ నిమ్మల రాములు అనేక దౌర్జన్యాలను, అక్రమ పద్ధతులను అనుసరించి చింతలపాలెం 8 వ వార్డులో తమ అభ్యర్థిని గెలిపించుకున్నారు.

ఈ పంచాయతీలో ఇంతవరకు పెత్తనం చెలాయించిన కాంగ్రెసు శాసన సభ్యుడు శ్రీ నిమ్మల రాములు ముఠా ప్రజల అభిమానానికి దూరమైంది.

అందువలన ఏవిధంగా నైనాసరే జనాన్ని హడలగొట్టి లొంగదీసుకోవాలని పూనుకున్నారు.

ప్లాను ప్రకారం సారా జాడీలు, డబ్బు తెంపులేకుండా ముమ్మరంగా సప్లయిచేశారు. గూండాలను విపరీతంగా వుపయోగించారు. ప్రజలపై పగబట్టుకొని దాడులు చేయించారు.

ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి తన జేబులో బొమ్మ అన్నట్లు, తన మాటవిన్న పోలీసు అధికార్లను బదిలీ చేయిస్తూ అధికార బలాన్ని తన ముఠా ప్రయోజనాలకు శ్రీ నిమ్మల రాములు వినియోగించుకున్నారు.

ఈలాంటి వాతావరణంలో ఎన్నికలు జరిగాయి. చింతలపాలెంలో శ్రీ నిమ్మల రాములు గ్యాంగు మేనెల 29 వ తేదీ తెల్లవారుఝామున పేద ప్రజల యిండ్లమీద దాడిచేసి నిద్రపోతున్న వారిని పడకలమీదనే పడేసికొట్టారు. చాలమందికి తలలు పగిలాయి. చేతులు విరగాయి.

వాస్తవాన్ని గుర్తించి డి. యస్. పి. రిజర్వు పోలీసులను పంపారు. జర్పెలు, గొడ్డళ్ళు, కర్రలతో గూండాలు పట్టుబడ్డారు. కాని వెంటనే శ్రీ నిమ్మల రాములు జీపులో వచ్చి పోలీసులను దబాయించి గూండాలను వదలిపెట్టించారు.

జూన్ 8 వ తేదీ శ్రీ నిమ్మల రాములు గోడుమడక పోయి ఓటర్లను పోలింగుకు వెళ్ళవద్దని హెచ్చరించారు.

అలాచేస్తే సర్కారువద్దనుండి జతఎడ్లను యిప్పిస్తానని చెప్పారు, "గత పదేండ్లనుండి ఎన్ని ఎడ్లు యిప్పించారని ఒకరైతు అడిగాడు. అందుకు శ్రీ నిమ్మల రాములు కోపగించుకున్నారు.

జూన్ 10 వ తేదీ శ్రీ నిమ్మల రాములుకు చెందిన గూండాలలో ఒకరైన శ్రీ లద్దయ్య శ్రీ ఈదుముల చినరాములును బజారులో నిలవేసి తమ అన్నలు అమ్మిఅయినా సరే శ్రీ చిన రాములు అనే వ్యక్తిని చంపి కేసులేకుండా చేసుకుంటామని బెదిరించారు. గోడుమడక ఓటర్లు ఓటు వేయడానికొస్తే ప్రాణాలు తీస్తామని శపథంచేశారు. ఈ విషయమై అప్పుడే గ్రామ పటేలు ద్వారా రిపోర్టు చేయబడింది.

ఇలాంటి భీభత్స పరిస్థితులున్నా 13 వ తేదీ పంచాయతీ ఎన్నికలకు చింతలపాలెం పోలింగు కేంద్రానికి ఇద్దరు పోలీసులను మాత్రమే పంపారు. గూండాలు దాడి చేసేందుకు వీలుగా పాలకవర్గం పోలీసులను పంపేందుకు నిరాకరించింది.

చింతలపాలెం 8 వ వార్డులో పేదప్రజల తరఫున శ్రీ దాసావు కపూరా పోటీ చేశారు. ఈ వార్డులో గోడుమడక ఓటర్లు కలుపుకొని శ్రీ కపూరావు సుమారు 150 ఓట్లు వున్నాయి. శ్రీ నిమ్మల రాములు ముఠా అభ్యర్థికి వాస్తవానికి 76 ఓట్లు మాత్రమే వున్నాయి

ఉదయం 9 గంటలకు ముసుపే శ్రీ కపూరావు చెందిన ఓటర్లు 78 మంది ఓటు చేశారు. గోడుమడక ఓటర్ల కోసం ఎదురు చూస్తున్నారు. అప్పటిదాకా నిమ్మల రాములు అభ్యర్థికి ఒక ఓటు కూడా పడలేదు. ఆ అభ్యర్థి గోడుమడక ఓటర్ల మీద దాడి ఏర్పాట్లలో మునిగివున్నాడు.

గోడుమడక నుండి సుమారు 50 మంది ఓటర్లు స్త్రీలు చంటిపిల్లల్లో పురుషుల వెంబడి పోలింగు కోసం చింతలపాలెం వస్తున్నారు. ఇంతలో హఠాత్తుగా శ్రీ నిమ్మల రాములు రౌడీ ముఠా దారి కాచి వారిపై బడ్డారు. ఆ ఓటర్ల వెంట వస్తున్న శ్రీ కపూరావని హత్య చేయడానికి యత్నించారు. కాని ఓటర్లు ప్రతిఘటన ఫలితంగా శ్రీ కపూరా రక్షింపబడ్డారు. ఇంతలో చింతలపాలెంలో కాచుకొనివున్న అదనపు గూండాల గుంపును వదలిపెట్టారు. గూండాల గుంపు ఓటర్లపై బడ్డారు. సారా కైపుపోవున్న గూండాలు విపరీతంగా అమానుషంగా దాదా స్త్రీలు, వృద్ధులు అక్కడికక్కడే పడిపోయారు. ఓటర్లు చెదిరిపోయారు. గత్యంతరం లేక ఓటర్లు ఓటు చేయకనే వెనక్కు తిరిగి వెళ్ళారు

గోడుమడక ఓటర్ల మీద గూండాలు దాడి చేస్తున్నారన్నవార్త హఠాత్తుగాని పోలింగు బూతులనువిడిచిపెట్టి అందరు అటు వైపున వెళ్ళారు. ఈ కిరాతక దాడిని గురించి ఎన్నికల అధికారికి రిపోర్టుచేసి - ఓటింగు ఆపుచేయమనికోరితే ఆయన అంగీకరించలేదు.

ఈ అదనులోనే ఓటర్లు అవిడిలో వుండగానే-ఆపెట్లతో ఓట్లు వేయించడం జరిగింది అప్పటికి 12 గంటలైంది. సీళ్ళు లేకుండానే పెట్టెలు తీసుకెళ్ళారు.

ఓట్లు లెక్కించి శ్రీ నిమ్మల రాములు ముఠా అభ్యర్థికి 92 ఓట్లు. శ్రీ కపూరావుకు 78 ఓట్లు వచ్చినట్లు ప్రకటించబడింది.

అక్రమంగాజరిగిన ఈ ఎన్నికలు రద్దుపర్చాలని తిరిగి చింతలపాలెంలో ఎన్నికలు జరిపించాలని ప్రజలు కోరుతున్నారు.

పంథిని గ్రామంలో భూస్వాముల దాడి

వరంగల్, జూన్ 24

శ్రీ పిన్నింటి జగ్గారావు ఆయన రౌడీ ముఠా శ్రీయుతులు కుక్కల కొమరయ్య, నారాయణరావు, తక్కెళ్ళపల్లి వెంకటేశ్వరరావు, కళ్ళెపు సాంబయ్య, బత్తిని నరసయ్య, మైదిపల్లి ఉప్పలయ్య, ఉప్పారి ఉప్పలయ్య, ఇజ్జగిరి వెంకటయ్య పంథిని గ్రామం హరిజనవాడపై ఈ నెల 17 వ తేదీ రాత్రి 8 గంటలకు దాడి చేశారు, ఈ గ్రామం వరంగల్ తాలూకాలో గలదు. వీరు శ్రీ ముంజా వెంకయ్యపై దాడిచేసి అతన్ని కొట్టారు. శ్రీ ఉప్పారి ఉప్పలయ్య శ్రీ వెంకయ్య ముఖంపై కొట్టారు

ఈ రౌడీ ముఠా లాఠీలచే అతను తీవ్రంగా గాయపడ్డాడు. అతను చనిపోయాడని ఈ రౌడీ ముఠా భావించి వదిలిపెట్టి వెళ్ళింది. ప్రస్తుతం ఇతను వర్ధన్నపేట ఆసుపత్రిలో వున్నాడు. అతని పరిస్థితి ప్రమాదకరంగా వుంది.

అంతేగాక లాపాకసాయిలు యింటిపై కూడా ఈ ముఠా దాడిచేసింది. అతనియిల్లు తగులబెట్టేందుకు ప్రయత్నించారు. అదృష్ట వశాత్తు కొంతభాగం కాలిపోయిన తర్వాత గుర్తించబడింది

మరునటి రోజు శ్రీ సాయిలును పెత్తందారు మాధవరావు యింటికి తీసుకుపోయారు. అక్కడ అతన్ని లాఠీలతో చితక కొట్టారు. ఈ అమానుష కాండతో శ్రీయుతులు చలపతిరావు నారాయణరావు, కుక్కల కొమరయ్య, బత్తిని నరసయ్య, కల్లెపు సాంబయ్య, గుర్రం వీరాస్వామి, బొంపెల్లి నరసయ్య పాల్గొన్నారు.

కమ్యూనిస్టుపార్టీ నుండి రాజీనామా చేయమని శ్రీ సాయిలును నిర్బంధించారు బెదిరించారు.

ఆ రోజు మధ్యాహ్నం 12 గంటల ప్రాంతంలో ఈ రౌడీముఠా శ్రీ తిరుమలరావును పట్టుకొని మాధవరావు ఇంటికి తీసుకుపోయారు, అతన్ని కూడా తీవ్రంగా కొట్టారు.

జూన్ 18 వ తేదీ సాయంత్రం 3 గంటలకు పోలీసులు పంథిని గ్రామం వచ్చి తిరుమలరావును, సమ్మెట మల్లయ్యను, చట్ట ఐక్కయ్యను అరెస్టు చేశారు. రౌడీ గ్యాంగును అరెస్టు చేయాల్సినదానికి బదులు పెత్తందారు రౌడీ ముఠాచే, దెబ్బలుతిన్న వారినే అరెస్టు చేసి వర్ధన్నపేట పోలీసు స్టేషన్‌కు తీసుకుపోయారు.

శ్రీయుతులు తిక్కలరావును, జిర్రా సాయిలును, సమ్మెట మల్లయ్యను మరి కొందరిని పంథిని గ్రామంలో జరిగిన దహనం కేసులో ఇరికించాలని పోలీసులు ప్రయత్నిస్తున్నారు.

గ్రామంలో శాంతి భద్రతలు నశించాయి. జగ్గారావు అతని ముఠా క్రూరంగా కమ్యూనిస్టుపార్టీ సభ్యులను కొడుతున్నారు. ఈ ముఠా వీధుల్లో స్వైర విహారంచేస్తూ తమ ప్రత్యర్థులను చితకబాదుతున్నారు.

కమ్యూనిస్టుపార్టీ సభ్యులు బలవంతంగా ఇల్లు వదిలిపెట్టి వెళ్ళిపోవాల్సి వస్తున్నది. ఈ విషయాలంతా వరంగల్ పోలీసు సూపరింటెండెంటుకు తెలియపర్చబడింది.

గోపాలరావు ఖండన

పంథిని గ్రామంలో కమ్యూనిస్టుపార్టీ సభ్యులను అరెస్టుచేసినందుకు జిల్లా కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ కొండపల్లి గోపాలరావు ఖండించారు. వారిని వెంటనే విడుదల చేయాల్సినదిగా ఆయన కోరారు.

పంథిని గ్రామంలో కుప్పలు తగులబెట్టబడ్డ చర్యతో కమ్యూనిస్టుపార్టీకి ఏలాంటి సంబంధంలేదని ఆయన తన ప్రకటనలో తెలిపారు.

వర్ధన్నపేట సబ్ ఇన్‌స్పెక్టర్ శ్రీ నరసింహారెడ్డి కమ్యూనిస్టు వ్యతిరేక ధర్మలను శ్రీ గోపాలరావు ఖండించారు.

పంథిని, పెరికేడు సంఘటనల్లో పై అధికారులు విచారించి వెంటనే తగు చర్యలు తీసుకోవాలని ఆయనకోరారు. ఆ ప్రాంతంలో శాంతి భద్రతలను కాపాడవలసినదిగా ఆయన ప్రకటనలో కోరారు.

పెరికేడు గ్రామంలో పెత్తందార్ల దాడి

వరంగల్, జూన్ 24

వరంగల్‌జిల్లా పెరికేడు గ్రామంలో గ్రామ కమ్యూనిస్టు కార్యకర్త శ్రీ అప్పుల ఎల్లయ్య ఇంటిపై యీ నెల 17 వ తేదీన ఆ గ్రామసర్పంచ్ స్వామి ఎడ్లపల్లి భూపయ్య, మాజీ పట్వారీ తక్కెళ్ళపల్లి వెంకట రామారావు, పోలీసుపటేల్ అన్నోజు లింగమూర్తి దాడిచేసి, తీవ్రంగాకొట్టి, నోటికి వచ్చినట్లు తిట్టారు తర్వాత పైముఠా గ్రామంలోని కమ్యూనిస్టుపార్టీ సభ్యుల, స్థానికశాఖకార్యదర్శి శ్రీ గడ్డం వెంకయ్యగార్ల ఇళ్ళకు వెళ్ళి బెదిరించారు. శ్రీయుతులు ఓగా రామస్వామి, కన్నోజు రాజమౌళి ఆచారి, పసేదుల రాజయ్య, గారె కొమురయ్య, నాగరబోయిన గట్టయ్య, బంది సోమయ్య ప్రభృతులు పంచాయతీ ఎన్నికలలో పోటీచేశారు.

గత మేనెల 31 వ తేదీన కమ్యూనిస్టు కార్యకర్త శ్రీ కన్నోజు రాజమౌళి ఆచారి యింటిపై పైముఠా దాడిచేసి బెదిరించారు.

పరిస్థితి యిలా వుండగా, వర్ధన్నపేట సబిన్‌స్పెక్టరు కమ్యూనిస్టుపార్టీ సభ్యులు శ్రీయుతులు ఓగ రామస్వామి, సాయిల్, దుబిశెట్టి రాజయ్య, అల్లా రామయ్యలనుయీనెల 4 వ తేదీన అరెస్టుచేసి, పోలీసు కస్టడీలో తీవ్రంగా కొట్టారు. వీరికి మోకాళ్ళమీద, మోచేతులపైన తీవ్రంగా గాయాలు తగిలాయి. కాని నేరస్థులపై సబిన్‌స్పెక్టర్ ఎట్టి చర్య తీసుకోలేదు.

వర్ధన్నపేట సబ్ఇన్‌స్పెక్టరు నరసింహారెడ్డి నేరస్థులను కాపాడుతూ, పెరికేడు సర్పంచ్ భూపయ్య, కొమ్ముకాస్తున్నట్లు స్పష్టం అవుతోంది. ఈ సబిన్‌స్పెక్టరు కమ్యూనిస్టు వ్యతిరేకతతో, చట్టవిరుద్ధంగా ఈ ప్రాంతంలో నియంతవలె వ్యవహరిస్తున్నాడు. పెత్తందార్లకు వ్యతిరేకంగా పోరాడే పేదలకు యీ పోలీసు సబిన్‌స్పెక్టరు వల్ల యీ ప్రాంతంలో భద్రత లేకుండా పోయింది. ఈ ప్రాంతంలో శాంతి భద్రతల రక్షణకు తక్షణచర్యతీసుకోవాలనీ, యిక్కడ జరుగుతున్న ఘటనలను ఉన్నతాధికారులచే విచారణ చేయించి తక్షణచర్య తీసుకోవలసిందిగా ప్రజలు కోరుతున్నారు.

రేడియో

శుక్రవారం జూన్ 26

శక 1892 ★ ఆషాఢ - 5

విజయవాడ

357.1 మీ (840 కిలోసై)

ఉదయం : 6.00 వందేమాతరం, -శుభోదయం,ప్రసారవిశేషాలు; 6.10 భక్తి రంజని; 6.40 ఆం.వా: 6.45 సూక్తిముక్తావళి: 6.50 పొలం పనులు; 7.00 తె. వా; 7.15 గాంధీ మార్గము: 7 40 ఎస్. పి. ఆర్. విరల్ రావు; 8.00 హిం. వా: 8.15 ఆం.వా: 8.30 యువభారతి; 9.00 హై. వలె; 9.30 ప్రసారసమాప్తి.

మధ్యాహ్నం : 11.45 చిత్రతరంగిణి: 12.00 పి. మునిరామయ్య వయొలిన్; 12.30 కార్మికుల కార్యక్రమం: 1.00 తరుణీమండలి స్త్రీల కార్యక్రమం కస్తీరు నాటిక; 1.30 ఆం. వా: 1.40 పసిడి పంటలు; 1.50 తె. వా: 2.00 వాతావరణసూచన: 2.01 ఎస్ పి. ఆర్. విరల్‌రావు; 2 30 ప్రసార సమాప్తి.

సాయంత్రం : 5.30 పి. మునిరామయ్య వయొలిన్: 5.55 స్థానిక ప్రకటనలు; 6.00 ఆం. వా: 6.05 ప్రాం. వా: 6.15 లలిత సంగీతం; 6.25 వ్యవసాయదారులకు వార్తా ప్రసారం; 6.30 చిత్రతరంగిణి; 7.00 తె. వా: 7.15 పంటసీమలు; 7.45 హై. రిలే; 8.15 ప్రత్యేక కార్యక్రమము: 8 30 వాద్య బృందం; 8.45 హిం, వా; 9.00 ఆం. వా: 9.15 కలిసి బతుకుదాం రూపకం: 9 30 హై. రిలే 10.30 ఆం. వా: 10.35 జన గణ మన - ప్రసార సమాప్తి.

హైదరాబాద్ (ఎ)

405.4 మీ. (740 కిలో సై.)

62.50 మీ (4800 కిలో సై)

ఉదయం : 6.25 వందేమాతరం; 6.30 భక్తిరంజని: 7.00 తె. వా: 7.15 గాంధీ మార్గము 7.40 స్వరవల్లరి; 7.45 స్తుతిమాల; 7.55 సూక్తిముక్తావళి: 8.00 హిం. వా: 8.15 ఆం. వా: 8.30 యువభారతి 9.00 జె. విజయలక్ష్మి గాత్రం: 9.30 వాతావరణ సూచన. ప్రసార సమాప్తి.

మధ్యాహ్నం : 12.20 హిందీ పాఠము 12.30 కార్మికుల కార్యక్రమము: 1.00 తరుణీమండలి స్త్రీల కార్యక్రమము: 1.30 ఆం. వా: 1.40 చిత్రసీమ: 1.50 తె. వా: 2.00 వాతావరణ సూచన, ప్రసారసమాప్తి.

సాయంత్రం : 5.55 ప్రసార విశేషాలు. 6.00 ఆం. వా: 6.05 ప్రాంతీయ వార్తలు: 6.15 ఉ. వా: (హైదరాబాద్ - కడపలు మాత్రమే) 6.25 వ్యవసాయదారులకు వార్తా ప్రసారం; 6.30 గ్రామస్థుల గోష్ఠి: 7.00; తె. వా: 7.15 కుటుంబనియంత్రణపై కార్యక్రమము: 7.30 చిత్రసీమ: 7 45 యువభారతి: 8.15 జె విజయలక్ష్మి గాత్రం: 8.45 లలిత సంగీతం: 8.45 హిం. వా: (కడప, విశాఖపట్టణాలకు మాత్రము): 9.00 ఆం. వా: 9.15 జాతీయ సమ్మేళనం: 9.30 ఆకెళ్ళ మల్లికార్జున శర్మ వయొలిన్: 10.30 ఆం. వా: 10.35 వాతావరణసూచన, జన గణ మన - సమాప్తి.

కడప

333.3 మీ. (900 కిలో సై.)

సా॥ 5.55 నుండి రాత్రి 10.35 వరకు
శనివారములు మాత్రము
సా॥ 5.55 నుండి 11.05 వరకు

విశాఖపట్నం

322.6 మీ. (930 కిలో సై.)

సా॥ 5.55 నుండి రాత్రి 10.35 వరకు.

హైదరాబాద్ (బి)

217.4 మీ. (1380 కిలో సై.)

ఉదయం : 6.30 వందేమాతరం; 6.40 ఆం. వా: 6.45 సుగమ సంగీత్: 7.00 శంకరరావు, సితార్: 7.30 ప్రసారం సమాప్తి.

మధ్యాహ్నం: 2.00 శాస్త్రీయ సంగీత్: ఉ. వా: 2.20 విజయ విద్యాంసులు : 2.30 శంకరరావు సితార్: 3.00 ప్రసార సమాప్తి.

8.00 మరాటీ కార్యక్రమం: 8 30 సుగమ సంగీత్: హిం. వా: 9.00 చిత్రపట సే: 9.15 ఉ.వా: 9.30 ఉర్దూలో కార్యక్రమం: 10.00 శంకరరావు సితార్: 10.30 జనగణమన, ప్రసార సమాప్తి.

మద్రాసు - (బి)

211.3 మీ. (1420 కిలో సై.)

ఉదయం : 6.55 వందేమాతరం,మంగళధ్వని: 7.15 అంజలి సంగీతం, 7.30 ఇశైకోవై: 8.00 హిం. వా: 8.15 ఆం: వా: 8.30 ప్రసార సమాప్తి.

211.3 (1420 కిలో సై)

మధ్యాహ్నం : 1.00 పాశ్చాత్య సంగీతం: 1.30 ఆం. వా: 1.40 వాద్యగోష్ఠి: 1.50 తె. వా: 2.00 ప్రసార సమాప్తి.

211.3 మీ. (1430 కిలో సై.)

సాయంత్రం : 5.30 పాశ్చాత్య సంగీతం: 6.00 ఆం. వా: 6.05 కార్యక్రమ వివరణ: 6.15 వాద్యసంగీతం: 6.30 పద్యపఠనం: 7.00 తె. వా: 7.15 చిత్రగానం: 7.45 మధురై బి. ఎ. రామమూర్తి: 8.15 అంజలి 8 30 వాద్య సంగీతం: 8 45 హిం. వా: 9.00 ఆం. వా: 9.15 స్పాట్ లైట్: 9.30 పాశ్చాత్యసంగీతం: 10 30 ఆం. వా: 10.35 వాతావరణ సూచన. జనగణమన - ప్రసార సమాప్తి.

మొదటినుండి ఎరువులు వాడటానికి యిష్టపడని చలమయ్య, ఒకసారి గ్రోమోర్ వాడి అదనపు రొఖ్ఖం సంపాదించి, ప్రతి పైరుకు గ్రోమోర్ వాడటం మొదలు పెట్టాడు.

ఎందుకో తెలుసా?

ఏటేటా పైర్లు పండించడం వలన భూమిలో తరిగే పోషక పదార్థాలు తిరిగి భర్తీ చేయక పోతే దిగుబడి తగ్గుతుంది. గ్రోమోర్ ఎరువులు, అమోనియా రూపంతో అందే నత్రజని, అంతా నీటిలో కరిగే భాస్వరామ్లం, సమానంగా ఎక్కువగా కలిగి వుంటంచేత పైరకు పూర్తి పోషణనిస్తాయి. గ్రోమోర్ ఎరువులు వరి, చెఱకు, జొన్న, మిరప—అన్ని పైర్లకు తప్పక వాడి ఎక్కువ పండించండి.

GROMOR
AMMONIUM PHOSPHATE
28-28-0
GROSS 50 KG
NET 49 KG
కోరమాండల్ ఫెర్టిలైజర్స్ లిమిటెడ్
విశాఖపట్నము

గ్రోమోర్ ఎరువులు గుల్ల గుల్లగా వుంటం వల్ల, చల్లడానికి, మొక్క మొక్కకు వేయడానికి, గొఱ్ఱుతో వేయడానికి వీలుగా వుంటాయి. గ్రోమోర్ 22-22-11 లోని పొటాషు కూడా నీటిలో పూర్తిగా కరుగుతుంది.

గ్రోమోర్ ఎరువులకయ్యే ప్రతి రూపాయి ఖర్చుకూ కనీసం మూడురెట్లు లాభం వస్తుంది. ఇకనుంచీ ఎరువు అని అడక్కండి, గ్రోమోర్ అనే అడగండి.

గ్రోమోర్ అమోనియం ఫాస్ఫేట్ 28-28-0
గ్రోమోర్ అమోనియం ఫాస్ఫేట్ 20-20-0
గ్రోమోర్ యన్.పి.కె. 22-22-11
గ్రోమోర్ యూరియా 46-0-0

coromandel gromor కోరమాండల్ ఫెర్టిలైజర్స్

చేనుకు చేవ, రైతుకు రొఖ్ఖం చేకూర్చుటలో పెట్టింది పేరు—

గ్రోమోర్

గ్రోమోర్ ఎరువుల వ్యాపార వివరములకు సంప్రదించండి:
ప్రధాన పంపిణీదారులు ఇ.ఐ.డి. ప్యారీ లిమిటెడ్, 66 రాష్ట్రపతి రోడ్, సికింద్రాబాద్

AIYARS-CF-30 Tel

విశాలాంధ్ర

1970 జూన్ 25 గురువారం

చిట్ ఫండ్ కంపెనీల 'చిద్విలాసం'!

ఆధునిక ప్రపంచంలో మోసాలకేమి తక్కువ. రౌతు మెత్తనయితే గుర్రం మూడుకాళ్ళతో నడిచిందట. అలాగే అసమర్థపాలనలో, అవకతవకలు, మోసాలు, దగాలు చోటు చేసుకోవడం తేలిక. ఈ నయవంచనలలో చిట్‌ఫండ్ కంపెనీల చిద్విలాసం ఒకటి.

కొందరు ఘరానా పెద్ద మనుషులు అద్దెభవనాలు, బాడుగ కార్లతో కొద్ది మొత్తం పెట్టుబడితో ఏదో ఒకపేర చిట్‌ఫండ్ కంపెనీ రిజిష్టర్ చేయించుకొంటారు. ముఖ్యమైన పట్టణాల్లో బ్రాంచీలు ఏర్పాటు చేస్తారు. సభ్యులను చేర్చుకొంటారు. నమ్మకం కలిగించేందుకు ఒకటి, రెండు మాసాలు, చీటీలుపాడిన వారికి డబ్బు యిస్తారు. తరువాత ప్రారంభం అవుతుంది దగా అంతా. కొన్నిమాసాలతరబడి పాటపాడినవారికి డబ్బుయివ్వరు. నిర్వాహకులే లాలూచీతో యెక్కువ మొత్తాలకు చీటీ పాడతారు. డబ్బు లక్షలకు చేరడంతో పరారీ కావడం పరిపాటవుతుంది.

ఇది దేశవ్యాపితంగా జరుగుతున్నది. అందుకే ఈ అఖిల భారత దగాకోరు వ్యాపారాన్ని ఉత్తరప్రదేశ్‌లాంటి రాష్ట్రాలు రద్దు చేయనున్నాయి.

ఈ కంపెనీలు చీటీలు నిర్వహించడమేగాకుండా ఉద్యోగాలు కూడా యిస్తామని, నిరుద్యోగులుగా తిరుగుతున్న అనేకమంది యువకుల దగ్గర అడ్వాన్సుగా వేలకువేలు వసూలు చేస్తున్నాయి.

విజయవాడలోని వి. టి. సి. నిర్వాహకులు దాదాపు 40 లక్షల రూపాయలు "స్వాహా"చేసినట్లు వదంతి. ఈ కంపెనీల మోసాలకు సామాన్యప్రజానీకం, వ్యాపారస్తులు గురి అవుతున్నారు. లక్షల రూపాయలు పోగొట్టుకుంటున్నారు.

ఈ వంచనలగురించి అనేకులు ప్రభుత్వానికి మెమోరాండాలుసమర్పించారు. ముఖ్యంగా యీ దగా కోస్తాజిల్లాలలో భారీ యెత్తున జరుగుతున్నదని ప్రభుత్వ ప్రతినిధి అంగీకరించారు. ఈ అవినీతి చర్యలను అదుపులో పెట్టడానికి త్వరలో చట్టంచేయనున్నట్లు ప్రకటించారు. తగు కట్టుదిట్టాలకై జిల్లా కలెక్టర్లకు ఆదేశాలిచ్చామని చెప్పారు.

అమాయకులైన జనసామాన్యం యీ మోసగాళ్ళ వలలో పడకుండా నివారించడం అత్యవసరం. ప్రభుత్వం ఇప్పటికైనా కళ్ళు తెరచి యీ అన్యాయం జరగకుండా చూడడం తన వంతు కర్తవ్యం.

దారి దోపిడీలాంటి యీ వంచనను అరికట్టేందుకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలి.

మతసంస్థలపై నిషేధం: లౌకిక ప్రజాస్వామ్య పరిరక్షణ

హైదరాబాద్ గోష్ఠిలో వక్తల డిమాండ్

హైదరాబాద్, జూన్ 23

సాంస్కృతిక స్వాతంత్ర్యంకోసం ఏర్పాటయిన ఆసియా అధ్యయన సంస్థ ఛాప్టర్ అఫ్ ఇండియన్ కమిటీ హైదరాబాద్‌శాఖ ఆధ్వర్యాన జరిగిన గోష్ఠిలో పలువురుమాట్లాడుతూ మతతత్వ సంస్థలపై నిషేధం, లౌకిక ప్రజాస్వామ్య పరిరక్షణను డిమాండ్ చేశారు.

భారత దేశంలో తీవ్రస్థాయిలో జరుగుతున్న మత కలహాలలో ఆర్థిక, రాజకీయ సాంస్కృతిక సమస్యలుకూడా కలిసివున్నాయని శ్రీ ఎస్. అన్నయ్య పేర్కొన్నారు.

సికింద్రాబాద్ ఆర్ట్స్ అండ్ సైన్సు కళాశాల ప్రిన్సిపాల్ శ్రీ పి. వి. రాజగోపాల్ అధ్యక్షతవహిస్తూ మత తత్వ సంస్థలను ప్రథమకర్తవ్యంగా నిషేధించటం అవసరమన్నారు.

తత్వశాస్త్రంలో రీడర్‌గావున్న డాక్టర్ ఆలం ఖుంద్‌మిరి చర్చలో పాల్గొంటూ ఆర్. ఎస్. ఎస్; జమియత్ ఇస్లామీ లాంటి హిందూ ముస్లిం మత తత్వ సంస్థలను వెంటనే నిషేధించాలన్నారు. దేశంలో మత తత్వం వ్యాపించబడుతున్నందుకు ప్రతి ముస్లిం, హిందూ సిగ్గుపడాలి అన్నారు.

అత్యవసర పరిస్థితిలో ప్రాథమిక హక్కులే రద్దుచేయబడుతున్నప్పుడు మత తత్వంలో ఎందుకు లేదు? అన్నారు డాక్టర్ ఆలం.

ప్రభుత్వ, పాలకవర్గ యంత్రాంగం చేత కాని తనమే మత పరస్పర అశాంతికి ప్రధాన కారణమని ప్రొఫెసర్ ఎం. వెంకటరంగయ్య విమర్శించారు.

ప్రజలలో ఆవేశాలను కలిగించే దుష్ట మత తత్వ సంస్థల నిషేధం అవసరమని ఉస్మానియా యూనివర్సిటీలో ఇంగ్లీషు శాఖ ప్రధాన అధ్యాపకుడు డాక్టర్ వి. లక్ష్మన్న కోరారు.

మతంపట్ల [illegible] విద్యార్థులు [illegible] చేస్తున్నారని [illegible] శ్రీ [illegible] అన్నారు

శ్రీ [illegible] మాట్లాడుతూ [illegible] లక్ష్యాలను మత [illegible] పేర్కొన్నారు.

'ఇన్సాఫ్' [illegible] శ్రీ [illegible] మాట్లాడుతూ ఫాసిస్టు ధోర

యుల పెత్తనిల్లి ప్రజాస్వామ్యంలోని అవకాశాలను దుర్వినియోగపరుస్తున్నాయని విమర్శించారు.

ఆయుర్వేద కళాశాల విద్యలోస్కూల్ ఫైనల్, మెట్రిక్‌వారికిఅవకాశం

విజయవాడ, జూన్ 24

ఆయుర్వేద కాలేజీల విద్యలో స్కూల్ ఫైనల్, మెట్రిక్ వారికి కూడా అవకాశం కల్పించవలసిందిగా విజయవాడ దేశీయ వైద్య సంఘ కార్యవర్గ సమావేశం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వాన్ని కోరింది. ఈ సమావేశం ఈ నెల 21 న శ్రీ కవిరాజ మోహన్ అధ్యక్షతన జరిగింది.

ఎ. బి. తరగతుల భేదం లేకుండా రూరల్ డిస్పెన్సరీలలో ఉద్యోగ అర్హత వుండాలని ఈ సమావేశం కోరింది.

ఇటీవలు ఆర్. ఎం. పి లను తొలగించి 'ఎ' తరగతివారిని వైద్యులుగా నియమించటం న్యాయం కాదని, తొలగించబడేవారిలో రెండు దశాబ్దాలుగా ఉద్యోగాలు చేస్తున్నవారు కూడా వున్నారని, వారిని నిరుద్యోగుల్ని చేయటం అక్రమమని ఈ సమావేశం తెలియజేసింది.

సంఘ ప్రధాన కార్యదర్శి శ్రీ ఆవనిగడ్డ నాగభూషణం నివేదిక సమర్పించారు.

పేద వైశ్య విద్యార్థులకు సాయం

గుంటూరు, జూన్ 24

శ్రీమతి చిట్టూరి రంగవల్లి తాయారమ్మ చారిటీస్ వారు ఏ యు సి; బి.ఎ, బి.ఎస్.సి, యితర పై తరగతుల చదువు వైశ్య పేద విద్యార్థులకు ధన సహాయం చేస్తారు.

అభ్యర్థులు దరఖాస్తులను బోర్డ్ ఆఫ్ ట్రస్టీ, చిట్టూరి రంగవల్లి తాయారమ్మ చారిటీస్, వైశ్యరోడ్, గుంటూరుకు పంపవలెను.

దేశానికి సవాలుగా తయారైన మతతత్వం

శ్రీ

భూపేష్ గుప్తా

స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత, యిన్ని సంవత్సరాల నుండీ మతతత్వం పెద్దు పెరిగిపోవడానికి కలగజేసిన అవకాశం, యిప్పుడు ప్రమాదస్థాయి దాటిపోయింది. ఈ మతతత్వానికి వ్యతిరేకంగా యిక్కడే యిప్పుడే పోరాడి, దాన్ని నిరాయుధం చేస్తేకాని, మొత్తం దేశం అంతటా పెద్ద యెత్తున మత కలహాలు చెలరేగకుండా చేయడం అసాధ్యమౌతుంది. దానికి ప్రత్యామ్నాయం మతపిశాచి కోరలకు భారతజాతి విరగగొట్టడం, లేదా యావత్తు జాతిపైన మతపిశాచి పెత్తనం సంపాదించడం జరుగుతుంది.

పరిస్థితి వైవిధ్యంగా వుంటే, ఇటీవల ఢిల్లీలో జరిగిన ఎ. ఐ. సి. సి. లో అనేకమంది ప్రతినిధులు "తుది వరకు పోరాడవలసిందే" అనే మనస్తత్వం వ్యక్తం చేసినారు. పశ్చిమ బెంగాల్ నుండి వచ్చిన కొందరు ప్రతినిధులు కమ్యూనిస్టు, వామపక్ష శక్తులపట్ల తీవ్ర కాలంగావున్న దురభిప్రాయాలనుండి బయటపడలేకపోవడం స్పష్టం అనివార్యంగా వుంది. మతతత్వం, ఫాసిజాలను ప్రమాదకరంగా భావించని కనుమరుగుపోయిన పై అభివృద్ధి నిరోధకులు మినహా, ఎ. ఐ. సి. సి. సమావేశంలో యావత్తూ, "అతివాద దుందుడుకు విధానం"పై కంటె మత తత్వంపై తీవ్రమైన విమర్శ చేశారు.

ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ తీవ్రమైన పదజాలంతో ఉద్రేకంగా మాట్లాడుతూ, మత తత్వ వ్యతిరేక భావాలు వ్యక్తం చేశారు.

అయితే ఆ సందర్భంలోనే నక్సలైట్లకు వ్యతిరేకంగా కూడా ఆమె ప్రసంగించడం జరిగింది.

"రెండు ప్రమాదాల" సిద్ధాంతం సరికాదు

అయితే, వాస్తవానికి, "అతివాద దుందుడుకు విధానాన్ని, మత తత్వంతో" సమానంగా విమర్శించవలసిన అవసరం లేదు. మతతత్వం, అతివాద దుందుడుకు విధానాలకు చెందిన ప్రధానమైన "రెండు ప్రమాదాలు" సిద్ధాంతం, జాతి ఐక్యతకు భారతదేశ లౌకిక విధానానికి, ప్రజాస్వామిక విధానాలకు, అంతే కాదు, నాగరిక జాతిగా భారతజాతి మనడానికి వాస్తవంగానే ప్రమాదకరంగా తయారైన పరిస్థితిని సరిగాఅంచనా వేయకుండా చేస్తుంది.

మత తత్వానికి వ్యతిరేకంగా "అన్ని రంగాల్లోను - సామాజిక ఆర్థిక, రాజకీయ రంగాల్లో-పోరాడవలసిందిగా ఎ ఐ సి సి పిలుపు ఇచ్చింది. కాని సమస్యలను గందరగోళపరచడం ద్వారాను, జాతి, ఎదుర్కొంటున్న ప్రమాదం యొక్క పర్యవసానం ఏమిటో స్పష్టంగా తెలుసుకోకుండాను గట్టి రాజకీయ పోరాటం జరపడం అసాధ్యం.

మత మౌఢ్యాన్ని, కాలం తీరిపోయిన విధానాలను ప్రచారంచేసేసంస్థలు జనసంఘ్, ఆర్. యస్. యస్. లు మాత్రమే కాదు వాటిని వినియోగించుకోడానికి ఆ సంస్థలు సిద్ధంగా వుంటాయి కాని నేడు, సిండికేటు, స్వతంత్రపార్టీ, ప్రాంతీయ ఫాసిస్టు సంస్థ అయిన శివసేన వంటిసంస్థలలోనూ ఆదినయావత్తు మితవాదశిబిరంలో యీరెండుసంస్థలప్రభావమైనభాగం. తమ రాజకీయ లక్ష్యం, అయిన కేంద్రంలోఅధికారాన్ని మితవాదులుహస్తగతం చేసుకోడానికి, మతతత్వాన్ని పటిష్టవంతమైన ఆయుధంగాసిండికేటు జనసంఘ్-స్వతంత్ర కూటమి, వాస్తవానికి అన్ని దృక్పథాలకు చెందిన అభివృద్ధి నిరోధకులు భావిస్తారు.

ఈ అభివృద్ధి నిరోధకకూటమికాని, లేక ఆ కూటమి కర్తవ్యాన్ని నెరవేర్చేజనసంఘ్, ఆర్. యస్. యస్ వల్ల కలిగే ప్రమాదాన్ని నక్సలైట్లు, లేక మరే యితర పేరుతోనో, పిలవబడే అతివాదకర్తలు అవలంబించే దుందుడుకు విధానంవల్ల సంభవించే ప్రమాదాన్ని ఒకే గాటన కట్టవచ్చునా? అతివాద దుందుడుకువాదుల చిన్న ముఠాలు సామాజిక, రాజకీయ లక్ష్యాలను చూపకుండా వుండడంగాని, ఆ ముఠాల బలాన్ని అతిగా అంచనా వేయడంగాని మంచిదికాదు. జనసంఘ్, మితవాద అభివృద్ధి నిరోధక శక్తులవల్ల సంభవించనున్న ప్రమాదాన్నుండి ప్రజల దృష్టి ప్రక్కదారులు పట్టించే నిమిత్తం, జనసంఘ్ దాని మిత్రమండలి కావాలని యీ అతిశయోక్తులను ప్రచారం చేస్తున్నాయి రాంచీ అహమ్మదాబాదుల పెద్దయెత్తున జరిగినమతసంబంధమైన సామూహిక హత్యాకాండ పట్ల జనసంఘ్; మితవాద అభివృద్ధి నిరోధక శక్తులనోరు మెదపలేదు. కాని ఒక నక్సలైట్ ఒక బాంబు విసిరితే దానికి తీవ్రమైన గోలపెడతారు.

అందువేత, మతతత్వంకంటె అతివాద దుందుడుకు విధానం ఏ మాత్రం తక్కువ ప్రమాదకారికాదని ప్రధాన మంత్రి శ్రీమతి ఇందిరాగాంధీ బహిరంగంగా ప్రకటించడం రాజకీయంగా ప్రమాదకరం, జనసంఘ్ యుద్ధవేసే పక్కదార్లు పట్టించే ప్రచారానికి ప్రోత్సాహం యిచ్చినట్లు అవుతుంది ఫాసిజం తలెత్తడానికి విపరీత "అతివాద ధోరణులు" భౌతికంగా సహాయపడినప్పటికీ, జర్మనీ, ఇటలీలలోని నాజీయిం, ఫాసిజాలు ఏవిధమైన "అతివాద దుందుడుకు విధానం"తోను జత చేయబడలేదనే అంశం ఇందిరాగాంధీకి బాగానే తెలుసు.

తనను మితవాద, మితవాద అనుకూల దృక్పథం నుండి విమర్శించే విమర్శకులను అక్కర్లేకపరచేందుకు ప్రధానమంత్రి "జంట ప్రమాదాలు" అని చెప్పి వుండవచ్చును.

కాని ప్రధానమంత్రి అభిప్రాయం ఏమైనప్పటికీ, అది ఎత్తుగడల దృష్టితోగాని, మరేదృష్టితోగాని చెప్పినా, యీ సూత్రీకరణను రాజకీయంగా సనుకూలంలో పెట్టే అటువంటి పై అది గందరగోళాన్ని మాత్రమే సృష్టిస్తుంది. అంతేకాక మతశక్తులకు వ్యతిరేకంగా జరిగే పోరాటాన్ని బలహీనపరుస్తుంది.

ప్రమాదకరంగావున్న జనసంఘ్

అంతేకాదు, జనసంఘ్, ఆర్. యస్. యస్ లను గుత్త పెట్టుబడిదారులు, మాజీ రాజాలు, బడా భూస్వాములు, తదితర అధికలాగా పోషిస్తున్నారు బలపరుస్తున్నారు. వీరిలో అధిక సంఖ్యాకులు బహిరంగంగానే జనసంఘ్ నాయకత్వం క్రిందికి వస్తారు. రాజకీయ వ్యవస్థలో కూడా జనసంఘ్‌కు ఒక ప్రమాదకరమైన స్థానం లభించింది. లోక్‌సభలో మూడవ ప్రతిపక్షపార్టీగా వుంది. రాష్ట్రశాసన సభలు ఉత్తరప్రదేశ్, బిహార్, మధ్యప్రదేశ్‌లలో దీనికి మంచి బలం వుంది. పంజాబ్‌లో అకాలీదళ్‌లోని అభివృద్ధి నిరోధకులతో కలసి జనసంఘ్ ప్రభుత్వంలో స్థానం సంపాదించింది. ఢిల్లీ మున్సిపల్ కార్పొరేషన్, మెట్రోపాలిటన్ కౌన్సిల్ దాని చేతిలోనే వున్నాయి. అంతేకాదు వీరు ప్రభుత్వ ఉద్యోగుల్లోను, ప్రత్యేకించి పోలీసు శాఖల్లోను, ఎక్కువగా చొచ్చుకుపోయారు.

మత తత్వంతో ప్రజా జీవితాన్ని మరింత విషపూరితం చేయడానికి తమకుగల అధికారాన్ని ఒక పథకం ప్రకారం వినియోగించుకుంటోంది.

అంతేకాదు చిన్నచిన్న స్థానిక కొట్లాటలు రెచ్చగొట్టడానికి మాత్రమే కాకుండా, అధికారం హస్తగతం చేసుకోడానికి తుది పోరాటం జరిపేందుకు దేశ వ్యాపితంగా మతతత్వ శక్తులను సంఘటిత పరచేందుకు పటిష్టవంతం చేసేందుకు కూడా తమకుగల అవకాశాలను వినియోగించుకుంటున్నారు ఇటువంటి పరిస్థితులలో, దేశంలోని కొన్నిచోట్ల మాత్రమేవున్న అతివాద దుందుడుకువాద ముఠాలను, జనసంఘ్‌తోను, దాని సైనిక విభాగం అయిన ఆర్.యస్.యస్.తోను పరిపోల్చడం, కేవలం కాంతిహీనదృష్టిగల దృష్టికోణంగాకూడా ఎలా సాధ్యం?

ఉదాహరణకు పశ్చిమబెంగాల్‌లో చేస్తున్నట్లు, అతివాదదుందుడుకు విధానం, అతివాద, ప్రజాస్వామ్య ఉద్యమానికి తప్పనిసరిగా కొన్ని తీవ్రమైన ఆటంకాలు సృష్టిస్తుంది వ్యక్తిగతహింసావాదానికిచెందినవ్యయిహూనచర్యలు ప్రభుత్వానికి కొన్ని పరిపాలనా సమస్యలను సృష్టిస్తాయి కాని మత తత్వం ఏం చేసేది? స్వాతంత్ర్యం రావడానికి ముందు, స్వాతంత్ర్యం వచ్చినప్పటినుండీ ఇటీవల రాంచీ, అహ్మదాబాదు, భివండీ జలగాం తదితర ప్రదేశాల్లో జరిగినమతకలహాలద్వారామూకుమ్మడిగా హత్యలు చూశాం. వారం రోజులకంటె తక్కువ కాలంలోనే, అహమ్మదాబాద్‌లో వేలాది ప్రజలు హత్య చేయబడ్డారు.

అతివాద దుందుడుకు విధానాన్ని గురించి శ్రీ సి. సుబ్రహ్మణ్యం ఎ. ఐ. సి. సి. లో ఏం చెప్పారో అవగాహన చేసుకోవడం అవసరం.

ప్రభుత్వ వైఫల్యమే దుందుడుకు విధానానికి కారణం

"మన వైఫల్యాలతను ఉత్పత్తి అతివాద దుందుడుకు విధానం" ఈ వైఫల్యాలను సరిచేసుకుని, అత్యంతఅవసరమైన సామాజిక ఆర్థిక మార్పులను ప్రవేశ పెట్టాలి, అంతేకాదు, ఈసందర్భంగా సిద్ధాంత - రాజకీయ పోరాట అవశ్యకతను నిరాకరించరాదు కాని అన్నదే. సరియైన విప్లవ, అతివాద వైఖరితో సెంట్రిస్టు వైఖరితో కాకుండా, నిర్బంధ విధానాన్ని ఎక్కువ అవలంబించవలసినక్కర లేకుండానే. అతివాదఅవకాశవాదంతో పటిష్టవంతంగా పోరాడవచ్చును.

మతవాద శక్తులకు వ్యతిరేకంగా విరామంగా పోరాడేశక్తులను దేశ వ్యాపితంగా సమీకరించడం అవసరం, "మత తత్వం ఫాసిజానికిదారితీయునన్నది" జవహర్‌లాల్ నెహ్రూ చెప్పిన మాట అక్షరాలా వాస్తవం. జనసంఘ్ నాయకత్వం క్రింద, ముస్లింలకు, కమ్యూనిస్టులకు, ప్రధాన మంత్రి ఇందిరాగాంధీకి వ్యతిరేకంగా యుద్ధం ప్రకటించిన ఆ ఫాసిజాన్ని ఎదుర్కోడానికి మనకి పిలుపు వచ్చింది.

ఈ విషయంలో, హిట్లరు పుస్తకం నుండి ఒక పేజీని వీరు తీసుకున్నారు. హిట్లరు పుస్తకం "హెరన్‌వోక్" పద్ధతిలో జనసంఘ్ భారతదేశానికి అనుగుణంగా ఒక పుస్తకంతయారుచేసింది. అందులోనియూదు వ్యతిరేక పోరాటం, సామూహిక హత్యల

(మిగతా 3 వ పేజీలో)

సోవియట్ చలన చిత్రాల ప్రదర్శన

లెనిన్ శతజయంతి సందర్భంగావరంగల్‌లో

(విశాలాంధ్ర విలేకరి)

వరంగల్, జూన్ 23

ప్రపంచ శ్రామికవర్గ మహా నాయకుడు వి ఐ లెనిన్ శతజయంతి ఉత్సవాలను పురస్కరించుకొని వరంగల్ పట్టణ ఇస్కస్ శాఖ మరియు యువజన సంఘాలు ఆధ్వర్యమున సోవియట్ ఫిల్ము ప్రదర్శనలు పట్టణంలోని ప్రధాన కేంద్రాలలో ముఖ్యంగా శ్రామిక ప్రాంతాలలో దిగ్విజయంగా నిర్వహించబడినవి. ఈ ప్రదర్శనలను వరంగల్ పట్టణ మందలి కార్మికులు, మేధావులు, విద్యార్థులు, యువకులు, వ్యాపారులు మొదలగువారు దాదాపు 20 వేలమంది తిలకించి ఆనందించారు. గత నెల 30 వ తేదీన ప్రారంభమైన ఈ ప్రదర్శనలు ఈనెల 12వ తేదీతో జయప్రదంగా ముగించబడినవి.

ప్రతిరోజు దాదాపు 3 గంటలపాటు జరిగిన ఈ ప్రదర్శనలో అక్టోబర్ విప్లవానంతరం 1918 లో జూలై 6 నుండి ప్రారంభమైన అఖిల రష్యా కార్మిక - కర్షక ఎర్ర సోవియట్ల అత్యవసర 5 వ మహాసభ విశేషాలు - బ్రెస్టు ఒప్పందం(రష్యా జర్మనీకొ చేసుకొన్న శాంతిఒప్పందం) ఆనాడు లెనిన్ నిర్వహించినమహత్తర పాత్ర ప్రేక్షకులను ఎంతగానో ఆకర్షించింది.

రెండవ భాగంలో, రెండవ ప్రపంచ యుద్ధంలో నాజీ జర్మన్‌పై సోవియట్ రష్యా అఖండ విజయం సోవియట్ అన్ని రంగాలలో సాధించిన ప్రగతి చూపించబడినది. ప్రత్యేకించి 1967 యువజనోత్సవ సందర్భాలలో మాస్కో-లెనిన్ గ్రాడ్‌లలో పలురకాల క్రీడలపై చిత్రీకరించిన ఫిల్ము విద్యార్థి యువకులను ఉత్తేజపరచింది.

స్థానిక ఇస్కస్ సభ్యులు మరియు ఇస్కస్ జాతీయసమితి సభ్యులు డా. టి.ఎస్. మూర్తి, వరంగల్ పట్టణ ఇస్కస్ శాఖ ప్రధాన కార్యదర్శి శ్రీ జి. అప్పలయ్య మరియు వరంగల్ జిల్లా యువజన సమాఖ్య ప్రధాన కార్యదర్శి శ్రీ ఎం. రాజేశ్వరావు సంయుక్తంగా బాధ్యత స్వీకరించి పై ఫిల్ము ప్రదర్శన కార్యక్రమం విజయానికి కృషి చేశారు.

వివిధ కేంద్రాలలో ఫిల్ము ప్రదర్శన

ప్రారంభంలో శివనగర్ కార్మిక ప్రాంతంలో ప్రదర్శింపబడింది. దాదాపు ఒక వెయ్యి మందికి పైగా ప్రజలు తిలకించారు. శ్రీయుతులు యం. నాగేశ్వరావు, మార్కండేయగారలు స్థానికంగా బాధ్యత తీసుకొని పని చేశారు.

లేబర్ కాలనీలో

వరంగల్ ఆజంజాహి మిల్లు లేబర్ కాలనీలో ప్రదర్శింపబడిన ఫిల్మును చూడటానికి సుమారు 1500 మంది ప్రజానీకం వచ్చారు. వరంగల్ పట్టణ యువజన సంఘ సహాయ కార్యదర్శి శ్రీ ఆదెపుకేదారి, శ్రీ వై. రాములుగారలు వర్గం వహిస్తున్నప్పటికి ప్రదర్శనకు తగు ఏర్పాట్లు చేసి విజయానికి కృషి చేశారు.

కాశిబుగ్గలో

కాశిబుగ్గలోని నెహ్రూభవనం ముందు జరిగిన మూడవ రోజు ప్రదర్శనకు సుమారు 2 వేలకు పైగా జనం వచ్చారు. విద్యార్థులు, యువకులు - ఎక్కువ సంఖ్యలో తిలకించడం విశేషం, పట్టణ యువజన సంఘ సహాయ కార్యదర్శి శ్రీ గోరంటల రాజమొగిలి, శ్రీ అల్లి రామయ్యగారలు చొరవతో పనిచేసి కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

గిర్మాజిపేటలో

గిర్మాజిపేటలోని శ్రీ రామనాథలింగం కాంపౌండు ఆవరణలో ప్రదర్శన జరిగింది. వెయ్యిమందికి పైగా జనం తిలకించారు. శ్రీయుతులు యస్. రామచంద్రం. కమ్మరి రాజమౌళిగారలు ప్రదర్శన విజయానికి కృషిచేశారు.

శ్రీ మార్కండేయ తోటలో

వరంగల్ ఎల్లడానికి వ్యాపార కేంద్రానికి నడిబొడ్డునవున్న మండీ, పాతచౌరస్తా సమీపంలోని శ్రీ కొమురవెల్లి కొమరయ్యగారి మార్కండేయ తోటలో ఐదవ ప్రదర్శన ఏర్పాటు చేయబడింది. ఈ ప్రదర్శనకు వ్యాపారులు, విద్యార్థులు, యువకులు అధిక సంఖ్యలో వచ్చారు.

ధర్మాజీపేటలో

ఆరవ ప్రదర్శన ధర్మాజీపేటలోని మార్కండేయ వీధిలో బాలలు పెద్దలు శ్రీయుతులు గుండు గోపాలకృష్ణ, పొన్నగంటి రాజగోపాలంగారలు చొరవతో ఏర్పాటుచేయబడింది. అధిక సంఖ్యలో జనం వచ్చారు.

కరీమాబాద్‌లో

కరీమాబాద్‌లో శ్రీ డా॥ మల్లేశ్వర్ ఇంటి ముందు జరిగినప్రదర్శనకు దాదాపు 2 వేలకు పైగా జనం వచ్చారు. వరంగల్ ట్రేడ్ యూనియన్ నాయకుడు శ్రీ యం. కృష్ణ మూర్తి; విద్యార్థినాయకులు శ్రీ శ్రీనివాస (ఇంజనీరింగ్ పట్టభద్రులు) మరియు సీలం వీరస్వామిగారలు కృషి సలిపి ఫిల్ము ప్రదర్శన విజయానికి తోడ్పడ్డారు.

సుభాన్ విగ్రహంవద్ద

తరువాత ప్రదర్శన శ్రీయుతులు ఏ. గోవిందరావు, రాజారాంగారల చొరవతో కరీమాబాద్‌లోని సుభాన్‌విగ్రహంప్రాంతంలో జరిగింది. 2 వేల వరకు జనం వచ్చారు.

శిరంగిరాజారాంతోటలో

8 వ ప్రదర్శన శిరంగి రాజారాం తోటలో జరిగింది. ఇక్కడ ఆ రోజు ప్రదర్శన రాత్రి ఒంటిగంట వరకు నడిచింది మున్సిపల్ కౌన్సిలర్ శ్రీ గాజుల జనార్దన్, శ్రీయుతులు యస్. మల్లేశం. డి. సోమయ్యగారలు కృషి చేసి కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

తదనంతరం ప్రదర్శనలు వరంగల్‌లోని కాళిదాసు దుకాణం ఆవరణలో మరియు హన్మకొండ ఆర్. టి. సి. డిపో ముందు నిర్వహింపబడినవి.

సోవియట్ ఫిల్ము ప్రదర్శన పెద్ద యెత్తున నిర్వహణకు అన్ని విధాల సహకరించిన పెద్దలకు, అత్యంత ఆసక్తితో వచ్చి పెద్ద సంఖ్యలో తిలకించిన ప్రజానీకానికి శ్రీయుతులు జి. అప్పలయ్య యం. కాళిదాసు గారలు ఒక ప్రకటనలో ధన్యవాదాలు తెలియజేశారు.

మార్క్సిస్టుల దుర్మార్గపు చర్యలు

అన్నారంలో కమ్యూనిస్టు కార్యకర్తలపై దాడులు

సూర్యాపేట, జూన్ 24

సూర్యాపేటతాలూకా నాగారం సమితిలోని అన్నారం గ్రామంలో ఈనెల 13న కమ్యూనిస్టు కార్యకర్తలపై మార్క్సిస్టులు కర్రలతో, రాళ్ళతో దాడిచేసి కొట్టారు.

కమ్యూనిస్టుపార్టీకి చెందిన శ్రీ దొంగర ముత్తిలింగయ్య నాయకత్వాన గ్రామ పంచాయతీ ఎన్నికల గురించి తమ కార్యాలయంలో సమావేశం జరుపుకొని ఓటర్ల దగ్గరకు వెళ్ళేందుకు సిద్ధమయ్యే సమయంలో శ్రీ భీమిరెడ్డి జగన్ మోహన్‌రెడ్డి నాయకత్వాన కుశలవరెడ్డి, కొత్తగూడెం నుండి 100 మంది సంఘం, పోగాకుతండ, ఎల్కపెల్లి నుండి మరో 100 మంది వచ్చి యీ దాడి జరిపారు.

కానర్ల వెంకయ్య, మట్టపెల్లి రాములు, వీరమల్లు, వీరబోయిన పిచ్చయ్య, పేర్ల రాములు, కమ్మరి రామలింగయ్యా ఈ దాడిలో పాల్గొన్నారు. దండు ముత్తయ్య, బాలె వెంకటయ్య, అక్కల వెంకయ్య, బొమ్మిరెడ్డి వెంకయ్యకు బలమైన గాయాలు తగిలాయి మరికొందరికి కూడా దెబ్బలు తగిలాయి.

మార్క్సిస్టు శాసనసభ్యుని నాయకత్వాన దాడి

మరల 14 వ తేదీ ఉదయం మార్క్సిస్టు నాయకుడు, శాసనసభ్యుడు భీమిరెడ్డి నరసింహారెడ్డి కొత్తగూడెం నుండి 40 మందిని వెంటబెట్టుకొని వచ్చి దొంగర నారయ్య, కుండిభద్రయ్య, పుల్లుబుచ్చమ్మను యింట్లో జొరబడి బయటకులాగి కొట్టారు. తుక్కు యూసఫ్‌ను తరిమారు.

ఈ విధమైన దుర్మార్గపు చర్యలకు పూనుకొని 14 వ తేదీ నాటి రాత్రి అన్నారంలో ఇండ్లదోపిడీ చేయుటకు కొంతమందిని సమీకరించుకొని వచ్చేటప్పటికి పోలీసులు రావటంతో పరారయ్యారు.

అసలు దీనంతటికీ కారణం ఈ గ్రామం పూర్వం మార్క్సిస్టులకువుంది. వారి విప్లవకర చర్యల మూలంగా శ్రీ దొంగర ముత్తిలింగయ్య వారినుండి వేరై, కమ్యూనిస్టుపార్టీలో చేరారు తిరుగు పంచాయతీపోరు ఏవిధంగానూ దక్కదనే దుగ్ధతో ప్రతిపత్యం శ్రీ భీమిరెడ్డి నరసింహారెడ్డి కొంతమంది రౌడీలను పోగుచేసుకొని పై చర్యలకు పూనుకొన్నారు.

తన స్వంత యిల్లు కొత్తగూడెంలో వున్నా అన్నారంలోనే ఆయన భూములున్నాయి వారికి కేంద్రంగా వున్న గుమ్మడవెల్లి గోరెంక, యంత్రి అన్నారం జాతీయ పరిస్థితులు ఏర్పడ్డాయి. దీన్ని జీవన్మరణ సమస్యగా ఎంచి. వేర్వేరైతినట్లుగా తెగబడి పై చర్యలు జరుపుతున్నట్లు బోధపడుతున్నది ఈ చర్యలను ప్రభుత్వం వెంటనే అరికట్టవలసిన అవసరం ఎంతైనా వుంది

బందరుతాలూకాలో తాటాకు తెగులు

దానికితోడు పంటకాల్వల మరమ్మత్తు జరగని కారణంగా రైతుల ఆందోళన

బందరు, జూన్ 24

బందరు తాలూకాలో నారుమళ్ళు అన్నీ తాటాకు తెగులుకు గురయ్యాయి. కొన్ని ప్రాంతాలలో పూర్తిగా నాశనమయ్యాయి. మరికొన్ని ప్రాంతంలో దాళ్వా నారుకు నీటివసతి లేకపోవటం, ఈ సార్వా నారుమళ్ళు పూర్తిగా దెబ్బతినటంతో రైతులు వ్యవసాయంపట్ల వుత్సాహం చూపలేక పోతున్నారు. ఏదో అయినప్పుడికే అవుతుందనే ధోరణి కనబరుస్తున్నారు.

పంటకాల్వలు మరమ్మత్తు కూడా ఏమీ జరగలేదు. పల్లపల్లి మీదుగా [illegible] వచ్చే కాలువలోను ఎగువ ఎక్కడో రిపేరు చేస్తున్నారు. దిగువన రిపేరు జరగలేదు. అంటే యింతకుపూర్వమే దిగువన [illegible] పీడపెట్టారు. ఇప్పుడు ఎగువ రిపేరుతో వచ్చే నీరుకూడా రాదు. దిగువ భూములు [illegible] విచారించే దిక్కు లేక రైతులు ఆందోళన చెందుతున్నారు.

నిడుమోలు సెక్షన్ రామరాజుపాలెం కాల్వ బ్రాంచి అయిన పంట కాలవ క్రింద పెదన గ్రామంలోనే సుమారు 1500 ఎకరాలు సాగుఅవుతుంది. ఈ కాలవ రిపేరు జరిగి 5 సంవత్సరాలు అయింది కాలవ పూర్తిగా పూడిపోయింది కొన్ని ప్రాంతాలలో కాలవకట్టలులేవు. తుమ్మర్లు యిటుకలకు, సల్లమట్టి అమ్మి కిరాయి బళ్ళవాళ్ళు తోడుకుపోయారు. ఇక గండ్లు గురించి వేరే చెప్పనక్కర్లేదు. కాలవపొడవునా గండ్లు న్నాయి. కాల్వలకు నీళ్ళు వచ్చాయిగానీ, నారుమళ్ళకు కూడా నీళ్ళు అందటంలేదు ఇంతవరకు కాల్వక్రింద నారుమళ్ళు తడవలేదు. కాల్వ త్రవ్వటం సంగతి అటుంచి కనీసం గండ్లు పూడ్చనైనా లేదు

ఈ సంవత్సరం ఈ కాల్వక్రింద నారు వేయలేని పెదన రైతులు చాలా ఆందోళన చెందుతున్నారు.

కనుక వెంటనే గండ్లు పూడ్పించి, నారు మళ్లకు నీళ్ళు అందించే ఏర్పాటు చేయాల్సిందిగా రైతులు విజ్ఞప్తిచేస్తున్నారు.



లేఖలు

మొవ్వ సమితి పంచాయతీ ఎన్నికల్లో డబ్బు సంచులు

మహాశయా!

ఈనెల 7వ తేదీ పంచాయతీఎన్నికల ప్రథమ ఘట్టంలో దివి తాలూకా మొవ్వ సమితిలోని 66 పంచాయతీలలో జరిగిన ఎన్నికల సందర్భంగా భూస్వామ్య వర్గాలు ఓట్లు కొనటానికి రు. 14 లక్షలవరకు ఖర్చు పెట్టారు.

ఘంటసాల, ఘంటసాలపాలెం, పెదసనగల్లు, కోసూరు గ్రామాల్లోనే రు. 5 లక్షలు ఖర్చు పెట్టారంటే వారి పాత్ర ఈ ఎన్నికల్లో ఎంత ఉధృతంగా వుందో అర్థమౌతుంది.

సాధారణ ఓటు విలువ ఈ అన్ని పంచాయతీల్లో రు. 50 నుండి రు. 100 ల వరకు పలికింది. ఘంటసాలపాలెంలో 5 ఓట్లు రు. 10 000 కు భూస్వాములుకొని పంచాయతీని గెల్చుకున్నారు.

అతి తక్కువఖర్చు అయిన పంచాయతీలో రు. 15000 లు కాగా, ఘంటసాలలో రెండు పక్షాలు కలిసి రు. 1,75,000 లు దాకా ధారాళంగా ఖర్చు పెట్టారు.

ఈ సమితిలో బ్రహ్మానందరెడ్డి వర్గంగా చలామణీ అవుతున్న చల్లపల్లి రాజా గ్రూపు సిండికేటు యిరాకొ బాహాటంగా చేరడం తెలిసిందే. వాస్తవానికి యీ సమితిలో సిండికేటు వర్గానికి వున్నది రెండే రెండు ఓట్లు. ఒకటి రాష్ట్ర సిండికేటు నాయకులు శ్రీ గొట్టిపాటి బ్రహ్మయ్యగారి ఎం. ఎల్. సి. ఓటు, రెండవది ఘంటసాల పంచాయతీ.

ఈనాడు జయంపురం కొసూరు శ్రీ అంకినీడు ప్రసాద్ (పార్లమెంటు సభ్యుడు) శ్రీ బ్రహ్మయ్య కుమారుడు కలిసి ఒకే కారు ఎక్కి తిరుగుతూ గ్రామాలలో కమ్యూనిస్టు వ్యతిరేకతను రెచ్చగొడుతూ తామిద్దరూ ఏకమయ్యామనీ, కనీసం సమితి ఎన్నికలకైనా ఖర్చు తగ్గిద్దామనీ, తామిద్దరూ కలసి ఐక్య అభ్యర్థిని నిలబెట్టుతామనీ, అందరూ కలసి రావలసిందిగా విజ్ఞప్తి చేస్తూ ఎన్నికైన కొత్త సర్పంచులను గత వారం రోజులుగా కలుసుకొంటున్నారు.

కానీ పరిస్థితి వీరు వూహించినంత తేలికగా లేదు. కమ్యూనిస్టుపార్టీ అభ్యర్థులు, వారు బలపరచిన వారు ఈ సమితిలో యిప్పటికి 12 మంది సర్పంచ్‌లున్నారు వీరితో కలసి సంఘటనలోకి వచ్చే మిత్రులు మరో 13 మంది వున్నారు.

కాకానివర్గ అభ్యర్థి సమితి ప్రెసిడెంటుగా రాకుండా చూడాలని బ్రహ్మయ్య, రాజా వర్గం, యీ గ్రూపుకు నాయకుడుగా శ్రీ అంకినీడు ప్రసాద్ గట్టి ప్రయత్నంచేస్తూ, అందుకు తగిన వ్యూహం పన్నుతున్నారు.

వీరి వ్యూహం పరిషత్ ఎన్నికలవరకు వున్నది. రాజావర్గం తాను ప్లేటు ఫిరాయించిన తర్వాత అధికార కాంగ్రెసును బలహీనపరచటానికిభూమిలేకుండా చేయాలనిచూస్తున్నారు

ఇక మార్క్సిస్టుపార్టీకి మరో ముఖ్య పోటీలో ఒక్క పంచాయతీకూడా రాలేదు. తమ ప్రతిష్టను కాపాడుకోవటం కోసం యిప్పుడు గెల్చిన వారితో తమకు 4 సీట్లు వున్నాయని చెప్పుకొంటున్నారు.

వీరు పోటీ చేసిన ఘంటసాల, ఘంటసాల పాలెం, దేవరకోట మొదలయినచోట్ల కమ్యూనిస్టుపార్టీ పూర్తి తోడ్పాటు యిచ్చింది. కానీ, గుంటూరు బాసవయ్య కమ్యూనిస్టు అభ్యర్థులను రాకుండా చూడటం, రాబోయే జనరల్ ఎన్నికలదృష్ట్యా తమకు చాలా ముఖ్యమని, (ఈయన సిండికేటు, రాజా వర్గంతో అత్యంత సన్నిహిత సంబంధాలు కాపాడుకొంటున్నాడు) పురిటిగెడ్డ, పెదపూడి, నిడుమోలు మొదలైనచోట్ల బాహాటంగా పార్టీ అభ్యర్థులకు వ్యతిరేకంగా పనిచేశాడు. అయితే, శ్రీ బాసవయ్య ప్రతిఫలం లేనిదే ఏ పనిచేయడు ఈ గ్రామాలన్నింటా భూస్వామ్య వర్గాలనుండి పార్టీ ఫండు పేరుతో డబ్బు దండిగా పుచ్చుకొన్నాడు. బాసవయ్య సేవకు ప్రతిఫలంగా పెదసనగల్లు భూస్వాములు లారీతో ఎండుగడ్డి తోలిపెట్టారు. ఈ విషయం చెప్పుకొని భూస్వాములు నవ్వుకొంటున్నారు.

ఏమైనాను, బ్రహ్మయ్య వర్గం ఎంత ప్రయత్నించినా, వారి కుట్రలు అంత తేలికగా ఫలించే సూచనలు మాత్రం లేవు.

ఇట్లు,
ఎం. [illegible],
చల్లపల్లి.

వర్ధన్నపేట సబ్ ఇనస్పెక్టర్ దుశ్చర్యలు

వరంగల్, జూన్ 23

వరంగల్‌జిల్లా వర్ధన్నపేట సబ్ ఇన్‌స్పెక్టర్ దౌర్జన్యాలు రోజురోజుకు మితిమీరిపోతున్నవి. పెర్కేడు వరంగల్ తాలూకాకు చెందిన గ్రామం. ఈ గ్రామంలో పంచాయతీ ఎన్నికలు తీవ్ర పోటీలో జరిగాయి. గ్రామంలో బలంగావున్న కమ్యూనిస్టుపార్టీని నాశనం చేయాలనే ప్రయత్నంలో వర్ధన్నపేట సబ్ ఇన్‌స్పెక్టర్ ఒక ఆయుధంగా వుపయోగ పడుతున్నారు. కమ్యూనిస్టుపార్టీకి చెందినవారిని ఈనెల 4వ తేదీనాడు 40మందిని అరెస్టుచేసి కస్టడీలో విపరీతంగా కొట్టారు. ఒకరికి చేయివిరిగిపోయింది. అందరికీ బలమైనగాయాలు తగిలాయి. కమ్యూనిస్టుపార్టీలో ఎందుకున్నారని బాహాటంగా యిస్తూ చిత్రహింసలు పెట్టుట ఈ సబ్‌ఇన్‌స్పెక్టరుకు పరిపాటయి పోయింది ఇతను నోమారం బస్సు ట్రాన్స్‌పోర్టు వారికి నమ్మకమిత్రుడు. వారి మీదుడు పెర్కేడు పెత్తనదారు. స్థానికభూస్వాములకు పనిముట్టుగా సబ్ ఇన్‌స్పెక్టర్ వుపయోగ పడుతున్నారు.

కాన వెంటనే వీరిని ఇక్కడనుండి బదిలీ చేయాలని ప్రజలు కోరుతున్నారు.

కమ్యూనిస్టుపార్టీకి పెండ్లి కానుకలు

పాలకొల్లు జూన్ 23

కమ్యూనిస్టుపార్టీ సభ్యులు శ్రీ నాగరాజు సూర్యనారాయణకు వి. లీలావతికి ఈ నెల 23 న వివాహం జరిగిన సందర్భంగా నర్సాపురం తాలూకా కమ్యూనిస్టు సమితికి రు. 10 లు కానుకగా యిచ్చారు.

కమ్యూనిస్టుపార్టీ సానుభూతి పరులు శ్రీ ముదునూరి పుల్లంరాజు, వెంకట వరలక్ష్మిల వివాహం ఈ నెల 12 న జరిగిన సందర్భంగా నర్సాపురం తాలూకా కమ్యూనిస్టు సమితికి రు. 5 లు కానుకగా యిచ్చారు.

లయన్స్ క్లబ్ మహాసభ సికింద్రాబాద్‌లో

విజయవాడ జూన్ 24

సికింద్రాబాద్ కంటోన్మెంట్ లయన్స్ క్లబ్ ఆధ్వర్యాన ఈ నెల 13, 14 తేదీలలో సికింద్రాబాద్‌లో డిస్ట్రిక్టు క్లబ్ సభ జరిగింది. డిస్ట్రిక్టు గవర్నర్ డా ఎస్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు మహాసభ చైర్మన్ శ్రీ వి. ఎస్ మూర్తి స్వాగతం చెప్పారు, డిప్యూటీ డిస్ట్రిక్టు గవర్నరు డా వి ఎల్. నారాయణరావు సావనీరు విడుదలచేశారు. విజయవాడ క్లబ్ నుండి అధిక సంఖ్యలో ప్రతినిధులు హాజరయ్యారు.

సభలు - సమావేశాలు

ఒంగోలు జిల్లా కమ్యూనిస్టు సమితి కార్యవర్గ సమావేశం ఈ నెల 28 వ తేదీ ఉదయం 9 గంటలనుండి ఒంగోలులోని జిల్లా పార్టీ కార్యాలయంలో జరుగుతుంది రాష్ట్ర కమ్యూనిస్టు నాయకులు శ్రీ గుజ్జుల యల్లమందారెడ్డి హాజరవుతారు.

నాంఫెన్ చేరువలో పోరాట ప్రజ్వలన

నాంఫెన్, జూన్ 24

కాంబోడియా రాజధాని నాంఫెన్‌కు 18 కిలోమీటర్ల దూరంలో జాతీయ విముక్తి దళాలకు ప్రభుత్వ సైనికులకు మధ్య పోరాటం జరుగుతున్నది. మెకాంగ్ నదీతీర ప్రాంతంలోవున్న టామియాన్ ప్రాంతంపై నిన్న విముక్తిదళాలు దాడిచేశాయి.

మెకాంగ్‌నది తూర్పు గట్టున వున్న ఈ స్థావరం వద్ద పోరాటం యింకా కొనసాగుతూనే వున్నదని సైనిక ప్రతినిధి నేడిక్కడ తెలియచేశారు. దక్షిణ వియత్నాం నావికాదళం ప్రస్తుతం ఈ పోరాటంలో పాల్గొనడం లేదని ఆ ప్రతినిధి అన్నారు. అవసరమయితే ప్రస్తుతం నాంఫెన్‌లో వున్న దక్షిణవియత్నాం యుద్ధనావలు పోరాటంలో పాల్గొంటాయని అభిజ్ఞవర్గాలు తెలియచేశాయి.

ఈ ప్రాంతంలోని విముక్తి సేనలు విజయాన్ని సాధించినట్లయితే తరువాత నాంఫెన్‌పై కూడ దాడి చేసేందుకు అవకాశం వుంటుందని సైనిక ప్రతినిధి అన్నారు.

కాంపాంగ్-స్పీయా, కాంపాంగ్-డాంగ్, కాంపాంగ్ థానులవద్ద యింకా పోరాటం కొనసాగుతున్నది.

అమెరికా నావలు దక్షిణ వియత్నాంకు వప్పగింత

సైగాన్, జూన్ 24

నదులలో పోరాటానికి ఉపయోగించే 273 యుద్ధ నావలను అమెరికా నావికా దళం నేడు దక్షిణవియత్నాం నావికదళానికి అప్పగించింది.

వియత్నామీకరణ కార్యక్రమం క్రింద ఈ వప్పగింత జరిగింది. ఇంత పెద్ద సంఖ్యలో అమెరికా నావలను దక్షిణ వియత్నాంకు వప్పగించటం యిదే ప్రథమం.

ఇక్కడగల దక్షిణ వియత్నాం షిప్‌యార్డులో ఈ వప్పగింత జరిగింది

ఇప్పటివరకు 525 నావలను దక్షిణ వియత్నాంకు వప్పగించడం జరిగిందని అమెరికా నౌకాదళ సెక్రటరి జాన్ చాఫీ అన్నారు.

పోప్ ప్రసంగం

వాటికన్ సిటీ జూన్ 24

శాంతినిగురించి తియ్యని మాటలుచెప్పినప్పటికీ ఇండోచైనా, పశ్చిమాసియా యింకా యితరప్రాంతాలలో యుద్ధాలు దావానలం లాగా వ్యాపిస్తున్నాయని పోప్‌పోల్ నిన్న యిక్కడ ప్రకటించారు.

వాటికన్ మతగురువుల సాంవత్సరిక సమావేశంలో ప్రసంగిస్తూ పేద, ధనికదేశాల మధ్య వ్యత్యాసాన్ని పూడ్చేందుకు సరయిన పద్ధతులు అవలంబిస్తున్నామా అని తమను తాము ప్రశ్నించుకోవలసిందిగా సహాయం చేస్తున్న దేశాలను, సంస్థలను ఆయనకోరారు.

ప్రపంచంలోని వివిధప్రాంతాలలో శాంతికి ప్రమాదం వాటిల్లిందని అన్నారు.

అమాయక ప్రజలను వారికన్న బలమైన శక్తులు గందరగోళంలోకి తోసివేస్తున్నాయి. అతి క్రూరమైన ఆటలో అమాయక ప్రజలను పావులుగా ఉపయోగిస్తున్నారు అని పోప్ పేర్కొన్నారు.

పాథెట్‌లావో దళాల విజయం

వియంతియానే, జూన్ 24

సారావానే ప్రాంతంలోని చివరి అవుట్‌పోస్టును కూడ పాథెట్‌లావో దళాలు నిన్న రాత్రి స్వాధీనం చేసుకున్నాయి. దానితో సారావానే ప్రాంతం పూర్తిగా పాథెట్‌లావో దళాల స్వాధీనంలో వున్నది

ఆఖరి అవుట్ పోస్టులో వున్న ప్రభుత్వ దళాలు నిన్న రాత్రి అవుటు పోస్టును ఖాళీచేసి పోయాయని విశ్వసనీయ సైనిక వర్గాలు నిన్న ఇక్కడ తెలియచేశాయి

దక్షిణ వియత్నాం, ఉత్తర వియత్నాం సరిహద్దునవున్న రెండు రాష్ట్రాలు ప్రస్తుతం పాథెట్‌లావో దళాల ఆధీనంలో వున్నాయి

సారావానేకు 15 కిలో మీటర్ల దూరంలో వున్న ఆఖరి అవుట్ పోస్టు నాంగ్ చౌనుండి ప్రభుత్వ దళాలు ఎక్కడకు వెళ్ళినవో తెలియుట లేదు ఈ ప్రాంతంలో వున్న నిర్వాసితులను తొలగించేందుకు మొన్నటివరకు నాంగ్.చౌవాకు హెలికాప్టర్లు వెళుతూ వుండేవి

కాంబోడియాలోకి అమెరికా సేనలు ప్రవేశించిన తరువాత, ఉత్తర లావోస్‌లో పాథెట్ లావో దళాలు దాడులు ప్రారంభించి ఏప్రిల్ 30వ తేదీన కీలకమైన పట్టణాన్ని స్వాధీనం చేసుకొన్నాయి. తరువాత జూన్ 12వ తేదీన సారవానేను స్వాధీనం చేసుకున్నాయి.

కాంబోడియాలో అమెరికా దాడులు

నాంఫెన్, జూన్ 24

కాంబోడియా భూభాగంలోకి దాగా చొచ్చుకుని పోయి అమెరికా విమానాలు, కాంబోడియా సేనలకు మద్దతుగా దాడులు జరిపాయని కాంబోడియా సైనిక అధికారులు నిన్న ఇక్కడ ప్రకటించారు.

కాంబోడియా భూభాగంలోకి 30 మైళ్ళకు మించి ప్రవేశించబోమని నిక్సన్ చేసిన ప్రకటనకు విరుద్ధంగా ఈ దాడులు జరిగాయి.

కాంబోడియా సైనిక ప్రకటనను సైగాన్‌లోని అమెరికా వర్గాలు త్రోసిపుచ్చలేదు. ధృవీకరించనూలేదు.

ఈ కెప్టెన్లకొను. వియంగులతోను నాంఫెన్‌పై దాడి చేయటానికి విముక్తి దళాలు ప్రయత్నిస్తున్నట్లు వార్తలు వస్తున్నాయి.

విముక్తదళాలు అటువంటి దాడి జరపకుండా చేసేందుకు, నాంఫెన్ దళాలు రాజధానికి [illegible] కిలోమీటర్ల దూరంలో విమాన దాడులు చేశాయి.

నాంఫెన్‌కు యింత చేరువగా విముక్తి దళాలు గతంలో ఎప్పుడూ చేరుకోలేదు. ఏ సమయంలోనైనా విముక్తిదళాలు దాడి చేయవచ్చునని గూఢచారి శాఖ వార్తలు తెలుపుతున్నవి.

రేవు పట్టణం కాంపాంగ్-సామ్‌కు చేరుకునే కీలక రహదారిని మూసివేసేందుకు ఇక్కడకు 48 కిలోమీటర్ల దూరంలో వున్న కాంపాంగ్-స్పీయూ పట్టణంపై విముక్తి దళాలు దాడి చేశాయి

విముక్తి దళాలు విజృంభించి దాడులు జరుపుతున్న దృష్ట్యా నాంఫెన్ సైనికుల పరిస్థితి ఘోరంగా తయారయింది. సరిహద్దు ప్రాంతంనుండి అమెరికా దళాలు వారం రోజులలో ఉపసంహరించుకోవలెనని వున్న దృష్ట్యా వారి స్థితి మరింత గందరగోళంలో పడింది.

కాంగ్రెస్ మద్దతు కోరేది లేదు

8 పార్టీల ప్రకటన

కలకత్తా జూన్ 23

కాంగ్రెస్‌పార్టీ ప్రత్యక్ష మద్దతుతోకాని పరోక్ష మద్దతుతోకానీ పశ్చిమ బెంగాల్‌లో ప్రజా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడానికి తాము ఇష్టపడమని పశ్చిమ బెంగాల్ 8 పార్టీలు నేడు ప్రకటించాయి.

భారత కమ్యూనిస్టుపార్టీ ఆధ్వర్యాన ఏర్పాటైన 8 పార్టీల తరపున కమ్యూనిస్టు పార్లమెంటు సభ్యులు రణేన్ సేన్, శాసన సభ్యులు శ్రీ సోమ్‌నాథ్ లాహిరి నేడీవిషయం ప్రకటించారు.

మార్క్సిస్టుపార్టీని మినహాయించి, పశ్చిమ బెంగాల్‌లో ఏర్పాటయ్యే ఏ ప్రజా ప్రభుత్వానికైనా తాము మద్దతు ఇస్తామని రైల్వే శాఖ మంత్రి శ్రీ నందా ప్రకటనపై వ్యాఖ్యానించవలసినదిగా కోరగా, కమ్యూనిస్టు సభ్యులు పై విధముగా సమాధానమిచ్చారు.

రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడానికి బంగ్లా కాంగ్రెసును ఒప్పించడానికి కాంగ్రెసు ప్రయత్నించవచ్చునన్న వదంతులపై వ్యాఖ్యానించవలసినదిగా కోరగా, "బంగ్లా కాంగ్రెసు అంత దూరం పోతుందని మేమనుకోము" అని వారు సమాధానమిచ్చారు.

తమకు ఆమోదయోగ్యమైన కార్యక్రమం ప్రాతిపదికగా ప్రజా ప్రభుత్వం ఏర్పాటయ్యే పక్షంలో, మీ పార్టీకానీ, 8 పార్టీల కలయిక కానీ బయటనుంచే ఆ ప్రభుత్వానికి మద్దతునిస్తారా లేక [illegible]? అన్న ప్రశ్నకు వారిలా సమాధానమిచ్చారు.

"పశ్చిమబెంగాల్ పరిస్థితికి, బీహార్ పరిస్థితికి పూర్తి భేదముంది. బీహారులో స్వతంత్రపార్టీ జనసంఘ్‌తో నైనా సరే ఏకమై ప్రభుత్వాన్ని స్థాపించడమే ప్రధాన సమస్యగా వుంది. పశ్చిమబెంగాల్‌లో ఆ పరిస్థితి లేదు"

ధావన్‌తో అజయ్ భేటీ

కలకత్తా జూన్ 23

పశ్చిమబెంగాల్ మాజీముఖ్యమంత్రి, బంగ్లా కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ అజయ్‌ముఖర్జీ నేడు రాష్ట్ర గవర్నర్ శ్రీ ధావన్‌ను రాజభవన్‌లో కలుసుకుని ప్రస్తుత రాజకీయ పరిస్థితులను గూర్చి గంటసేపు చర్చించారు.

మళ్ళీ ప్రజాతంత్ర ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసేందుకేమైనా అవకాశాలున్నాయా అని గవర్నర్ తనను అడిగారని శ్రీ ముఖర్జీ తర్వాత పత్రికా విలేకరులతో చెప్పారు.

శాసనసభను రద్దుచేయాలా? వద్దా? అనే విషయం కూడా చర్చకు వచ్చిందని ఆయన చెప్పారు.

కమ్యూనిస్టుల ఆధ్వర్యాన ఏర్పాటైన 8 పార్టీల కలయికతో చేరే విషయమై తాము వారితో జూలై 7, 8 తేదీలలో చర్చించడానికి నిర్ణయించిన కారణంగా, పై రెండు విషయాలపై గవర్నర్‌కు తమ అభిప్రాయాన్ని తెలియచేయలేదని పశ్చిమ బెంగాల్ మాజీ ముఖ్యమంత్రి అన్నారు.

గత వారంలోనే శ్రీ ముఖర్జీ గవర్నర్‌ను రెండుసార్లు కలిశారు

జపాన్ అంతటా నిరసన ప్రదర్శనలు

అమెరికాతో భద్రతా ఒప్పందం పునరుద్ధరణకు వ్యతిరేకంగా

టోక్యో, జూన్ 23

అమెరికాతో భద్రతా ఒప్పందాన్ని నేడు పునరుద్ధరించుకున్నందుకు నిరసనగా నేడు జపాన్ అంతటా 11 లక్షల 50 వేలమంది విద్యార్థులు, కార్మికులు, ప్రజలు ప్రదర్శనలు జరిపారు.

నేటితో అంతమౌతున్న భద్రతా ఒప్పందాన్ని రద్దు చేసుకోవాలని డిమాండ్ చేస్తూ ఈ ప్రదర్శనలు దాదాపు 1000 ప్రదేశాలలో జరిగాయి.

గత 10 ఏళ్ళుగా సాగిన జపాన్-అమెరికా భద్రతా ఒప్పందంపై చరిత్రలో యింత పెద్ద ప్రదర్శన ఎన్నడూ జరగలేదు

దేశంలోని కీలక ప్రాంతాలవద్ద కాపలా వుండేందుకు సాయుధులైన 73 000 పోలీసులను జపాన్ ప్రభుత్వం నియమించింది. ఒక్క టోకియోలోనే 20 000 పోలీసులు కాపలావున్నారు.

విద్యార్థులు చాలాచోట్ల రైళ్ళ రాకపోకలకు అంతరాయం కల్గించారు.

కామన్వెల్త్ ఆటలకు భారత క్రీడాకారుల సంఖ్య తగ్గింపు

న్యూఢిల్లీ, జూన్ 23

వచ్చే నెలలో ఎడింబరోలో జరుగబోయే కామన్వెల్త్ ఆటలకు వెళ్ళే భారత క్రీడాకారుల సంఖ్యను 39 కి తగ్గిస్తూ అఖిలభారత క్రీడా కౌన్సిల్ స్థాయీ కమిటీ సిఫార్సు చేసింది

మొదట భారత ఒలింపిక్ అసోసియేషన్ 47 మందిని పంపాలని సిఫార్సు చేసింది

ఆటలకు పంపించరాదని నిలిపివేసిన క్రీడాకారుల్లో జగదీప్‌సింగ్, బిరెందర్ (మరలూన్) గాబ్రియేల్‌దాస్ (వెయిట్ లిఫ్టింగ్) హవాసింగ్ (బాక్సింగ్)లు న్నారు.

కౌన్సిల్ సిఫార్సులకు కేంద్రప్రభుత్వం తుది ఆమోదం ఇవ్వవలసి వుందని పాటియాలా జాతీయ క్రీడాసంస్థ డైరెక్టరు శ్రీ ఆనంద్ పత్రికలవారికి చెప్పారు.

ఇంకా క్రీడాకారుల్లో ఇద్దరు సాంకేతిక ప్రతినిధులన్ని, బృందం కార్యదర్శి, కోశాధికారి అయిన మరొక వ్యక్తిని పంపరాదని నిర్ణయించింది. ఆతిథ్యమిచ్చే దేశమే మొత్తం అందరు అధికార్లకు, భోజన వసతి సౌకర్యాలు ఏర్పరుస్తుందని ఆయన చెప్పారు.

నూనె, సహజ వాయువుల కమిషన్ పునర్వ్యవస్థీకరణ

న్యూఢిల్లీ, జూన్ 21

ప్రత్యేకం కార్యక్రమాలను విస్తరింపచేయుటకు నూనె, సహజ వాయువుల కమిషన్‌లో మరింత నిపుణులను నియమించే దృష్ట్యా, కమిషన్ పునర్వ్యవస్థీకరించబడింది.

కమిషన్‌లో కొత్తగా ఇద్దరు పార్ట్‌టైమ్ సభ్యులు నియమించబడ్డారు. వీరు శ్రీ ఎ. కె. దే శ్రీ దాస్ గుప్తా ఇద్దరూ భూగర్భ శాస్త్రజ్ఞులు.

రెండవ 'చర్యగా విల్వలు, కొనుగోలు నిర్వహించేందుకు మరొక సభ్యుడు కూడా నియమించబడ్డారు. ఆయన తన పదవికి పూర్తికాలం వినియోగిస్తారు.

స్థానానికి రైల్వేల అధికారి శ్రీ కిన్నాను ఎన్నుకున్నారు. త్వరలో ఈయన కమిషన్‌లో చేరుతారు.

కేరళలో మార్క్సిస్టుల గృహదహనకాండ

కన్ననూర్, (కేరళ) జూన్ 23

మడై అసెంబ్లీనియోజకవర్గం కట్టూరు గ్రామంలోని ఒక ముస్లింలీగు మద్దతుదారుని ఇంటికి మార్క్సిస్టులు నేడు నిప్పంటించారు.

అదే గ్రామంలో గత రాత్రి మరో ముస్లింలీగ్ మద్దతుదారుని దుకాణంపై కొందరు దుండగులు దాడిచేసి ధ్వంసం చేశారని ఇక్కడికి చేరిన అధికార వార్తలబట్టి తెలుస్తున్నది.

గత మాసంలో జరిగిన ఉప ఎన్నికల సందర్భంగా మార్క్సిస్టులకూ, ముస్లింలీగ్‌కు మధ్య అక్కడక్కడ ఘర్షణలు చెలరేగాయి.

గత రాత్రి ఎడామ్‌లో మార్క్సిస్టు అనుయాయులు ఒక జీపుకు నిప్పంటించారని, మతూర్‌లోని ఒక ముస్లింలీగ్ కొబ్బరికాయల గిడ్డంగికి నిప్పంటించారని అనధికార వార్తలు తెలుపుతున్నాయి.

బ్రిటన్ మంత్రివర్గం విస్తరణ

లండన్, జూన్ 24

తన మంత్రి మండలిలోకి మరి కొంత మందిని చేర్చుకున్నట్లు బ్రిటన్ ప్రధాన మంత్రి ఎడ్వర్డుహీత్ నిన్న ప్రకటించారు.

విదేశాల అభివృద్ధి శాఖ మంత్రిగా రిచర్డు హూస్‌ను నియమించారు.

కొత్తగా మంత్రులుగా నియమించిన వారిలో ముఖ్యులు :

రవాణా మంత్రి జాన్ పేటన్, ఖజానా ప్రధాన కార్యదర్శి — మారిస్‌మాక్మిలాన్ పేమాస్టర్ జనరల్, కార్మిక మంత్రి — లార్డ్ [illegible] జనరల్ — సర్ పీటర్ [illegible] రక్షణ శాఖ సహాయ మంత్రి — [illegible]

రాజకీయ రంగంపై దొంగ వ్యాపారుల పట్టు

—శ్రీ ఫెర్నాండెజ్ హెచ్చరిక

బొంబాయి, జూన్ 23

ఏటా రు. 50 కోట్ల దొంగవ్యాపారుల నిధులు భారత రాజకీయ రంగంలో వినియోగింపబడి, భారత రాజకీయాలు కలుషితమైపోతున్నవని యస్. యస్. పి ప్రధాన కార్యదర్శి శ్రీ జార్జి ఫెర్నాండెజ్ నేడిచ్చట చెప్పారు,

ఇంతకుమునుపు పారిశ్రామికవేత్తలు ఈ విధంగా ధనాన్ని వినియోగించి రాజకీయ రంగాన్ని కలుషితం చేసేవారని కూడా ఆయన చెప్పారు.

నేడిచ్చట ఒక పత్రికా సమావేశంలో జార్జి ఫెర్నాండెజ్ పై విధంగా చెప్పారు.

అంతేకాక, దొంగ వ్యాపారస్తులు ఏటా రు. 50 కోట్ల నిధుల వినియోగంతో భారత పరిపాలనా రంగంపై పలుకుబడి సంపాయించేందుకు ప్రయత్నాలు జరుగుతున్నవనికూడా ఆయన తెలియచేశారు.

పారిశ్రామికుల నుంచి, ఇతర దాతలనుంచి ప్రస్తుతం అధికార పార్టీ విరాళాలు సేకరించడంలేదని, దొంగ వ్యాపారస్తుల దగ్గరనుంచి తీసుకున్న డబ్బుకు అకౌంట్లు చూపవలసిన అవసరంలేదు కాబట్టి వారి దగ్గర నుంచే ఎక్కువ నిధులు అధికార పార్టీ స్వీకరిస్తున్నదని ఆయన అన్నారు.

దొంగ వ్యాపారస్తుల కార్యకలాపాలు కనిపెట్టేందుకు ఒక ప్రత్యేక విచారణ కమిటీని నియమించవలసిందిగా తాము సంవత్సరం నుంచి ప్రధాని ఇందిరా గాంధీని కోరుతున్నానని శ్రీ జార్జి ఫెర్నాండెజ్ పేర్కొన్నారు.

ఏటా రు. 2000 కోట్ల మేరకు దేశంలో దొంగ వ్యాపారం జరుగుతున్నది

దొంగ వ్యాపారస్తులను తక్షణమే అరికట్టకపోతే, అతిత్వరలోనే దొంగ వ్యాపారస్తులే ఈ దేశాన్ని పరిపాలించే దినం సమీపిస్తుందని ఆయన హెచ్చరించారు.

భూపోరాటం

తమ పార్టీ త్వరలోనే లక్ష మంది వలంటీర్లను సేకరించి మిగులు భూములు ఆక్రమించే పోరాటాన్ని నిర్వహిస్తామని యస్. యస్ పి ప్రధాన కార్యదర్శి తెలియచేశారు

ఉద్యోగాలకోసం, నిరుద్యోగ భృతికోసం కూడా తాము ఫ్యాక్టరీలలో, బ్యాంకులలో, ట్రెజరీలలో ఉద్యమాలు నిర్వహిస్తామని చెప్పారు.

ప్రధాన సమస్యలు

పెరిగిపోతున్న నిరుద్యోగం, ప్రాంతీయ అసమానతలు, నిరక్షరాస్యత, సైద్ధాంతిక సూత్రాలు లేని పాలక పార్టీల సృష్టి, రాజకీయాలపై దొంగ వ్యాపారస్తుల పలుకుబడి వగైరా ప్రధాన సమస్యలు నేడు దేశాన్ని పట్టి పీడిస్తున్నవని శ్రీ జార్జి ఫెర్నాండెజ్ చెప్పారు.

దాదాపు ఈ సమస్యలన్నింటినీ అధికార కాంగ్రెస్ సృష్టించినదని, యీ సమస్యలను ఇందిరా గాంధీ పరిష్కరిస్తుందనే విశ్వాసం తమకులేదని ఆయన అన్నారు.

తమను చంపడానికి జనసంఘ్ పార్టీ కుట్రలు పన్నుతున్నదని ఇందిరాగాంధీ ప్రకటించడం బాధ్యతారహితమైన ప్రకటన అని అది నిజమయితే కుట్రదారులను ప్రభుత్వం ఎందుకు అరెస్టు చేయుటలేదు అని ఆయన ప్రశ్నించారు

శివసేనపై విమర్శ

ఈ మధ్య బొంబాయి కమ్యూనిస్టు శాసన సభ్యుడు శ్రీ కృష్ణదేశాయ్ హత్యకు శివసేనయే పూర్తి బాధ్యతవహిస్తుందని ఆయన శివసేనను ఖండించారు.

శివసేన పద్ధతులను, సిద్ధాంతాలను గమనిస్తే, బొంబాయిలో అది [illegible] హంతక కాదన్న విషయం స్పష్టంగా తెలుస్తుందని శ్రీ ఫెర్నాండెజ్ చెప్పారు

భారతదేశంలోని కార్మికరంగంలో చీలికలు తెచ్చేందుకు, తద్వారా దోపిడీని సాగించేందుకు దేశంలోని యథాస్థితివాద శక్తులు శివసేనను సాకుతున్నవని ఆయన విశదంగా విమర్శించారు.

హెరాల్డ్ విల్సన్ అద్దె ఇల్లు

లండన్, జూన్ 23

బ్రిటన్ మాజీ ప్రధాని హెరాల్డ్ విల్సన్‌కు సొంతఇల్లు లేనందున ఒకప్పుడు విశ్వవిఖ్యాత హాస్యనటుడు చార్లీచాప్లిన్ అందమైన ఇల్లుగా అభివర్ణించిన ఇంట్లో ఇప్పుడు విల్సన్ అద్దెకుంటున్నారని తెలియవచ్చింది.

తాము గత మూడేళ్ళుగా నివసిస్తున్న 14, విన్సెంట్ స్క్వేర్ భవనాన్ని విల్సన్ ఇప్పుడు అద్దెకు తీసుకున్నారని అమెరికా చలనచిత్ర నిర్మాత ఎప్‌స్టీన్ చెప్పారు.

ఒకప్పుడు చార్లీ చాప్లిన్ ఆ ఇంటిని బ్రహ్మాండంగా వుందని పొగిడారని ఎప్‌స్టీన్ అన్నారు.

బ్రిటిష్ యువరాజుకు బి. ఏ. డిగ్రీ

లండన్ జూన్ 23

బ్రిటిష్ భావియువరాజు చార్లెస్. కేంబ్రిడ్జి యూనివర్శిటీనుంచి 'బాచిలర్ అఫ్ ఆర్ట్స్' పొంది తన విమర్శకులకు దిగ్భ్రాంతి కలిగించారు.

ఛార్లెస్ యువరాజు మూడేళ్ల క్రిందట కేంబ్రిడ్జి యూనివర్శిటీలో ప్రవేశించినప్పుడు తక్కువ అర్హతలతో చేరినప్పుడు ఆయన కృతకృత్యులౌతారని ఎవరూ వూహించలేదు.

జైలునుండి వేయిమంది వ్యవసాయదారుల విడుదల

తమిళనాడులో

కోయంబత్తూరు. జూన్ 24

ఒకే విధమైన విద్యుత్ టారిఫ్‌ను విధించాలని డిమాండ్ చేస్తూ ఇటీవల జరిగిన ఆందోళన సందర్భంగా జైలు శిక్షలు విధించబడిన వెయిమంది వ్యవసాయదారులను కోయంబత్తూరు సెంట్రల్ జైలునుండి నేడు విడుదల చేశారు.

విడుదలైన వారిలో మాజీ మంత్రి శ్రీ యన్. యస్. యస్. మన్‌రాడియార్, శాసన సభ్యులు శ్రీయుతులు కె ఆర్. నల్లశివం, పి. వేలుస్వామి, ఇటీవల రాజీనామా చేసిన స్వతంత్రపార్టీ శాసనసభ్యులు శ్రీ ఆర్. క్రిష్ణస్వామి, కోయంబత్తూరు జిల్లా వ్యవసాయ దారుల సంఘం కార్యదర్శి శ్రీ సి నారాయణస్వామి మొదలగువారున్నారు.

వారంతా నల్లటి బ్యాడ్జీలను ధరించి ఇటీవల పోలీసులు జరిపిన కాల్పులలో మరణించిన వారికి జోహార్లు అర్పించే నిమిత్తం ఇక్కడికి 35 మైళ్ళ దూరంలో వున్న పెరుమాన్‌లూరుకు వెళ్లారు మృతి చెందిన వారి సమాధులపై వారంతా పుష్పగుచ్ఛాలను వుంచారు.

వ్యవసాయదారుల డిమాండ్లను ప్రభుత్వం అంగీకరించిన దృష్ట్యా వారు ఆందోళనను విరమించారు.

కాందిశీకులకు పునరావాస పథకం

న్యూఢిల్లీ, జూన్ 24

కొత్తగా వలస వచ్చిన తూర్పు పాక్ కాందిశీకులకు నివాస సౌకర్యాలకై పథకాలు తయారు చేయమని రాష్ట్రాలు కోరగలవని తెలుస్తోంది

రేపు జరగబోయే కేంద్ర పునరావాసకార్యదర్శి ముఖ్య కార్యదర్శుల సమావేశంలో రాష్ట్రాలు ఈ విజ్ఞప్తి చేయగలవు

రేపటి సమావేశానికి బీహారు, ఒరిస్సా, మధ్యప్రదేశ్, ఉత్తర ప్రదేశ్, మహారాష్ట్ర, మైసూరు, ఆంధ్రప్రదేశ్ తమిళనాడు. రాజస్థాన్ ముఖ్య కార్యదర్శులు ఆహ్వానింపబడ్డారు.

తూర్పు పాకిస్తాన్ నుండి ప్రతిరోజు సగటున 600 మంది కాందిశీకులు భారత్‌కు వస్తున్నారని తెలుస్తున్నది

గత ఐదున్నర నెలలనుండి, 70 వేల మంది మైనారిటీ తరగతులకు చెందిన ప్రజలు భారత్‌కు వచ్చారని అధికారలెక్కలు తెలుపుతున్నాయి.

ఇంకా తూర్పు పాక్‌నుండి వచ్చిన కొన్ని వేలమంది కాందిశీకులు, పశ్చిమ బెంగాల్ అస్సాంలలో తమ బంధువుల వద్ద ఉన్నారని తెలుస్తోంది.

పశ్చిమబెంగాల్, అస్సాం రాష్ట్రాలు ఇప్పటికే కాందిశీకులతో నిండిపోయి వున్నాయని. ఇక వారికి ఈ రాష్ట్రాలలో పునరావాస సౌకర్యం కలిగించే అవకాశాలు లేవని కేంద్రం భావించింది

1964 నుండి ఈ 2 రాష్ట్రాలలో 8 లక్షల మంది స్థిరపడిపోయారు.

భవనం కూలి 14 మందికి గాయాలు

బొంబాయి, జూన్ 24

దక్షిణ బొంబాయి నౌకా లైనువద్ద వర్షాల వల్ల ఒక పురాతన నివాస భవనం మూడవ అంతస్తు కూలి ముగ్గురు స్త్రీలు, ఐదుగురు పిల్లలతో సహా 14 మంది గాయపడ్డారు.

అగ్నిమాపక సిబ్బంది అక్కడికి వచ్చి గాయపడ్డ వారిని ఆస్పత్రిలో చేర్చారు,

ఈ భవనంలో మొత్తం 55 మంది నివసిస్తున్నారు. ప్రమాదం అనంతరం అందరూ ఆ ఇల్లు ఖాళీ చేశారు.

నేటి ఉదయం గంటకు 50 కిలో మీటర్ల వేగంతో వీచిన ఉధృతమయిన గాలి దక్షిణ బొంబాయిని కుదిపిపెట్టిందని కొలాబా పరిశోధన కేంద్రం తెలిపింది.

గత 24 గంటల్లో ఉత్తర బొంబాయిలో 88 మిల్లీమీటర్ల వర్షం రికార్డయిందని శాంటా క్రజ్ వాతావరణ పరిశోధనాకేంద్రం తెలిపింది.

భారత్-స్విస్‌ల మధ్య వాణిజ్యం పెంపుకు పరిశీలన

బెంగుళూరు, జూన్ 23

స్విట్జర్లాండ్‌కు భారత ఎగుమతులను పెంచటానికి గల అవకాశాలను పరిశీలిస్తున్నట్లు భారతదేశంలోని స్విస్ రాయబారి ఆగస్ట్‌లిండిట్ నేడిక్కడ తెలియచేశారు.

వాణిజ్య మండలి సమావేశంలో ప్రసంగిస్తూ ఆయన పై విధంగా తెలియచేశారు.

ఉత్పత్తి పెంపులో కాగితపు పరిశ్రమ విఫలం

న్యూఢిల్లీ, జూన్ 24

కాగితపు పరిశ్రమకు ప్రభుత్వం లైసెన్సు అవసరం లేకుండా చేసి. ధరల కంట్రోలు తొలగించినప్పటికీ, నూతన శక్తిని సంతరించుకొని ఉత్పత్తిని పెంచడంలో కాగితపు పరిశ్రమ విఫలమైందని పారిశ్రామికాభివృద్ధి శాఖ కార్యదర్శి శ్రీ టి. స్వామినాథన్ నేడు విమర్శించారు.

భారతదేశపు కాగితపు ఉత్పత్తిదారుల అసోసియేషన్, 'కాగితపు పరిశ్రమ విస్తరణకు అవసరాలు' అన్న అంశంపై ఏర్పాటు చేసిన గోష్టి ముగింపు సమావేశంలో ప్రసంగిస్తూ, పరిశ్రమ తగినంత పెట్టుబడికి ముందుకువచ్చి ఉత్పత్తిని పెంచకపోవడానికి కారణమేమీ కనిపించడంలేదని ఆయన అన్నారు.

ఫలితంగా దేశం కాగితపు కరువును ఎదుర్కొంటున్నది. దీనిని తొలగించడానికి ప్రభుత్వమే స్వయంగా రంగంలో ప్రవేశించాలని నిర్ణయించిందని తెలిపారు.

ఇన్ని సంవత్సరాలుగా కాగితపు పరిశ్రమ ప్రభుత్వానికి చేస్తున్న అభ్యర్థన అల్లా ధర పెంచమనిమాత్రమే. ఉత్పత్తిని పెంచడానికి సహేతుకమైన, ఆదరణ యుక్తమైన నూతన లేవీ చేయబడలేదు అని శ్రీ స్వామినాథన్ చెప్పారు.

పెద్ద పరిశ్రమలను మూసివేయాలన్నది ప్రభుత్వ విధానం కాదు, అయితే జాతీయ అవసరాలు పెరిగినప్పుడు కొత్త యూనిట్లకు లైసెన్సులు ఇవ్వడం అవసరమౌతుంది. ఈ విషయాన్ని పరిశీలించడానికి ప్రభుత్వం సిద్ధపడింది. ఎరువుల విషయంలో ఇదివరకే నిర్ణయం తీసుకున్నదని చెప్పారు,

పరిశ్రమ లాభాలు చేసుకోవడానికి ఎవరూ వ్యతిరేకంకాదు అయితే ఎక్కువ ధరను డిమాండ్ చేసినప్పుడు. కొన్ని ఖర్చులు తగ్గించుకోవలసిన అవసరాన్ని ప్రభుత్వం సూచించింది. కాగితపు పరిశ్రమలో ఇందుకు మంచి అవకాశాలున్నవి అని తెలిపారు.

కాగితపు ఉత్పత్తిదారులు. యంత్రాల తయారీదారులు కలిసి కూర్చొని కాగితపు తయారీ యంత్ర సామాగ్రి రూపకల్పనకు కార్యక్రమాలు రూపొందించవలసిందిగా ఆయన కోరారు.

తిరుమల ఎక్స్‌ప్రెస్ చీరాల, బాపట్లలలో హాల్టింగ్

హైదరాబాదు, జూన్ 24

వారానికి రెండుసార్లు నడిచే ఎక్స్‌ప్రెస్ చీరాల, బాపట్ల స్టేషన్లలో 30 వ తేదీ నుండి ఆగుతుంది.

గోవా మంత్రివర్గ సంక్షోభం

అసమ్మతి వర్గీయుల మద్దతు ఉపసంహరణ

ప్రభుత్వం ఏర్పాటుకు ప్రతిపక్ష నాయకుని సంసిద్ధత

పణజి, జూన్ 23

గోవాలోని అధికార మహారాష్ట్రవాది గోమంతక్ పార్టీకి చెందిన ఏడుగురు శాసనసభ్యులు శ్రీ బండోద్కర్ మంత్రివర్గానికి మద్దతు ఉపసంహరించుకుంటున్నామని నేటి రాత్రి ప్రకటించారు.

అసమ్మతివర్గానికి చెందిన ఏడుగురు శాసనసభ్యులలో ఇద్దరు మంత్రులు, డిప్యూటీ స్పీకరువున్నారు.

తమవర్గానికి శాసనసభాపార్టీ నాయకునిగా పార్టీ ఉపాధ్యక్షులు శ్రీ కె. బి నాయక్‌ను ఎన్నుకున్నామని శ్రీ ఆంథోనీ డిసౌజా పత్రికలవారికి చెప్పారు.

తమ నిర్ణయాన్ని లెఫ్టినెంటు గవర్నర్‌కు ఒకటి రెండు రోజుల్లో తెలియజేస్తామని ఆయన అన్నారు.

తిరుగుబాటు వర్గానికి చెందిన ఇద్దరు మంత్రులు సమర్పించిన రాజీనామా పత్రాలను నేడు ముఖ్యమంత్రి శ్రీ దయానందబండోద్కర్ లెఫ్టినెంట్ గవర్నర్‌కు సమర్పించారు.

వారి మంత్రిత్వ శాఖ బాధ్యతలను ముఖ్యమంత్రి తక్షణమే స్వీకరించారు.

తమ మంత్రివర్గంలోకి కొత్తవారిని యింకా ఎన్నిక చేయలేదని ముఖ్యమంత్రి పత్రికలవారికి చెప్పారు.

ప్రతిపక్ష నాయకుని ప్రకటన

శాసనసభలో ప్రతిపక్షమైన 12 మంది శాసనసభ్యులు గల యునైటెడ్ గోవన్ పార్టీ నాయకుడు డాక్టరు జాక్ డి. సిక్వేరా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయగలనని నేడు ప్రకటించారు.

శ్రీ బండోద్కర్‌కు ఏడుగురు శాసన సభ్యులు మద్దతు ఉపసంహరించుకున్నందువల్ల యిపుడు అధికారంలో వుండే హక్కు ఆయనకు లేకుండా పోయిందని సిక్వేరా అన్నారు.

ముఖ్యమంత్రి పదవి నుండి శ్రీ బండోద్కర్ వైదొలగని పక్షంలో రాష్ట్రపతి ఆయనను డిస్మిస్ చేయాలని, తరువాత ప్రత్యామ్నాయ ప్రభుత్వం ఏర్పాటుకు తనను ఆహ్వానించాలని ఆయన అన్నారు.

పని స్తంభన

గోవా మంత్రివర్గంలో ఏర్పడ్డ సంక్షోభం వల్ల ప్రభుత్వ కార్యకలాపాలు పూర్తిగా స్తంభించిపోయాయి. గత పక్షంరోజులనుండి సచివాలయంలో ఫైళ్ళు పేరుకు పోయాయని తెలియ వచ్చింది.

మంత్రులలో ఇద్దరు తిరుగుబాటువర్గంలో చేరారు. ముఖ్యమంత్రికి విశ్వాసపాత్రుడైన ప్రణాళికాశాఖ స్టేట్‌మంత్రి టైఫాయిడ్‌తో బాధపడుతున్నారు స్పీకర్ శ్రీ గోపాల్ అప్పా కామత్ ప్రపంచ శాంతిమహాసభలో పాల్గొనేందుకు రోమ్ వెళ్ళారు.

32 మంది సభ్యులు గల శాసన సభలో మహారాష్ట్రవాది గోమంతక్‌పార్టీ తరువాత పెద్ద పార్టీ యునైటెడ్ గోవన్స్ పార్టీ.

అసమ్మతివర్గీయులు ప్రవర్తించిన సాహసాన్ని గోవా కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ పురుషోత్తం కాకోద్కర్ మెచ్చుకున్నారు.

పరిస్థితిని శ్రీ బండోద్కర్ అంతగా దిగజార్చటం విచారకరమని ఆయన అన్నారు.

దొంగ ధాన్యం పట్టివేత

హైదరాబాద్, జూన్ 24

కృష్ణాజిల్లా నుంచి ఖమ్మం జిల్లాకు 118 బస్తాల దొంగ ధాన్యం రవాణాచేసే లారీని గతవారం నిఘాశాఖ అధికారులు తిరువూరువద్ద పట్టుకున్నారు. ఈ సందర్భంగా 5 మందిని అరెస్టు చేయడం కూడా జరిగిందని అధికార వార్తలు తెలిపాయి.

నిజామాబాద్‌నుంచి మహారాష్ట్రకు ధాన్యం దొంగరవాణా చేస్తున్న 16 మందిని 3 ఒంటెలను. కొన్ని బియ్యంబస్తాలనుకూడా గతవారం పట్టుకున్నారు.

విశ్రాంతి పొందండి!
చార్మినార్ త్రాగండి.
అచ్చమైన మేలిరకం పొగాకుల పరిమళము కమ్మదనం అనుభవించండి.
చార్మినార్
CHARMINAR
THE VAZIR SULTAN TOBACCO CO. LTD. HYDERABAD DECCAN
SPECIAL
33 పైసలకు 10

CMVS-6-25

తుపాను నష్టాల నిరోధక చర్యలు

న్యూఢిల్లీ, జూన్ 23

తుఫానుల మూలంగా మానవ ప్రాణాలకు, పశు సంపద, ఆస్తులు, పంటలకు కలిగే అపార నష్టాన్ని తగ్గించేందుకు తక్షణ చర్యలు తీసుకొన్నారు.

ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్‌లో ఈ చర్యలు తీసుకుంటారు. ప్రథమ చర్యగా విశాఖలో 400 కి. మీటర్ల దూరాన వున్న తుపానును గుర్తించి హెచ్చరించే రాడార్ కేంద్రం స్థాపిస్తారు.

గత సంవత్సరం తుపాను బీభత్సం అనంతరం ప్రభుత్వం ఏర్పాటుచేసిన కమిటీ చేసిన ప్రాథమిక సిఫార్సు మేరకు ఈ చర్య తీసుకోబడింది.

విశాఖలోని రాడార్ కేంద్రం రాబోయే విపత్తును ముందుగానే సూచించడంవల్ల నిరోధక చర్యలు తీసుకునేందుకు తగిన వ్యవధి వుంటుంది.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము
మత్స్య పారిశ్రామిక శాఖ
(Fisheries Department)

వేలం ప్రకటన

ఇందు మూలముగ యావన్మందికి తెలియ చేయుట ఏమనగా మత్స్య పారిశ్రామిక శాఖకు సంబంధించిన క్రింద వివరముగా నమోదు చేయబడిన ఫారగో ఎల్ టూరు యింజన్ పెద్ద మోటారు బండిని (నెం. ఎ. పి. పి 8161) 1970 వ సంవత్సరము జూన్ నెల 29 వ తేదీన, ఉదయం 11 గంటలకు నెల్లూరు ఫిషరీస్ అసిస్టెంట్ డైరెక్టరుగారిచే గాని, లేదా వారిచే అనుమతింపబడిన ఆఫీసర్ వారిచే గాని బహిరంగముగా నెల్లూరు ఫిషరీస్ అసిస్టెంట్ డైరెక్టరు వారి కార్యాలయంలో వేలం వేయబడును.

1. క్లాస్ ఆఫ్ వెహికల్ :- హెవీ వెహికల్ ఓమ్నిబస్
2. తయారు చేసినవారు :- ఫార్గో, ఏర్ టూరు
3. తయారు చేసిన సంవత్సరం:-1958
4. కెపాసిటీ.........6½ టన్నులు.

బండికి గల ఏదు టైర్లలో (స్టెప్నీతో సహా) నాలుగు టైర్లు బాగుగా యున్నవి. బండి ముందటి అద్దము (round) బాగుగా నున్నది.

పైన తెలుపబడిన మోటారు బండిని ఫిషరీస్ అసిస్టెంట్ ఇనస్పెక్టరు, కావలి, కావలి తాలూకా, నెల్లూరు జిల్లా కార్యాలయములో [illegible] వేలంయందు ఎప్పుడైనను చూడ

వేలమునకు సంబంధించిన షరతులను, మిగతా వివరములను నెల్లూరు ఫిషరీస్ అసిస్టెంట్ డైరెక్టరు వారి కార్యాలయములోగాని, లేదా ఫిషరీస్ అసిస్టెంట్ ఇనస్పెక్టర్, కావలి వారి కార్యాలయములోగాని అడిగి తెలుసుకొన వచ్చును.

(సం.) యం. మన్వర్ సిద్దికి,
అసిస్టెంట్ డైరెక్టర్ ఆఫ్ ఫిషరీస్.

కపాడియాలపై తిరిగి విచారణ

న్యూఢిల్లీ, జూన్ 23

కపాడియాల అధిపత్యంలోవున్న వివిధ కంపెనీల, సంస్థల వ్యవహారాలపై మరి కొంత విచారణ జరపాలని కంపెనీ వ్యవహారాల బోర్డు నిర్ణయించింది.

కపాడియా కుటుంబాలు. వారి సహచరులు ఏడెంటు నేషనల్ రేయాన్ కార్పొరేషన్ షేర్లలో అధిక దానాన్ని ఏ విధంగా స్వాయత్తం చేసుకున్నారన్న విషయాన్ని ముఖ్యంగా పరిశీలించటం జరుగుతుంది.

ఈ విషయంపై నేషనల్ రేయాన్ కార్పొరేషన్ డైరెక్టర్లు వాటా దారుల నుండి అందిన ఫిర్యాదులపై తుదినిర్ణయం చేసుకోబోయేముందు తిరిగి దర్యాప్తు జరపటం అవసరమని కంపెనీ వ్యవహారాల బోర్డు అభిప్రాయపడింది.

ఫిర్యాదులు -వాటికి కపాడియాలు యిచ్చిన సమాధానాలను, యిరుపక్షాల న్యాయవాదుల వాదనను పరిశీలించిన అనంతరం బోర్డు పై విధంగా నిర్ణయించింది.

కంపెనీల చట్టంలోని 250, 409 నిబంధనల క్రింద ఈ పిటీషనులు చేయబడ్డాయి.

ఇంతవరకు అందిన సమాచారం ప్రాతిపదికగా పై నిబంధనలక్రింద తాత్కాలిక ఉత్తరువులు జారీచేయాలని బోర్డు అభిప్రాయపడింది.

11 మంది నక్సలైట్ల అరెస్టు

కలకత్తా, జూన్ 23

మిడ్నపూర్‌జిల్లా దేబ్రా పోలీసుస్టేషన్ ప్రాంతంలోగల స్థావరాలనుండి నక్సలైట్లుగా చెప్పబడుతున్న 11 మందిని పోలీసులు నిన్న అరెస్టుచేశారని నేడిక్కడికి అందిన సమాచారంవల్ల తెలుస్తున్నది.

హత్యలు.బందిపోటుదొంగతనాలకు సంబంధించి పోలీసులు ఈ వ్యక్తుల కోసం కొంత కాలంగా గాలిస్తున్నారు. వారివద్దనుండి ఒక తుపాకిని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.

కేంద్ర కలకత్తా-లో ఒక గృహంలో వుండగా నలుగురు నక్సలైట్లను పోలీసులు గతరాత్రి అరెస్టు చేశారు.

క్రిష్ణనగర్‌నుండి అందిన సమాచారాన్నిబట్టి కొంతమంది నక్సలైట్లు గోల్ పాటి ప్రాంతంలోగల పోలీసు కేంద్రంపై దాడిచేసి ముఖ్యమైన రికార్డులను కాల్చివేశారని తెలుస్తున్నది.

గ్రంథాలయంపై దాడి

బర్ద్వాన్, జూన్ 23

బర్ద్వాన్ విశ్వవిద్యాలయం గ్రంథాలయంపై కొంతమంది యువకులు దాడిచేసి పత్రికలను కాల్చివేశారు.అక్కడినుండి వెళ్ళిపోయే ముందు వారు బాంబును వేల్చారు.

అగ్నిమాపక దళాలు వెంటనే అక్కడికి వచ్చి మంటలను ఆర్పివేశాయి.

పోలీసులు కేసును దర్యాప్తు చేస్తున్నారు.

మల్వాడ్ వద్ద గూడ్సు ప్రమాదం

19 బోగీలు బోల్తా

హైదరాబాద్, జూన్ 23

నేటి మధ్యాహ్నం 2.22 గంటలకు మల్వాడ్ - బసవనబాగ్‌వాడి రోడ్ స్టేషన్ల మధ్య గూడ్సు బండి ప్రమాదం జరిగింది.

19 వ్యాగన్లు తల్లక్రిందులయ్యాయి. ఒక వ్యాగను పట్టా తప్పింది.

ఈ ప్రమాదంవల్ల దక్షిణ మధ్య రైల్వే హుబ్లీ డివిజన్‌లో హోటి-గదగ్ మీటర్ గేజ్ సెక్షనుపై కమ్యూనికేషన్లకు అంతరాయం కలిగింది.

అక్కడ పునరుద్ధరణ కార్యక్రమం ప్రారంభమయిందని దక్షిణ మధ్య రైల్వే తెలిపింది.

ప్రమాదం జరిగినందువల్ల షోలాపూర్ హుబ్లి, హుబ్లి-షోలాపూర్ ప్రయాణీకులను మాల్వాడ్ బసవన బాగ్వాడి రోడ్ స్టేషన్ల మధ్య బస్సులపై చేరవేశారు.

ఈ లైనుపై బీజాపూర్ గదగ్ పాసింజరును రద్దుచేశారు.

మెయిల్, ఎక్స్‌ప్రెస్‌ల రాకపోకల పునరుద్ధరణ

దక్షిణ మధ్యరైల్వే. కాజీపేట - దోర్నకల్ సెక్షన్‌లో గూడ్సుబోగీలు పట్టాలు తప్పినందువలననిన్న మెయిల్. ఎక్స్‌ప్రెస్‌లు రద్దుచేయబడినాయి.

నేడు ఈ బండ్ల రాకపోకలు పునరుద్ధరించ బడతాయి.

నేటినుండి మొత్తం, హైదరాబాద్ - మద్రాస్, హైదరాబాద్-పూరి, అలాగే మద్రాస్-న్యూఢిల్లీల మధ్య బండ్లు నేటి నుండి నడుస్తాయి.

అయితే సికింద్రాబాద్-విజయవాడల మధ్య గోల్కొండ ఎక్స్‌ప్రెస్‌ను నేడు, రేపుకూడా రద్దు చేశారు

కేరళలో మందుల పరిశ్రమ

కొట్టాయం జూన్ 23

రాష్ట్రంలో మందుల పరిశ్రమను నెలకొల్పాలని కేరళ ప్రభుత్వం యోచిస్తున్నదని ఆరోగ్య మంత్రి శ్రీ కె యం. జార్జి గత రాత్రి ఇక్కడ చెప్పారు. దీనికి రు. 10లక్షలు ఖర్చవుతుందన్నారు.

రాష్ట్రంలో మందుల పరిశ్రమ లేని లోటు కనిపిస్తున్నదని ఆయన అన్నారు.

ఇక్కడికి 40 మైళ్ల దూరంలో ఏట్మానూరు వద్ద ఆయన ఒక ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి ప్రారంభోత్సవం చేశారు.

రాష్ట్ర పారిశ్రామికశాఖ క్రింద ఈ మందుల పరిశ్రమ ఉంటుందని శ్రీ జార్జి తెలిపారు.

ప. జర్మనీ - పోలెండ్ వాణిజ్య ఒప్పందం

న్యూఢిల్లీ. జూన్ 24

పశ్చిమ జర్మనీ-పోలెండ్‌ల మధ్య ఐదు సంవత్సరాల వాణిజ్య ఒప్పందం కుదిరినట్లు బి. బి. సి. నిన్న తెలియచేసింది.

రెండుదేశాల మధ్య ఆర్థిక, సాంకేతిక సహకారం జరిగేందుకు ఈ ఒప్పందం అవకాశం కల్పిస్తుంది

సంప్రతింపులు జరిపేందుకు ప్రస్తుతం వార్సా వచ్చిన పశ్చిమజర్మనీ ఆర్థికమంత్రి కార్ల్‌స్కిల్లర్ పత్రికా విలేకరులతో మాట్లాడుతూ, ఒప్పందం కుదిరేందుకు రాజకీయ వాతావరణంలో అభివృద్ధి ముఖ్యమైన పాత్ర వహించిందని అన్నారు. యూరోపియన్ కామన్ మార్కెట్ ఆమోదం పొందిన తరువాత, ఒప్పందాన్ని వార్సా- బాన్‌లు ధృవీకరిస్తాయి.

రుమేనియాలో పర్యటించేందుకు పశ్చిమ జర్మనీ అధ్యక్షులు గుస్తావ్ హీన్‌మాన్. రుమేనియా అధ్యక్షుడు నికొలాయ్ సెసెస్కూ ఆహ్వానాన్ని ఆమోదించినట్లు బాన్‌లో ప్రకటించారు. పశ్చిమ జర్మనీ అధినేత తూర్పు యూరప్‌లోని కమ్యూనిస్టు దేశంలో పర్యటించటం యిదే ప్రథమం కాగలదని బి బి సి తెలియచేసింది. పర్యటన తేదీలను యింకా నిర్ణయించ లేదు.

హాస్టల్ విద్యార్థులకు స్కాలర్ షిప్‌లు

సరాసరి విద్యార్థికే పంపాలని ప్రభుత్వ ఉత్తర్వు

కాకినాడ. జూన్ 23

హాస్టళ్ళలో వుండే విద్యార్థులకు స్కాలర్ షిప్‌లు పంపేటప్పుడు వాటిని హాస్టల్ మేనేజర్ల ద్వారా పంపరాదనీ ఆ స్కాలర్‌షిప్‌లను ఇకపై సరాసరి ఆ విద్యార్థికిగాని, లేకపోతే విద్యార్థి తలిదండ్రులు, లేదా సంరక్షకునికి గాని పంపాలని ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం ఉత్తర్వులు పంపింది,

ఈ విషయాన్ని తూర్పుగోదావరిజిల్లా సాంఘిక సంక్షేమాధికారి ఇక్కడ చెప్పారు./

బొంబాయి ఉర్దూ దినపత్రిక సంపాదకుని అరెస్టు

బొంబాయి, జూన్ 23

భివాండి మత కొట్లాటలపై అత్యంత ఉద్రేకకరమైన వ్యాసాన్ని ప్రచురించారన్న ఆరోపణపై స్థానిక ఉర్దూదినపత్రిక సంపాదకులు శ్రీ అబ్దుల్‌జబ్బార్‌ను పోలీసు స్పెషల్‌బ్రాంచ్ నిన్న అరెస్టుచేసింది.

మే 28 వ తేదీ పత్రికలో ఈ వ్యాసం ప్రచురించబడింది. మే 18న పట్టణంలో జరిగిన ఒక బహిరంగసభలో అత్యంత ఉద్రేకకరమైన ప్రసంగాన్ని చేశారని కూడా ఆయనపై ఆరోపించబడింది.

నేడు శ్రీ సత్తారును అడిషనల్ చీఫ్ ప్రెసిడెన్సీ మేజిస్ట్రేట్ ముందు హాజరుపర్చగా జైల్ కస్టడీకి రిమాండ్ చేశారు.

విశ్వవిద్యాలయాల పాలనలో విద్యార్థులకు ప్రాతినిధ్యం

దేశవ్యాపిత ఆందోళనకు విద్యార్థి, యువజన సంఘాల నిర్ణయం

న్యూఢిల్లీ, జూన్ 23

విద్యార్థుల డిమాండ్ల సాధనకై దేశవ్యాపితంగా సంయుక్త ఉద్యమాన్ని ప్రారంభించాలని, అఖిలభారత యువజన సమాఖ్య అఖిలభారత విద్యార్థి సమాఖ్యలు నిర్ణయించాయి.

విశ్వవిద్యాలయ పరిపాలనలో విద్యార్థులకు ప్రాతినిధ్యం కల్పించాలని, ఓటు హక్కు వయోపరిమితిని 21 సంవత్సరాల నుండి, 18 సంవత్సరాలకు తగ్గించాలని విద్యార్థులు డిమాండ్ చేస్తున్నారు.

అఖిలభారత యువజన సమాఖ్య ప్రధాన కార్యదర్శి శ్రీ సి. కె. చంద్రప్పన్ నేడిక్కడ పత్రికా విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ భూ సంస్కరణలను సత్వరమే అమలు పరచాలని డిమాండ్‌చేస్తూ ఆగస్టు 14 న "యువజన-విద్యార్థి" దినాన్ని పాటించటం జరుగుతుందని చెప్పారు.

ఈ సంవత్సరం సెప్టెంబరు, అక్టోబరు మధ్య కాలంలో ఉద్యమాన్ని తీవ్రతరం చేసే నిమిత్తం దేశవ్యాపిత విద్యార్థుల సమ్మెకు పిలుపునివ్వటం జరుగుతుందన్నారు.

అక్టోబరు 1వతేదీన "నిర్గాం, గుత్తపెట్టుబడి దారుల" వ్యతిరేక దినాన్ని పాటించటం జరుగుతుందని చెప్పారు.

డిమాండ్లను ప్రభుత్వం అంగీకరించకపోయినట్లయితే, వచ్చే సంవత్సరపు పార్లమెంటు బడ్జెట్ సమావేశాన్ని విద్యార్థులు ఘెరావో చేయగలరని శ్రీ కందప్పన్ హెచ్చరించారు.

మతతత్వ సంస్థలైన ఆర్. యస్. యస్. శివసేన, జమాయత్-ఎ-ఇస్లామ్‌లను నిషేధించాలని డిమాండ్‌చేస్తూ రెండు సమాఖ్యల సంయుక్త కమిటీ ఒక తీర్మానాన్ని ఆమోదించింది.

మింగనలూరులో ఒకవ్యక్తి మృతి

నెల్లూరు, జూన్ 23

నెల్లూరుజిల్లా మింగనలూరు గ్రామంలో పంచాయతీ ఎన్నికల సందర్భంగా జరిగిన కొట్లాటలో ఒకవ్యక్తి మరణించాడు. 8 మందికి గాయాలు తగిలాయి.

కొల్హాపూర్‌లో ఏనుగు స్వైర విహారం

కొల్హాపూర్, జూన్ 23

కొల్హాపూర్ మహారాజాకు చెందిన ఒక ఏనుగు నిన్న పురవీధులలో విచ్చలవిడిగా సంచరించటంతో పట్టణంలో భయోత్పాతం నెలకొన్నది. పోలీసులు, మావటివాళ్ళునిన్నటి నుండి తీవ్రంగా ప్రయత్నించి నేటి మధ్యాహ్నందాన్ని బంధించగలిగారు.

నిన్న ఈ ఏనుగు ఒక ఆటోరిక్షను. స్కూటరును కూలద్రోసింది. విద్యుత్ స్తంభాన్ని వంచివేసింది. మార్కెట్‌లోని పళ్ళబుట్టలన్నింటినీ చెల్లాచెదురు చేసింది.

మావటివాడు ఈ ఏనుగును సమీపానొక చెరువుకు స్నానానికి తీసుకొని వెళుతూ బాలెన్సుతప్పి పడిపోయాడు. వెంటనే ఏనుగు రెచ్చిపోయి పై విధంగాచేసింది.

పట్టణంలోని షాపులన్నింటిని మూసివేశారు. ముందు జాగ్రత్తకోసం పాఠశాలలన్నింటినీ మూసివేశారు.


5 వ వారం
పెద్దలకు మాత్రమే
A
రవిచిత్ర ఫిలిమ్సు సమర్పించు
పగసాధిస్తా
నిర్మాత:వై.వి.రావ్ దర్శకత్వం:కె.వి.యస్.కుటుంబరావు
NAVARANG
పూర్ణా రిలీజ్

తెలుగులో
వి. ఐ. లెనిన్ గ్రంథాలు
★

1. సోవియట్ సోషలిస్టు ప్రజాస్వామ్యం	—వి. ఐ. లెనిన్	రు. 1-80
2. మార్క్సు - ఏంగెల్సు - మార్క్సిజం	,,	రు. 2-70
3. మార్క్సిజంయొక్క చారిత్రకాభివృద్ధిలో కొన్ని విశిష్ట లక్షణాలు	,,	రు. 0-15
4. రాజ్యాంగ యంత్రం - విప్లవం	,,	రు. 0-35
5. సోషలిస్టు భావశాస్త్రము, సంస్కృతి	,,	రు. 0-25
6. విప్లవ పదజాలం	,,	రు. 1-20
7. లెనిన్‌గురించి ఆత్మబంధువుల స్మృతులు	,,	రు. 1-80
8. రాజ్యాంగ యంత్రం	,,	రు. 0-10

★
పోస్టేజి అదనం - ప్రతులకు
విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌస్, (ఏలూరురోడ్) విజయవాడ-2
విశాలాంధ్ర బుక్‌హౌస్, సుల్తాన్‌బజార్, హైదరాబాద్
ADMARK

నిక్సన్ విధానాలకు అమెరికన్ విద్యార్థుల వ్యతిరేకత

బొంబాయి, జూన్ 23

వియత్నాం, కాంబోడియాలలో అమెరికా అధ్యక్షులు నిక్సన్ అనుసరిస్తున్న విధానాలను అమెరికాలోని మెజారిటీ విద్యార్థులు. యువకులు వ్యతిరేకిస్తున్నారని, ఆ దేశం విద్యార్థి నాయకులు ఆండ్ర్యూపుల్లీ తెలియచేశారు.

యుద్ధ వ్యతిరేక అమెరికా విద్యార్థుల నాయకులు ఆండ్ర్యూపుల్లీ పత్రికావిలేకరులతో నేడిక్కడ మాట్లాడుతూ వియత్నాం, కాంబోడియాలలో అమెరికా యుద్ధానికి వ్యతిరేకంగా విశ్వవిద్యాలయాలలో ఉద్యమం పుంజుకుంటుందని చెప్పారు. ఇటీవలజరిపిన అభిప్రాయ సేకరణ ప్రకారం 80 శాతం యువకులు యుద్ధానికి వ్యతిరేకంగా వున్నట్లు వెల్లడైందని అన్నారు.

యుద్ధవ్యతిరేక వుద్యమానికి మద్దతును సంపాదించే నిమిత్తం ఆయన ప్రపంచపర్యటన జరుపుతున్నారు. కాంబోడియాలో యుద్ధ విస్తరణ వల్ల అమెరికా ప్రజలు అదనపు పన్నులను చెల్లించటంద్వారా ఆర్థికయిబ్బందులను ఎదుర్కొంటున్నారని అన్నారు.

ఆండ్ర్యూ పుల్లీవెంట మరోవిద్యార్థినాయకురాలు శ్రీమతి ప్యాటికాలియామీ వచ్చారు. వారిరువురునేడిక్కడికివచ్చారు ఢిల్లీ, కలకత్తా, మద్రాసులలో వారు 14రోజులపాటు పర్యటిస్తారు.

బర్ద్వాన్ జిల్లాలో మార్క్సిస్టుల దాడి

ఒక వ్యక్తి మృతి

కలకత్తా జూన్ 23

బర్ద్వాన్‌జిల్లా బీర్హా గ్రామంలోని ఒక వ్యక్తి గృహంపై గత ఆదివారం మార్క్సిస్టు అనుయాయులు బాంబులతో దాడిచేసిన సందర్భంలో ఆ ఇంటిలోని ఒక వ్యక్తి మరణించాడు. ఇంటి యజమాని ఇంట్లో నుంచి తుపాకితో కాల్పులు జరపగా దాడి చేసిన వారిలో. ఒకరు తీవ్రంగా గాయపడ్డారు. గాయపడిన వారిని ఆసుపత్రిలో చేర్చారు.

భారత్ - నేపాల్ వాణిజ్య చర్చలలో ప్రతిష్టంభన

ఖాట్మండు, జూన్ 23

భారత-నేపాల్‌ల మధ్య ఇక్కడ జరిగిన వాణిజ్య చర్చలలో ప్రతిష్టంభన ఏర్పడింది. గత ఆరు రోజులుగా జరిగిన చర్చలు నేటి సాయంత్రం ముగిశాయి.

నేపాల్ వాణిజ్య ప్రతినిధివర్గం నాయకులు పత్రికా విలేకరులతో మాట్లాడుతూ ప్రస్తుత ప్రతినిధి వర్గాల మధ్య చర్చలు కొనసాగే అవకాశంలేదని అన్నారు.

చర్చలు విఫలమయ్యాయా ? అని విలేకరులు ప్రశ్నించగా. దాన్ని మీరే వూహించుకోవలసి వుందన్నారు.

భారత ప్రతినిధి వర్గం నాయకులు పత్రికా విలేకరులతో మాట్లాడుతూ ప్రస్తుతం చర్చలకు అవకాశం లేదన్నారు, రేపు తాను ఢిల్లీ వెళుతున్నానని చెప్పారు.

చర్చలలో ప్రతిష్టంభన ఏర్పడటానికి కారణాలు వెంటనే తెలియరాలేదు.

విజయోత్సవాలలో మృతులసంఖ్య 100 కి పెరుగుదల

రియోడిజనెరియో. జూన్ 24

పుట్‌బాల్ పోటీలో బ్రెజిల్ విజయం సాధించిన సందర్భంగా. జరిగిన విజయోత్సవాలలో మృతి చెందినవారి సంఖ్య 100 కు పెరిగింది. అయితే ఖచ్చితంగా ఎంతమంది మరణించింది. చెప్పటం కష్టంగా వున్నదని ఇక్కడకు అందుతున్న వార్తలు వెలువడుతున్నాయి.

మెక్సికోలో ఆదివారం ఫైనల్సు పోటీ జరగకముందే బ్రెజిల్ ప్రజలు విజయోత్సవాలను జరుపుకోనటం ప్రారంభించారు.

ఆదివారంనాడు విజయం లభించిన తరువాత 48 గంటలలో రాజధానిలో [illegible] మంది చనిపోయినట్లు పోలీసులు తెలియ చేశారు.

2 వ వారం
స్వార్థంతో మాతృదేశసంపదను పరదేశీయులకు అమ్మజూపే దేశద్రోహులయొక్కయు పయోవిషకుంభములవంటి సంఘవిద్రోహుల ఆటకట్టించుట ప్రతి భారతీయుని కర్తవ్యమని నిరూపించే మేటిచిత్రం!
ఫల్గుణా ప్రొడక్షన్సు
FALGUNA
జగత్ జెట్టీలు
దర్శకత్వం:
K.V.నందనరావు
నిర్మాతలు:
P.ఏకామ్రేశ్వరరావు B.A., K.రాఘవ
లక్ష్మీ ఫిలింస్
LAKSHMI
Rama Rao Arts

విశాలాంధ్ర విజ్ఞానసమితి తరఫున ప్రింటర్ అండ్ పబ్లిషర్ : టి. వెంకటేశ్వరరావు. ఎడిటర్ : వేములపల్లి శ్రీకృష్ణ. ముద్రణ : స్వతంత్ర ఆర్టు ప్రింటర్సు. విజయవాడ-4